

జోడు రమేష్ కుమార్
చీఫ్ బ్యూరో
+91 99592 92159

KADILIMCHE VAARTHA Telugu daily

# కదిలించే వార్త

తెలుగు దినపత్రిక

TV6 NATIONAL NEWS CHANNEL

సంపుటి : 05 సంచిక : 351 పేజీలు : 08, వెల రూ. 5రూ/ మంగళవారం - 27 - మే - 2025

Ananthapuramu. Vijayawada. Tirupati. Visakhapatnam. tadepalligudem. Guntur. Kurnool. Nellore. Srikakulam. Rajamahendravaram. Kadapa. Ongole. Chittoor. Hyderabad. mahabubnagar. Warangal. Khammam. Nalgonda. Nizamaba


## 3 రోజులు భారీ వర్షాలు..

# ప్రజలకు వాతావరణ శాఖ హెచ్చరిక

- 29వ తేదీలోగా అల్పపీడనం బలపడే సూచనలు ఉన్నాయని
- రానున్న మూడు రోజుల్లో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అతి భారీ వర్షాలు కురుస్తాయని వెల్లడించింది.
- మే 26, 27, 28, 29 తేదీల్లో ఏపీ రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావారణ శాఖ
- కోస్తాంధ్రలోని పలు ప్రాంతాల్లో మోస్తరు నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది.






హైదరాబాద్ : ఈ నెల 27వ తేదీన ఉత్తర బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ స్పష్టం చేసింది. 29వ తేదీలోగా అల్పపీడనం బలపడే సూచనలు ఉన్నాయని పేర్కొంది. ఈ నేపథ్యంలో మే చివరి వారంలో దక్షిణ భారత దేశంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. హైదరాబాద్ వాతావరణ శాఖ తెలంగాణ ప్రజలకు హెచ్చరికలు జారీ చేసింది. రానున్న మూడు రోజుల్లో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అతి భారీ వర్షాలు కురుస్తాయని వెల్లడించింది.

## ఉగ్రస్థావరాలపై దాడి తర్వాతే

# పాక్‌కు సమాచారం'

## కాంగ్రెస్ ఆరోపణలపై జైశంకర్ క్లారిటీ

- ఆపరేషన్ సిందూర్?పై కాంగ్రెస్ ఆరోపణలు
- విదేశాంగ మంత్రి జైశంకర్ స్పష్టత
- భారత్ తీసుకున్న నిర్ణయాన్ని ప్రపంచ దేశాలు ప్రశంసించాయని వెల్లడించారు.
- ఉగ్ర స్థావరాలపై దాడులు పూర్తయ్యాకే పాకిస్థాన్‌కు సమాచారం అందించామని





ఢిల్లీ : ఆపరేషన్ సిందూర్ దాడులు గురించి పాకిస్థాన్‌కు ముందే సమాచారం ఇచ్చారని కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఆరోపణలను కేంద్ర ప్రభుత్వం ఖండించింది. కాంగ్రెస్ తప్పుడు ప్రచారాలు చేస్తోందని మండిపడింది. ఉగ్ర స్థావరాలపై దాడులు పూర్తయ్యాకే పాకిస్థాన్‌కు సమాచారం అందించామని తెలిపింది. ఈ మేరకు విదేశాంగశాఖకు చెందిన కాన్సులేటివ్ కమిటీ ఆఫ్ పార్లమెంట్ సమావేశం సందర్భంగా విదేశాంగ మంత్రి జైశంకర్ స్పష్టతనిచ్చారు.

**'దేశం మొత్తం ఒక్కతాటిపై నడవాలి'**

"ఆపరేషన్ సిందూర్‌లో ఉగ్ర స్థావరాలపై దాడులు పూర్తయ్యాకే పాకిస్థాన్‌కు చెందిన డైరెక్టర్ మిగతా..2లో

## దేశంలో 1000 దాటిన

# కరోనా కేసులు...



- దేశంలో మళ్ళీ పెరుగుతున్న కరోనా కేసులు
- కొత్త వేరియంట్లపై భయం వద్దన్న ఐసీఎంఆర్ డీజీ
- క్యాన్సర్ రోగులు, రోగనిరోధక శక్తి తక్కువ ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలి


ఢిల్లి : భారతదేశంలో కరోనా వైరస్ కేసులు మళ్లీ పెరుగుతుండటంతో ప్రజల్లో కొంత ఆందోళన నెలకొంది. గత వారం రోజులుగా కేరళ, మహారాష్ట్ర, ఢిల్లీ,

## నైరుతి రుతుపవనాల రాకపై

# చంద్రబాబు ట్వీట్..

**అన్నదాత సంతోషంగా ఉంటేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుంది."**

- అన్నదాత సంతోషంగా ఉంటేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుంది."
- "నైరుతి రుతుపవనాలు ముందుగానే రాష్ట్రంలో ప్రవేశించడం ఎంతో సంతోషాన్నిచ్చింది.
- వ్యవసాయాధారిత రాష్ట్రంలో వర్షాలు సమృద్ధిగా కురిస్తేనే రైతన్న బాగుంటాడు.
- హోర్డింగ్స్, చెట్ల క్రింద, శిథిలావస్థలో ఉన్న గోడలు, భవనాలు వంటి వాటి దగ్గర నిలబడరాదని ఆయన హెచ్చరించారు.




అమరావతి : ఆంధ్రప్రదేశ్ లోకి నైరుతి రుతుపవనాలు ప్రవేశించినట్లు వాతావరణశాఖ వెల్లడించిన విషయం తెలిసిందే. నైరుతి రాకపై సీఎం చంద్రబాబు నాయుడు ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు.

**బాలికపై అత్యాచారం..20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష !**

"నైరుతి రుతుపవనాలు ముందుగానే రాష్ట్రంలో ప్రవేశించడం ఎంతో సంతోషాన్నిచ్చింది. చాలా కాలం తర్వాత మే నెలలోనే రాష్ట్రానికి నైరుతి పలకరింపు శుభ పరిణామం. రానున్న రోజుల్లో విస్తారంగా వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ అంచనాలు నిజం కావాలని....

## ముంబయిలో

# భారీ వర్షాలు..

## 107 ఏళ్ల నాటి రికార్డు బ్రేక్..!




- గత 75 సంవత్సరాల్లో ఎన్నడూలేని విధంగా నైరుతి రుతుపవనాలు ముందస్తుగా ప్రవేశించాయి.
- ఫలితంగా 107 సంవత్సరాల రికార్డు బద్దలయ్యింది.
- గతంలో నైరుతి రుతుపవనాలు తొలిసారిగా 1956 మే 29న ముంబయికి ముందస్తుగా చేరాయని..

ముంబయి: ఆర్థిక రాజధాని ముంబయి మహానగరంలో వర్షాలు దంచికొడుతున్నాయి. గత 75 సంవత్సరాల్లో ఎన్నడూలేని విధంగా

## భారత్‌ను 'ఉనికికి ముప్పు'గా

# చూస్తున్న పాక్..




భారత్‌ను తమ "ఉనికికి ముప్పు"గా భావిస్తోందని అమెరికా రక్షణ శాఖ నివేదిక

పాకిస్థాన్ సైన్యం "యుద్ధభూమి అణ్వాయుధాల అభివృద్ధి"తో సహా తన సైనిక ఆధునీకరణ ప్రయత్నాలు

ఢిల్లి పాకిస్థాన్.. భారత్‌ను తమ "ఉనికికి ముప్పు"గా భావిస్తోందని అమెరికా రక్షణ శాఖ నివేదిక పేర్కొంది, అయితే భారత్ మాత్రం పాకిస్థాన్‌ను "అంతగా ముఖ్యమైంది కాని భద్రతా సమస్య"గా పరిగణిస్తోందని తెలిపింది. ప్రపంచవ్యాప్త ముప్పులపై అమెరికా డిఫెన్స్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ విడుదల చేసిన వార్షిక నివేదికలో ఈ విషయాలు వెల్లడయ్యాయి. ఈ నివేదిక ప్రకారం.. పాకిస్థాన్ సైన్యం "యుద్ధభూమి అణ్వాయుధాల

## తెలంగాణను నంబర్ వన్

# స్థానానికి తీసుకోస్తాం

- అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెడుతున్నామని, పాలమూరు ప్రాజెక్టులు వేగంగా పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు.
- కులగణన చేసిన తీరును రాష్ట్రాలు తెలుసుకుంటున్నాయని
- ప్రపంచం తెలంగాణ వైపు చూస్తున్నాయని

హైదరాబాద్ : దేశంలో తెలంగాణను




## ఆ పోటీలకు కోట్లల్లో ఖర్చు.. మరి రైతులకు..

కాంగ్రెస్ ప్రభుత్వంపై మరోసారి ఫైర్ అయ్యారు మాజీ మంత్రి హరీష్ రావు.

అందాల పోటీలకు కోట్లల్లో ఖర్చు చేస్తున్న సర్కార్..

రైతుల సమస్యలను మాత్రం పట్టించుకోవడం లేదని మండిపడ్డారు.



సిద్దిపేట, మే 26: కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. అందాల పోటీలకు రూ.200 కోట్లను ఖర్చు చేసిన ప్రభుత్వం.. మిగతా..2లో

## బీజేపీ, కాంగ్రెస్ నుంచి

# బీఆర్ఎస్‌లోకి చేరికలు..




- కాంగ్రెస్ అభయహస్తం మేనిఫెస్టో శతాబ్దపు ఘోరమైన మోసమని కేటీఆర్ ఆరోపణ
- బీఆర్ఎస్‌ను వీడిన పది మంది ఎమ్మెల్యేలపై కేటీఆర్ తీవ్ర ఆగ్రహం
- సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వ విధానం నిందలు, దండాలు, చందాలని విమర్శ
- కేటీఆర్ సమక్షంలో చేరిన గద్వాల బీజేపీ, కాంగ్రెస్ కార్యకర్తలు
- ఎన్నికలకు రాష్ట్ర ప్రభుత్వం భయపడుతోందని కేటీఆర్ వ్యాఖ్య

## ఉగ్రస్థావరాలపై దాడి తర్వాతే పాక్‌కు సమాచారం'

జనరల్ ఆఫ్ మిలిటరీ ఆపరేషన్స్ (డీజీఎంవో)కు సమాచారం అందించాం. అప్పటికే ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరోలో కూడా ప్రకటన విడుదలైంది. ఎంపీల బృందాలు ప్రపంచంలోని వివిధ ప్రదేశాల్లో పర్యటిస్తున్నాయి. అందుకే దేశం మొత్తం ఒక్కతాటిపై నడవాలి" అని జైశంకర్? అభ్యర్థించారు. ఆపరేషన్ సిందూర్ పాక్ దళాల విశ్వసనీయత, నైతికతను దెబ్బతీసిందని జైశంకర్ చెప్పారు. ఉగ్రవాదంపై భారత వైఖరిని మూడు దేశాల తప్ప మిగిలిన దేశాలు విమర్శించలేదని ఆయన పేర్కొన్నారు. భారత్ తీసుకున్న నిర్ణయాన్ని ప్రపంచ దేశాలు ప్రశంసించాయని వెల్లడించారు. ఉగ్రస్థావరాలపై ఆపరేషన్ కంటే ముందే పాక్ చెప్పినట్లు కాంగ్రెస్ ప్రచారం చేయడం వాస్తవాలను వక్రీకరించడమేనని ఆయన వ్యాఖ్యానించినట్లు సీఎన్‌బీసీ-న్యూస్18 కథనంలో పేర్కొంది. అయితే పాకిస్థాన్? సమాచారం విషయంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్రంగా తప్పుపట్టిన విషయం తెలిసిందే. ఇస్లామాబాద్‌కు ముందుగానే ఆపరేషన్ విషయం చెప్పడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఈ మేరకు కాన్సులేటీవ్ కమిటీ ఆఫ్ పార్లమెంట్ సమావేశంలో జైశంకర్ స్పందించినట్లు ఉన్నారు. దాడుల తర్వాతే స్థాయిలో పాక్ సంభాషించినట్టు వెల్లడించారు.

## దేశంలో 1000 దాటిన కరోనా కేసులు...
## ఐసీఎంఆర్ డైరెక్టర్ జనరల్ కీలక సూచనలు

గుజరాత్, తమిళనాడు, కర్ణాటక వంటి పలు రాష్ట్రాల్లో కొత్త కేసులు నమోదవుతున్నాయి. దేశంలో పాజిటివ్ కేసుల సంఖ్య వెయ్యి దాటింది. ఈ నేపథ్యంలో, ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (ఐసీఎంఆర్) డైరెక్టర్ జనరల్ డాక్టర్ రాజీవ్ బహల్ కీలకమైన సూచనలు చేశారు. కరోనా కొత్త వేరియంట్ల గురించి ఎక్కువగా భయపడాల్సిన అవసరం లేదని, అయితే ప్రజలందరూ అప్రమత్తంగా ఉండటం చాలా ముఖ్యమని ఆయన నొక్కి చెప్పారు. ప్రస్తుత పరిస్థితిని ప్రభుత్వం మరియు ఇతర సంబంధిత ఏజెన్సీలు నిశితంగా గమనిస్తున్నాయని డాక్టర్ బహల్ తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవడం చాలా అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా, క్యాన్సర్ రోగులు లేదా రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్నవారు ఎలాంటి ఇన్ఫెక్షన్ బారిన పడకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈరోజు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ విడుదల చేసిన సమాచారం ప్రకారం, దేశవ్యాప్తంగా మొత్తం 1,009 క్రియాశీల కొవిడ్ కేసులు ఉన్నాయి. గత వారం వ్యవధిలో కొత్తగా 750 మందికి కరోనా సోకినట్లు వెల్లడించింది.

## బీజేపీ, కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లోకి చేరికలు..

హైదరాబాద్ : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ప్రకటించిన అభయహస్తం మేనిఫెస్టో ఈ శతాబ్దంలోనే అతిపెద్ద మోసమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా విమర్శించారు. పార్టీని వీడి వెళ్ళిన పది మంది శాసనసభ్యులకు కర్రు కాల్చి వాత పెట్టాలని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు. గద్వాల నియోజకవర్గానికి చెందిన కొందరు బీజేపీ, కాంగ్రెస్ పార్టీల కార్యకర్తలు నేడు హైదరాబాద్‌లో కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేటీఆర్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ విధానం "నిందలు, దండాలు, చందాలు" అన్నట్లుగా ఉందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలను ఎదుర్కోవడానికి భయపడుతోందని ఆయన అన్నారు. రానున్న రోజుల్లో పార్టీని క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జూన్ నెలలో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపడతామని, బూత్ స్థాయి నుంచి కమిటీలను ఏర్పాటు చేస్తామని ఆయన వివరించారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి ఉందని, భవిష్యత్తులో బీఆర్ఎస్‌కు ప్రజల మద్దతు లభిస్తుందని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేల తీరును ఆయన తప్పుబట్టారు.

## తెలంగాణను నంబర్ వన్ స్థానానికి తీసుకొస్తాం

హైదరాబాద్ : దేశంలో తెలంగాణను మొదటిస్థానానికి తీసుకెళ్తామని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. దేశం, ప్రపంచం తెలంగాణ వైపు చూస్తున్నాయని చెప్పారు. కులగణన చేసిన తీరును రాష్ట్రాలు తెలుసుకుంటున్నాయని అన్నారు. భట్టి విక్రమార్క నాగర్‌కర్నూల్ జిల్లాలోని పోల్కంపల్లి, బొమ్మంపల్లి, పదర సబ్‌స్టేషన్లను వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలు దెయ్యాలను వదిలించుకుని తమకు గెలిపించారని చెప్పారు.

### ఒకప్పుడు అవమానాలు.. ఇప్పుడు అపూర్వ గౌరవం

దెయ్యాలకు నాయకత్వం వహించే వ్యక్తి దేవుడా అంటూ కేసీఆర్‌పై సెటైర్ వేశారు. పాలమూరు జిల్లా అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెడుతున్నామని, పాలమూరు ప్రాజెక్టులు వేగంగా పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు. అధికారంలో ఉన్న పదేళ్లలో కేసీఆర్ గిరిజనుల గురించి ఆలోచించారా అని ప్రశ్నించారు. భూమి లేని నిరుపేదలకు తమ ప్రభుత్వం ఏడాదికి రూ.12 వేలు ఇస్తోందని చెప్పారు. రాష్ట్రంలో ఇల్లు లేని కుటుంబం ఉండకూడదని ప్రభుత్వం భావిస్తోందని అన్నారు. ఇళ్ల నిర్మాణానికి రూ.5 లక్షలకు తగ్గకుండా ఇవ్వాలని భావిస్తున్నట్టు చెప్పారు. విద్యా వ్యవస్థను కూడా గాడిలో పెడుతున్నామని వెల్లడించారు.


## ఆ పోటీలకు కోట్లల్లో ఖర్చు.. మరి రైతులకు..

రైతుల సమస్యలను మాత్రం పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. లక్ష కోట్లకు టెండర్లు పిలిచి పనులు చేస్తున్నారు కానీ.. పేదలు, రైతులు అడిగితే రూపాయి లేదంటున్నారని ఫైర్ అయ్యారు. రేవంత్ రెడ్డి ఎవరి కడుపు నింపేందుకు అందాల పోటీలు పెడుతున్నారని ప్రశ్నించారు. బీఆర్ఎస్ హయాంలో ప్రతీ గ్రామంలో చెరువులకు నీళ్ళు ఇచ్చి ముదిరాజ్‌లకు ఉపాధి కల్పించామని గుర్తుచేశారు. చేపల పెంపకాన్ని భారీగా పెంచామన్నారు. సమైక్య రాష్ట్రంలో ఇక్కడి ప్రాజెక్‌లను పట్టించుకోలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక సగం జిల్లాలో చెరువుల్లో, కుంటల్లో చేపలు పోయలేదన్నారు. ఇప్పటి వరకు కాంగ్రెస్ ప్రభుత్వం చేపల పెంపకం కోసం టెండర్లు పిలవడం లేదని మండిపడ్డారు. ఈ ఏడాది అన్ని చెరువుల్లో చేపలు వదలాలని.. లేకుంటే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వదిలేది లేదని హెచ్చరించారు. జనుము జిలుగు విత్తనాలు దొరకడం లేదన్నారు. ఫ్యూచర్ సిటీ కోసం రూ.4 వేల కోట్లు ఖర్చు పెడుతారని... కాంట్రాక్టర్ల కోసం వేల కోట్లు ఖర్చు పెడుతారని... కానీ రైతులకు మాత్రం రైతు భరోసా డబ్బులు ఇవ్వడం లేదంటూ మాజీ మంత్రి హరీష్ రావు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. కాగా.. సోమవారం నాడు జిల్లాలోని నంగునూరు మండలం పాలమాకులలో కొరివి కృష్ణస్వామి, పండగ సాయన్న విగ్రహావిష్కరణ కార్యక్రమంలో మాజీ మంత్రి హరీశ్ రావు, శాసన మండలి వైస్ చైర్మన్ బండ ప్రకాష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండ ప్రకాష్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం వచ్చాక ప్రముఖుల విగ్రహాలను పెట్టుకుని గుర్తించుకుంటున్నామని.. ప్రముఖుల చరిత్రలు బయటకు వస్తున్నాయన్నారు. ఉమ్మడి రాష్ట్రం ఏర్పడ్డ 1956 తరవాత మొదటి మేయర్ కృష్ణ స్వామి అని అన్నారు. పండగ సాయన్న భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటం చేశారని గుర్తుచేశారు. పెద్దోన్ని కొట్టు పేదలకు పెట్టాలనే నినాదంతో ఆయన పని చేశారన్నారు. స్వాతంత్రం వచ్చి 70 ఏండ్లు అయినా పేద ముదిరాజ్‌లకు సంక్షేమ పథకాలు అందడం లేదని వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముదిరాజ్‌లకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. హామీలు నెరవేర్చకుంటే యుద్ధానికి కూడా సిద్ధమని బండ ప్రకాష్ హెచ్చరించారు.

## పుతిన్ పిచ్చిపట్టినట్టు ప్రవర్తిస్తున్నాడు.... ట్రంప్ తీవ్ర ఆగ్రహం

మూడేళ్లకుపైగా కొనసాగుతోన్న ఉక్రెయిన్, రష్యా యుద్ధం ముగింపునకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రయత్నాలు చేస్తున్నారు. రష్యా, ఉక్రెయిన్ దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం దిశగా శాంతి చర్చలు సాగుతోన్న వేళ.. ఉక్రెయిన్‌పై రష్యా భారీ వైమానిక దాడికి తెగబడింది. దీంతో ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు పతాకస్థాయికి చేరుకున్నాయి. తాజా పరిణామాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్రంగా స్పందించారు. రష్యా వైమానిక దాడికి ఖండించిన ఆయన.. పుతిన్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ పిచ్చివాడిలా ప్రవర్తిస్తున్నాడని మండిపడ్డారు. ఉక్రెయిన్‌ను పూర్తిగా ఆక్రమించాలనుకుంటే అది రష్యా పతనానికి దారితీస్తుందని అమెరికా అధ్యక్షుడు హెచ్చరించారు

### పుతిన్‌పై ట్రంప్ ఆగ్రహం



ఉక్రెయిన్‌పై దండయాత్ర మొదలైన తర్వాత రష్యా జరిపిన అతిపెద్ద వైమానిక దాడి ఇదే కావడంతో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. 'పుతిన్‌తో నాకు మంచి సంబంధాలే ఉన్నాయి.. కానీ, అతడు పూర్తిగా పిచ్చివాడిలా ప్రవర్తిస్తున్నాడు... అకారణంగా చాలా మందిని చంపుతున్నాడు. కేవలం సైనికులే కాదు, సాధారణ పౌరులూ చనిపోతున్నారు.. నగరాలపై క్షిపణులు, డ్రోన్లు దాడి చేస్తున్నాయి' అంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన సొంత సామాజిక మాధ్యమం 'ట్రూత్ సోషల్'లో పోస్ట్ చేశారు. 'అతడికి ఉక్రెయిన్ పూర్తిగా కావాలని నేను ముందే చెప్పాను.. ఇప్పుడది నిజం అవుతోంది. కానీ, అలాంటి ప్రయత్నం చేస్తే అది రష్యా పతనానికి దారితీస్తుంది' అని ట్రంప్ హెచ్చరికలు చేశారు. గతంలో పుతిన్‌పై పట్ల సానుకూలంగా ఉన్నప్పటికీ.. ఇటీవల జరుపుతోన్న శాంతి చర్చల్లో కీవ్‌తో మాస్కో అనుసరిస్తున్న వైఖరిపై ట్రంప్ అసహనం వ్యక్తం చేశారు. రష్యా ఇటీవల ఉక్రెయిన్‌పై చేపట్టిన భారీ డ్రోన్ దాడుల్లో 13 మంది చనిపోయారు.

### జెలెన్‌స్కీపై విమర్శలు

'పుతిన్ ఏం చేస్తున్నాడో నాకు అర్థం కావడం లేదు. చాలా మంది చనిపోతున్నారు. చాలా దుర్మార్గంగా వ్యవహరిస్తున్నాడు' అని ట్రంప్ మీడియాతో మాట్లాడుతూ అన్నారు. ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలొడిమిర్ జెలెన్‌స్కీపై కూడా విమర్శలు గుప్పించారు. అతడు మట్లాడే విధానమే సమస్యలకు కారణమవుతోందని, అది తనకు నచ్చడం లేదని ట్రంప్ అసంతృప్తి వ్యక్తం చేశారు. 'నేను అధ్యక్షుడిగా ఉండుంటే ఈ యుద్ధం మొదలయ్యే అవకాశం లేదని ఎన్నిసార్లు చెప్పానో! ఇది జెలెన్‌స్కీ.. పుతిన్, బైడెన్‌ల యుద్ధం.. ట్రంప్‌ది కాదు. నేను చేసే పని ఈ పెద్ద ప్రమాదాన్ని ఆపడమే. అసమర్థత, ద్వేషం వల్ల ఇది జరిగిందని నేను చెప్పింది నిజం' అని పేర్కొన్నారు. రష్యా-ఉక్రెయిన్‌లు వందల సంఖ్యలో ఖైదీలను పరస్పర మార్పిడి జరిగిన తర్వాత.. మాస్కో మళ్లీ తీవ్ర వైమానిక దాడులు చేపట్టింది. ఈ దాడుల్లో ఇద్దరు చిన్నారులు, యువకుడు సహా పలు ప్రాంతాల్లో పౌరులు ప్రాణాలు కోల్పోయారు. రష్యా చర్యలపై జెలెన్‌స్కీ మాట్లాడుతూ.. 'రష్యా నాయకత్వంపై గట్టి ఒత్తిడి లేకుండా ఈ మానవహననం ఆగదని అన్నారు. మరోవైపు, వైమానిక దాడి నేపథ్యంలో రష్యాపై మరిన్ని ఆంక్షలు విధించే అవకాశం ఉందని ట్రంప్ తెలిపారు. పుతిన్ చాలా మందిని చంపుతున్నాడని, ఏం జరిగిందో అతడికి అర్థం కావడం లేదన్నారు. అయితే, అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో వ్యాఖ్యలు దీనికి విరుద్ధంగా ఉండటం గమనార్హం. ఇటీవల ఆయన కాంగ్రెస్‌లో మాట్లాడుతూ.. 'ఇప్పుడే ఆంక్షలు విధిస్తామని బెదిరిస్తే, రష్యా చర్చలు ఆపేస్తుందని ట్రంప్ భావిస్తున్నారు' అని అన్నారు.

## 3 రోజులు భారీ వర్షాలు.. ప్రజలకు వాతావరణ శాఖ హెచ్చరిక

27,28,29 తేదీల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఉత్తర తెలంగాణపై ద్రోణి కొనసాగుతున్న నేపథ్యంలో సోమవారం నుంచి గురువారం వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ తెలిపింది. ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, వరంగల్, ఖమ్మం జిల్లాల్లో పలుచోట్ల భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. సోమవారం వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్?నగర్?, నాగర్?కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో భారీ వర్షాలు కురుసే అవకాశముందని వాతావరణ శాఖ తెలిపింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. మంగళవారం పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశముందని తెలిపింది. ఈ అల్పపీడనం కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా నాలుగు రోజులు వర్షాలు పడతాయని వెల్లడించింది. అంతేకాదు.. ఈ నెల 27వ తేదీన ఉత్తర



బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని స్పష్టం చేసింది. 29వ తేదీలోగా అల్పపీడనం బలపడే సూచనలు ఉన్నాయని పేర్కొంది. ఈ నేపథ్యంలో మే చివరి వారంలో దక్షిణ భారత దేశంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అంది. ఆంధ్రప్రదేశ్ మీద ఈ అల్పపీడన ప్రభావం పడనుంది. ఇక, మే 26, 27, 28, 29 తేదీల్లో ఏపీ రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావారణ శాఖ తెలిపింది. కోస్తాంధ్రలోని పలు ప్రాంతాల్లో మోస్తరు నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది.

## భారత్‌ను 'ఉనికికి ముప్పు'గా చూస్తున్న పాక్..

మొదటి పేజి తరువాయి



అభివృద్ధి"తో సహా తన సైనిక ఆధునీకరణ ప్రయత్నాలను కొనసాగిస్తుందని తెలిపింది. "భారత్ తమ ఉనికికి ముప్పు అని పాకిస్థాన్ భావిస్తోంది. భారతదేశ సాంప్రదాయ సైనిక ఆధిక్యతను ఎదుర్కోవడానికి, యుద్ధభూమిలో అణు ఆయుధాల అభివృద్ధి సహా తన సైనిక ఆధునీకరణ ప్రయత్నాలను కొనసాగిస్తుంది' అని నివేదిక స్పష్టం చేసింది. పాకిస్థాన్‌కు చైనా సాయానికి ఇదో ప్రత్యేక ఉదాహరణ పాకిస్థాన్ తన అణు ఆయుధాగారాన్ని ఆధునీకరిస్తోందని, అణు పదార్థాల భద్రతను, అణు కమాండ్, నియంత్రణను పటిష్టం చేస్తోందని కూడా నివేదిక వివరించింది. 'పాకిస్థాన్ దాదాపుగా విదేశీ సరఫరాదారులు, మధ్యవర్తుల నుంచి సామూహిక వినాశన ఆయుధాలకు సంబంధించిన వస్తువులను సేకరిస్తోంది' బాంబు పేల్చింది. ముఖ్యంగా చైనా, టర్కీ, యూఏఈల నుంచి ఆయుధాలను పాకిస్థాన్ దిగుమతి చేసుకుంటోందని తెలిపింది. అంతేకాకుండా, పాకిస్థాన్ ప్రధాన ప్రాధాన్యతలు ప్రాంతీయ పొరుగు దేశాలతో సరిహద్దుల్లో జరిగే ఘర్షణలు, తెహ్రీక్-ఇ-తాలిబాన్ పాకిస్థాన్, బలూచ్ జాతీయవాద మిలిటెంట్ల దాడులు పెరుగుదల, ఉగ్రవాద వ్యతిరేక చర్యలు, అణు ఆధునీకరణగా ఉంటాయని నివేదిక తెలిపింది. గతేడాది పాకిస్థాన్‌లో రోజువారీ కార్యకలాపాలు ఉన్నప్పటికీ, 2024లో 2,500 మందికి పైగా ప్రజలను మిలిటెంట్లు చంపారని తెలిపింది. చైనా ఆర్థికంగా, సైనికంగా పాకిస్థాన్‌కు ప్రధాన సహాయకుడిగా ఉందని అమెరికా ఉద్ఘాటించింది. పాకిస్థాన్ సాయుధ దళాలకు మద్దతు ఇచ్చే విదేశీ ఆయుధాలు, వస్తువులు, సాంకేతికత ఎక్కువగా చైనా నుంచి పొందినవేనని తెలిపింది. చైనా-పాకిస్థాన్ ఆర్థిక కారిడార్ ప్రాజెక్టులకు మద్దతు ఇచ్చే చైనా కార్మికులను లక్ష్యంగా చేసుకుని ఉగ్రవాద దాడులు జరుగుతుండటంతో ఆ రెండు దేశాల మధ్య కొంత ఘర్షణ వాతావరణం నెలకొంది. హిందూ మహాసముద్ర ప్రాంతంలోని దేశాలతో రక్షణ సంబంధాలను బలపరిచేందుకు భారత్ యత్నిస్తుందని యూఎస్ ఇంటెలిజెన్స్ నివేదిక పేర్కొంది. చైనాకు దీటుగా తన ప్రభావాన్ని పెంచుకోవడం, అంతర్జాతీయ నాయకత్వాన్ని మెరుగుపరచడమే లక్ష్యంగా పెట్టుకుందని, దీనిని సాధించేందుకు భారత్ ప్రాంతీయ భాగస్వాములతో సంయుక్త సైనిక విన్యాసాలు, శిక్షణ, ఆయుధాల విక్రయాలు, గూఢచారి సమాచారం పంచుకోవడం వంటి చర్యలు చేపడుతోందని తెలిపింది. పశ్చిమ లడఖ్‌లోని వాస్తవాధీన రేఖ వెంబడి ఉన్న రెండు వివాదాస్పద ప్రాంతాల నుంచి భారత్, చైనా సైనికులు వెనక్కి వెళ్లేందుకు అంగీకరించినట్లు నివేదిక పేర్కొంది. 2020లో ప్రారంభమైన ఉద్రిక్తతలు కొంత మేరకు తగ్గాయి. అయితే, సరిహద్దు రేఖ ఖరారు విషయంలో ఎలాంటి పరిష్కారం కుదరకపోవడంతో సుదీర్ఘ సరిహద్దు వివాదం ఇంకా పరిష్కారించాల్సిందే. దేశీయ రక్షణ పరిశ్రమను అభివృద్ధి చేయడం, విదేశీ సరఫరాపై ఆధారాన్ని తగ్గించడం, సైన్యాన్ని ఆధునీకరించడం వంటి లక్ష్యాలతో భారత్ 'మేక్ ఇన్ ఇండియా' కార్యక్రమాన్ని ప్రోత్సహిస్తుందని నివేదిక స్పష్టం చేసింది. అణ్వాయుధ సామర్థ్యం కలిగిన అగ్ని-ఐ ప్రైమ్ క్షిపణి పరీక్ష, బహుళ వార్‌హెడ్‌లను మోయగల అగ్ని-5 ప్రయోగం, అణు శక్తితో నడిచే రెండో జలాంతర్గామిని భారత నౌకదళంలోకి చేర్చిన విషయాలను నివేదికలో హైలైట్ చేశారు. ఇక, ఇటీవల జమ్మూ కశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడిలో 26 మంది పర్యాటకులు మరణించిన తరువాత, భారత సాయుధ దళాలు.. ఆపరేషన్ సిందూర్ చేపట్టి పాకిస్థాన్‌లోని ఉగ్రవాద-సంబంధిత మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకుని క్షిపణి దాడులు చేశాయి. దీనికి ప్రతిగా పాకిస్థాన్ కూడా దాడులు చేయడంతో రెండు దేశాల మధ్య నాలుగు రోజుల పాటు సైనిక ఘర్షణలు కొనసాగాయి. మే 7 నుంచి మే 10 వరకు క్షిపణులు, డ్రోన్లు, ఫిరంగి దాడులతో సరిహద్దులు దద్దరిల్లాయి. ఈ పరిణామాలు రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలను మరింత పెంచాయి. అయితే, ఇరుదేశాలూ కాల్పుల విరమణ ఒప్పందానికి అంగీకరించాయి. దీంతో మే 10 సాయంత్రం 5 గంటల నుంచి ఒప్పందం అమల్లోకి వచ్చింది. దీంతో క్రమంగా కొంతమేర ఉద్రిక్తతలు తగ్గి పరిస్థితులు సాధారణ స్థితికి చేరుకుంటున్నాయి.

## నైరుతి రుతుపవనాల రాకపై చంద్రబాబు ట్వీట్..


మొదటి పేజి తరువాయి

అమరావతి: ఆంధ్రప్రదేశ్ లోకి నైరుతి రుతుపవనాలు ప్రవేశించినట్లు వాతావరణశాఖ వెల్లడించిన విషయం తెలిసిందే. నైరుతి రాకపై సీఎం చంద్రబాబు నాయుడు ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు.

### బాలికపై అత్యాచారం..20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష !

"నైరుతి రుతుపవనాలు ముందుగానే రాష్ట్రంలో ప్రవేశించడం ఎంతో సంతోషాన్నిచ్చింది. చాలా కాలం తర్వాత మే నెలలోనే రాష్ట్రానికి నైరుతి పలకరింపు శుభ పరిణామం. రానున్న రోజుల్లో విస్తారంగా వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ అంచనాలు నిజం కావాలని.... రైతులకు, రాష్ట్రానికి మేలు జరగాలని కోరుకుంటున్నాను. వ్యవసాయాధారిత రాష్ట్రంలో వర్షాలు సమృద్ధిగా కురిస్తేనే రైతన్న బాగుంటాడు. అన్నదాత సంతోషంగా ఉంటేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుంది." అని ఆయన పోస్టులో పేర్కొన్నారు.

### ఏపీలో తీవ్ర విషాదం.. గోదావరిలో 8 మంది




ప్రభావంతో ఉమ్మడి గుంటూరు, కృష్ణా జిల్లాల్లో వర్షాలు దంచికొడుతున్నాయి. రాష్ట్రంలో మూడు రోజులపాటు చెదురుమదురుగా భారీ వర్షాలతో పాటుగా, కొన్నిచోట్ల 50-60కిమీ వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని ఎండీ రోణంకి కూర్మనాథ్ తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, హోర్డింగ్స్, చెట్ల క్రింద, శిథిలావస్థలో ఉన్న గోడలు, భవనాలు వంటి వాటి దగ్గర నిలబడరాదని ఆయన హెచ్చరించారు. మంగళవారం శ్రీకాకుళం, పార్వతీపురంమన్యం,


### యువకులు గల్లంతు

కాగా.. నైరుతి రాకతో రాయలసీమ లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ తెలిపింది. ఇప్పటికే కడప, నెల్లూరు జిల్లాల వ్యాప్తంగా వర్షాలు కురుస్తుండగా.. ఉపరితల ద్రోణి విజయనగరం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, కోనసీమ జిల్లాల్లో అక్కడక్కడ మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉంది. అలాగే మిగతా జిల్లాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు.

## ముంబయిలో భారీ వర్షాలు.. 107 ఏళ్ల నాటి రికార్డు బ్రేక్..!

మొదటి పేజి తరువాయి

నైరుతి రుతుపవనాలు ముందస్తుగా ప్రవేశించాయి. ఈ క్రమంలో భారీ వర్షం కురిసింది. ఫలితంగా 107 సంవత్సరాల రికార్డు బద్దలయ్యింది. మే మాసంలో 107 సంవత్సరాల తర్వాత ఈ స్థాయిలో భారీ వర్షం కురిసింది. ముంబయికి నైరుతి రుతుపవనాలు చేరాయని వాతావరణశాఖ తెలిపింది. సాధారణంగా జూన్ 11 వరకు వస్తుండగా.. ఈ సారి మాత్రం 16 రోజుల ముందుగానే వచ్చాయని తెలిపింది. భారత వాతావరణ శాఖ శాస్త్రవేత్త సుష్మా నాయర్ మాట్లాడుతూ.. గతంలో నైరుతి రుతుపవనాలు తొలిసారిగా 1956 మే 29న ముంబయికి ముందస్తుగా చేరాయని.. ఆ తర్వాత 1962, 1971లో అదే రోజుల్లో వచ్చినట్లుగా పేర్కొంది. రుతుపవనాల ఆగమనంతో ఉదయం 8.30 నుంచి 11.30 గంటల మధ్య కొలాబాలో 105.2 మి.మీ వర్షపాతం నమోదైంది. ఆ తర్వాత శాంటాక్రూజ్ (55 మిల్లీమీటర్లు), బాంద్రా 68.5, జుహు విమానాశ్రయం 63.5, చెంబూర్ 38.5, విక్రోలి 37.5 , మహాలక్ష్మి 33.5, సియోన్ 53.5లో మిల్లీమీటర్ల వర్షాపాతం రికార్డయినట్లు వాతావరణశాఖ తెలిపింది. జడివాన కారణంగా ముంబయిలోని అనేక లోతట్టు ప్రాంతాలతో పాటు రైల్వే ట్రాక్‌లు నీటితో నిండిపోయాయి. దాంతో ఉదయం రోడ్లు, స్థానిక రైలు సర్వీసులకు అంతరాయం కలిగింది. బలమైన ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో



ముంబయిలో కొన్ని గంటల పాటు వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది. సెంట్రల్ రైల్వే నెట్‌వర్క్‌లోని మసీదు, బైకుల్లా, దాదర్, మాటుంగా, బద్లాపూర్ రైల్వే స్టేషన్లలో భారీ వర్షాల కారణంగా ట్రాక్‌లు నీట మునిగాయి. కింగ్స్ సర్కిల్, మంత్రాలయ, దాదర్ టీటీ ఈస్ట్, పరేల్ టీటీ, కలచౌకి, చించ్పోక్లి, దాదర్ స్టేషన్ వంటి లోతట్టు ప్రాంతాల్లో భారీగా నీరు నిలిచింది. సెంట్రల్ రైల్వే హార్బర్ లైన్‌లోని వడాలా రోడ్, ఛత్రపతి శివాజీ మహారాజ్ టెర్మినస్ మధ్య సబర్బన్ రైలు సర్వీసులు ఉదయం 10.25 గంటల నుంచి నిలిచిపోయాయి. వర్షం కారణంగా దృశ్యమానత తగ్గిందని.. ఫలితంగా ట్రాఫిక్ నెమ్మదించిందని ట్రాఫిక్ అధికారులు తెలిపారు. వర్షాల నేపథ్యంలో సముద్రంలో అలలు 4.75 మీటర్లకు పెరగవచ్చని బీఎంసీ పేర్కొంది. సాయంత్రం 5.18 గంటలకు 1.63 మీటర్లు, మంగళవారం ఉదయం 5.21 గంటలకు 0.04 మీటర్ల వరకు అలలు పెరిగే అవకాశం పేర్కొంది.

## వైఎస్సార్ జిల్లా పేరు మార్చేసిన చంద్రబాబు-మహానాడు వేళ కీలక ఉత్తర్వులు..!




కూటమి వర్సెస్ వైసీపీగా సాగుతున్న ఏపీ రాజకీయాల్లో మరో కీలక మలుపు. గత కొన్నేళ్లుగా ప్రభుత్వాలు మారినప్పుడల్లా సంస్థలు, జిల్లాల పేర్లను అధికార పార్టీలు మార్చేస్తున్నాయి. ఇదే క్రమంలో కీలకమైన వైఎస్సార్ జిల్లా పేరును మారుస్తూ ఇవాళ కూటమి ప్రభుత్వం జీవో జారీ చేసింది. ఇప్పటికే చంద్రబాబు కేబినెట్ జిల్లా పేరు మార్పుపై నిర్ణయం తీసుకుంది. దీన్ని అమల్లోకి తెస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి బతికి ఉన్నంత వరకూ ఈ జిల్లా పేరు కడపగానే ఉండేది. కడప అంటే దేవుని గడప అని అర్థం. అయితే వైఎస్ మరణం తర్వాత అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం కడప జిల్లాకు వైఎస్సార్ కడప జిల్లాగా పేరు మార్చింది. దివంగత ముఖ్యమంత్రి సొంత జిల్లా కావడంతో ఆయనకు నివాళిగా అప్పట్లో ఈ నిర్ణయం తీసుకుంది. అయితే రాష్ట్ర విభజన తర్వాత వచ్చిన టీడీపీ ప్రభుత్వం కూడా ఇదే పేరు కొనసాగించింది. కానీ వైసీపీ అధికారంలోకి రాగానే కడప జిల్లా పేరులో ఉన్న వైఎస్సార్ ను మాత్రమే ఉంచి కడపను తీసేసింది. దీంతో వైసీపీ హయాంలో ఇది వైఎస్సార్ జిల్లాగానే కొనసాగింది. సెంటిమెంట్ పేరైన కడపను జిల్లా పేరులో నుంచి తీసేయడంపై విమర్శలు వచ్చినా అప్పటి సీఎం జగన్ పట్టించుకోలేదు. దీంతో కేవలం వైఎస్సార్ జిల్లాగానే ఇది ఇప్పటివరకూ కొనసాగుతోంది. అయితే కూటమి ప్రభుత్వం తాజాగా కేబినెట్ భేటీలో వైఎస్సార్ జిల్లా పేరులో తిరిగి కడపను చేర్చాలని నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఇవాళ వైఎస్సార్ కడప జిల్లాగా పేరు మారుస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వాస్తవానికి వైఎస్ పేరుకు కడపను చేర్చడంలో ఎవరికీ ఎలాంటి అభ్యంతరాలు లేవు. దీంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. అలాగే రేపటి నుంచి కడపలోనే టీడీపీ మహానాడు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో కూటమి సర్కార్ ఇలా జిల్లా పేరును పాత పేరుకు మార్చడం ప్రాధాన్యం సంతరించుకుంది.

KADILIMCHE VAARTHA Telugu daily
కదిలించే వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం- 27 - మే - 2025

# సంపాదకీయం

## న్యూ ఇండియాలో న్యాయం నిష్పాక్షికమేనా


హిందుత్వ రాజకీయ ప్రాబల్యం పెరిగిపోతున్న ఈ రోజుల్లో ఒక భారతీయ ముస్లింగా ఉండడం అంటే ఏమిటి? ఈ విషయమై ఆలోచనాపరుల భిన్నాభిప్రాయాలతో కూడిన 'మై నేమ్ ఈజ్ రహీమ్ ఖాన్' అనే వీడియో బ్లాగ్‌ను కొద్ది వారాల క్రితం ప్రసారం చేశాను. వెన్వెంటనే కరడుగట్టిన మితవాద హిందువులు నన్ను లక్ష్యంగా చేసుకుని తీవ్ర విమర్శనాస్త్రాలను సంధించారు. ఇస్లామిక్ తీవ్రవాదం పెచ్చరిల్లిపోతున్న తరుణంలో ఆ నిజమైన సమస్యతో తలపడడాన్ని తప్పించుకునేందుకే ముస్లింలను 'బాధితులు'గా చిత్రీకరిస్తున్నానని ఆక్షేపించారు. ఇప్పుడు వెనుతిరిగి పర్యాలోచించుకుంటే ఆ బ్లాగ్ శీర్షిక తప్పుగా పెట్టానని అనిపిస్తుంది. నేను ఆ వీడియో బ్లాగ్‌కు 'మై నేమ్ ఈజ్ అలీఖాన్ మహమూదాబాద్' అని పేరు పెట్టి ఉండవల్సింది. భారత్, పాకిస్థాన్ ఘర్షణలకు సంబంధించి ఇరువురు మహిళా సైనికాధికారుల%-% కల్నల్ సోఫియా ఖురేషి, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్%-% మీడియా సమావేశం గురించి తన అభిప్రాయాలను వ్యక్తం చేస్తూ సోషల్ మీడియాలో పోస్టు పెట్టిన అశోకా యూనివర్శిటీ పొలిటికల్ సైన్స్ ప్రొఫెసర్ అలీఖాన్ మహమూదాబాద్‌ను ఇటీవల అరెస్ట్ చేశారు. అధికార రాజకీయ వ్యవస్థ ఎంత దారుణంగా వ్యవహరిస్తుందీ ఆ అరెస్ట్ ఉదంతం వెల్లడించింది. కల్నల్ సోఫియా ఖురేషిని టీవీ యాంకర్లు, వ్యాఖ్యాతలు ఘనంగా ప్రశంసించడాన్ని ప్రశ్నిస్తూ ఆపరేషన్ సిందూర్‌పై తన అభిప్రాయాలను నిక్కచ్చిగా వెల్లడించడమే ప్రొఫెసర్ అలీఖాన్ చేసిన 'నేరం'! తన సోషల్ మీడియా పోస్ట్‌లో ఆయన ఇలా అన్నారు: 'కల్నల్ సోఫియా ఖురేషిని టీవీ వ్యాఖ్యాతలు ప్రశంసిస్తుండడం చూసి నాకు చాలా సంతోషంగా ఉంది. మరి వీరంతా మూకల హింసాకాండ, అకారణ బుల్డోజింగ్ బాధితులు, ఇంకా బీజేపీ ద్వేషపూరిత ప్రచార బాధితుల పక్షాన కూడా గళమెత్తితే వారికీ భారతీయ పౌరుల్లా రక్షణ లభిస్తుంది. ఇద్దరు మహిళా సైనికాధికారుల ద్వారా సమాచారం ఇవ్వడం ప్రశంసనీయమే. అయితే ఆ సమాచార వెల్లడి విధానం వాస్తవికంగా ఉండాలి. లేదంటే అది నయవంచనే అవుతుంది. తన లౌకికవాద నిబద్ధతను ఆ మహిళా సైనికాధికారుల ద్వారా చూపేందుకు ప్రభుత్వం ప్రయత్నించింది. అయితే క్షేత్ర స్థాయిలో సాధారణ ముస్లింలు దానికి భిన్నమైన పరిస్థితిని ఎదుర్కొంటున్నారు'. మోదీ ప్రభుత్వాన్ని అలీఖాన్ తీవ్రంగా విమర్శించారు, సందేహం లేదు. అయితే మోదీ సర్కార్ భావిస్తున్నట్టుగా ఆ వ్యాఖ్యల్లో భారతదేశ సార్వభౌమత్వం, ఐక్యత, సమగ్రతలకు అపాయం కలిగించేది ఏముంది? ఆ మాటకొస్తే మత విద్వేషాన్ని రెచ్చగొట్టేదీ ఏముంది? మహిళా సైనికాధికారుల గౌరవానికి భంగం కలిగించేది ఏముంది? ఎంతగా రెచ్చగొట్టేది అయినా ప్రభుత్వంపై చేసిన విమర్శను 'నేరపూరిత చర్య'గా ఎప్పటి నుంచి పరిగణిస్తున్నారు? అందునా బీజేపీ యువ మోర్చా కార్యకర్త అయిన ఒక గ్రామ సర్పంచ్ ఫిర్యాదు లేదా హర్యానా రాష్ట్ర మహిళా కమిషన్ పంపిన నోటీస్ ఆధారంగా అరెస్ట్ చేయడం న్యాయబద్ధమేనా? మహిళా సైనికాధికారుల గౌరవానికి భంగం కలిగించే విషయాలు అలీఖాన్ సోషల్ మీడియా పోస్టులో ఏమున్నాయని ఒక టెలివిజన్ ఇంటర్వ్యూలో అడిగిన ప్రశ్నకు హర్యానా రాష్ట్ర మహిళా కమిషన్ అధ్యక్షురాలు రేణు భాటియా సరైన సమాధానమివ్వలేకపోయారు.. చాలా 'సర్కారీ' సంస్థల మాదిరిగానే హర్యానా రాష్ట్ర మహిళా కమిషన్ సైతం శీఘ్రగతిన అలీఖాన్‌కు వ్యతిరేకంగా అనాలోచిత నిర్ణయం తీసుకున్నది. 'అధికారిక' ఆదేశాల మేరకు అలీఖాన్‌కు సమన్లు జారీ చేసింది. లిఖితపూర్వక వివరణ ఇవ్వాలని కూడా డిమాండ్ చేసింది. ఈ న్యాయసమ్మతం కాని వ్యవహారంలో పోలీసులూ భాగస్వాములు అయ్యారు. ఒక పౌరుని ప్రాథమిక హక్కులను కాలరాచివేస్తున్నామనే ఆలోచన లేకుండా, యుక్తమైన ప్రక్రియను అనుసరించకుండా అలీఖాన్‌ను అరెస్ట్ చేశారు. ప్రొఫెసర్ అలీఖాన్ కేసు అనేక ఇబ్బందికరమైన ప్రశ్నలు లేవనెత్తుతోంది. మొదటిది వాక్ స్వాతంత్ర్యాన్ని, భావ వ్యక్తీకరణ స్వేచ్ఛను అరికట్టేందుకు నిస్సిగ్గుగా అధికార దుర్వినియోగం జరిగింది. ఈ విషయంలో అలీఖాన్‌దే ఏకైక కేసుకాదు. కేంద్రంలో గానీ, రాష్ట్రాలలోగానీ పార్టీలకు అతీతంగా ప్రతి ప్రభుత్వమూ తన అధికారాలు, పోలీస్ వ్యవస్థపై నియంత్రణను తన విధానాలతో విబేధించేవారి గొంతులను నొక్కివేసేందుకు నిస్సంకోచంగా ఉపయోగించుకుంటోంది. రాష్ట్రాలలో చోటుచేసుకున్న అలాంటి అనుచిత చర్యలు కొన్నిటిని గుర్తు చేస్తాను. 2022లో ఎన్‌సీపీ అధినేత శరద్ పవార్‌ను అవహేళన చేసిన సోషల్ మీడియా పోస్ట్ నొకదాన్ని షేర్ చేసినందుకు మరాఠీ నటుడు కేటకి చితాలెను అరెస్ట్ చేశారు. తమిళనాడు అధికార పక్షాన్ని విమర్శించే యూ ట్యూబర్ సవుక్కు శంకర్ గృహంలోకి ఒక గుంపు చొరబడి చెత్త, అశుద్ధ పదార్థాలను కుప్పపోయడంపై డీఎంకే ప్రభుత్వం మౌనం వహించింది. మమతా బెనర్జీని పరిహసించిన ఒక కార్టూన్ విషయమై కోల్‌కతా ప్రొఫెసర్ ఒకరిని అరెస్ట్ చేశారు. 'మీకు వాక్ స్వాతంత్ర్యం ఉన్నది. అయితే మాట్లాడిన తరువాత మీ స్వేచ్ఛకు నేను హామీ ఇవ్వలేను' అన్న ఒకనాటి ఉగాండా నిరంకుశ పాలకుడు ఇడి అమీన్ ప్రవచనాన్నే భారత రాజకీయ వ్యవస్థ ఒక విధంగా అనుసరిస్తోంది!

# మావోలకు పెద్ద దెబ్బ



విస్తీర్ణంలో చాలా దేశాలతో పోలిస్తే ఎంతో పెద్దదైన మధ్య భారతంలో కొన్ని దశాబ్దాలుగా సాగు తున్న వామపక్ష తీవ్రవాదం క్షీణిస్తున్న జాడలు గత కొన్నేళ్లుగా కనబడుతుండగా... మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు బుధవారం తెల్లవారుజామున జరిగిన ఎన్‌కౌంటర్‌లో మరణించారు. అబూజ్‌మఢ్ అడవుల్లో జరిగిన ఆ ఎన్‌కౌంటర్‌లో ఆయనతోపాటు మరో 26 మంది నక్సలైట్లు చనిపోయారని, వారిలో పలువురు కీలక నేతలు ఉండొచ్చని అధికారిక ప్రకటన చెబుతోంది. ఇరుపక్షాల మధ్యా జరిగిన కాల్పుల్లో భద్రతా బలగాల్లోని ఒక జిల్లా రిజర్వ్ గార్డ్ (డీఆర్‌జీ) కానిస్టేబుల్ ప్రాణాలు కోల్పోగా, మరికొంతమంది గాయపడ్డారని అధికారిక కథనం. ప్రధాన కార్య దర్శి స్థాయి నేత మరణించటం మావోయిస్టు పార్టీకి నిస్సందేహంగా కోలుకోలేని దెబ్బ. అందుకే కావొచ్చు... ఈ ఎన్‌కౌంటర్ గర్వించదగ్గ విజయమని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఆదివాసీల హక్కుల కోసం, దోపి%ఎ%¯ నిరోధానికీ ఆయుధం పట్టామని చెబుతున్న మావోయిస్టులు ఇన్ని దశాబ్దాల పోరాటంలో తమ చర్యల పర్యవసానాలనూ, వాటి నిరర్థకతనూ గమనించి సరిచేసుకోలేకపోయారని అర్థమవుతుంది. నక్సలైట్ ఉద్యమం పూర్వాపరాలు గమనిస్తే అదెప్పుడూ పడుతూ లేస్తూనే సాగింది. కానీ తమ పోరాటాలపై రాజ్యం ప్రతిసారీ ఎందుకు పైచేయి సాధించ గలుగుతున్నదన్న అంశంపై వారు దృష్టి పెట్టినట్టు లేదు. అంతకుముందు దేశంలో చెదురుమదురుగా జరిగిన సాయుధ పోరాటాలు అంతరించాయనుకుంటున్న తరుణంలో 1967లో పశ్చిమ బెంగాల్‌లోని డార్జిలింగ్ జిల్లా సిలిగుడి డివిజన్‌లో మారుమూల గ్రామమైన నక్సల్బరీలో రాజు కున్న ఉద్యమం వేగంగా విస్తరించి సీపీఐ(ఎంఎల్) ఆవిర్భావానికి దారితీసింది. మూడేళ్ల లోపునే పోలీసులు ఆ ఉద్యమాన్ని అణిచేయగలిగారు. దానివెంబడే అప్పటి ఉమ్మడి శ్రీకాకుళం జిల్లాలో వెల్లువెత్తిన ఉద్యమం సైతం ఎన్‌కౌంటర్ల పరంపర తర్వాత మూడేళ్లకే సద్దుమణిగింది. తిరిగి మరో ఆరేళ్లకు ఉత్తర తెలంగాణలో తలెత్తి విస్తరించిన ఉద్యమం ఒక్కటే దీర్ఘకాలం సాగిందనుకోవాలి. ఈ మూడు చోట్లా ఒకేవిధంగా మొదట్లో మధ్యతరగతి, మేధావి, విద్యార్థి వర్గాలను ఆకర్షించిన ఉద్యమాలు అనంతర కాలాల్లో ఆ వర్గాలకు ఎందుకు దూరమయ్యాయన్న విశ్లేషణను మావోయిస్టులు చేసుకోలేదని వారి ఆచరణ తీరు గమనిస్తే అర్థమవుతుంది. మరోపక్క నక్సల్ ఉద్యమం చీలికలూ, పేలికలూ అయింది. సీపీఐ (ఎంఎల్) భిన్నవర్గాలుగా విడిపోయింది. లిబరేషన్ వంటి పార్టీలు పార్ల మెంటరీ పంథాకు మళ్లి చెప్పుకోదగ్గ విజయాలు సాధిస్తున్నాయి. పాలకులెవరైనా ప్రజాస్వామ్యంలో భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేయటానికీ, ప్రభుత్వ విధా నాలు సక్రమంగా లేవనుకుంటే ప్రజల్ని కూడగట్టి ఉద్యమించటానికీ ఎప్పుడూ అవకాశాలుంటాయి. 2014లో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడ్డాక భూసేకరణ చట్టం సవరించినప్పుడూ, అనంతర కాలంలో సాగు చట్టాలు తీసుకొచ్చినప్పుడూ రైతాంగం నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. చివరకు కేంద్రం ఆ చర్యల్ని వెనక్కి తీసుకోక తప్పలేదు. మావోయిస్టు పార్టీ వీటిని గమనంలోకి తీసుకుందా? అంతక్రితం 1977 తర్వాత ఉద్యమాల్లోకి ప్రజల్ని కూడగట్టడంలో విజయం సాధించినా అటుపై ఆ ఉద్యమాలకు తోడు సాయుధ చర్యలు కూడా మొదలయ్యాయి. పర్యవసానాలు తెలియని యువ తను మొదట్లో ఇవి ఆకర్షించివుండొచ్చు. కానీ ప్రభుత్వ బలగాలు పకడ్బందీ వ్యూహాలు అమలు చేయటం ప్రారంభించాక ఆ సాయుధ చర్యలు వ్యతిరేక ఫలితాలిస్తాయి. సమస్యలెన్నివున్నా ప్రజలు మౌలికంగా శాంతియుత జీవనాన్ని కోరుకుంటారు. నిత్యం ఉద్రిక్త తల నడుమ అనిశ్చితిలో బతికే స్థితి ఉన్నప్పుడు దాన్నుంచి సాధ్యమైనంత త్వరగా బయటపడటా నికి ప్రయత్నిస్తారు. ప్రభుత్వాలు అణచివేత చర్యలతోపాటు వారి ప్రశాంతతకు హామీ ఇచ్చిన ప్పుడు సహజంగానే ఉద్యమాల వైపు మొగ్గు తగ్గుతుంది. మొదట్లో ఉన్నత చదువులు చదివినవారు భద్రమైన జీవితాన్నీ, బంగారు భవిష్యత్తునూ వదులుకుని ఆ ఉద్యమాల వైపు వెళ్లిన మాట వాస్తవం. అందుకు నిరుద్యోగం, ప్రభుత్వ వ్యవస్థల్లో పెరిగిన అవినీతి వంటివి కారణం అయ్యాయి. కానీ 1990వ దశకం చివరిలో ప్రపంచీకరణ తర్వాత మన దేశంలో పెట్టుబడులు వెల్లువలా రావటం, యువతకు మెరుగైన అవకాశాలు ఏర్పడటం మొదలయ్యాక ఉద్యమాల పట్ల విముఖత ఏర్పడింది. ఈ తరం విద్యార్థులు అటువైపు వెళ్లటం మాట అటుంచి, వారిలో అత్యధికులకు ఆ ఉద్య మాలపై కనీస అవగాహన కూడా లేదు. మావోయిస్టు ఉద్యమంలో కొత్త రిక్రూట్‌మెంట్ గణనీయంగా తగ్గి పోయిందని గణాంకాలు చెబుతున్నాయి. ఉద్యమంలో మధ్యతరగతి వర్గానికి బదులు ప్రస్తుతం ఆదివాసీల ప్రాబల్యం గతంతో పోలిస్తే పెరిగింది. కానీ దానికి సమాంతరంగా ఆదివాసీలను తమవైపు తిప్పుకోవటంలో భద్రతా బలగాలు సైతం విజయం సాధించగలిగాయి. నంబాల కేశవరావు తదితర ఉద్యమ నేతలు ఎన్‌కౌంటర్లలో మరణించటం ఆ పర్యవసానమే! వర్తమానంలో విస్తృతంగా అభివృద్ధి చెందిన సాంకేతికత సైతం బలగాలకు అందివచ్చింది. నక్సలిజాన్ని వచ్చే ఏడాది మార్చి ఆఖరుకల్లా అంతం చేస్తామని కేంద్ర హోంమంత్రి అమిత్ షా తరచూ చెబుతున్నారు. జరుగుతున్న పరిణామాలు గమనిస్తే అది సాధ్యమేనన్న అభిప్రాయం కలుగుతుంది. ఏదేమైనా ఈ సమస్య హింసకు తావులేకుండా శాంతియుతంగా పరిష్కారమైతే సమాజం సంతోషిస్తుంది. అందుకు మావోయిస్టులు తమ పంథా మార్చుకుని సహకరించాలి. వారు పునరాలోచించుకునేందుకు కేంద్రం కూడా వ్యవధినివ్వాలి.

# ట్రంప్ కౌగిట్లో చిక్కుకున్న మోదీ!



యుద్ధం ద్వారా ఉగ్రవాదాన్ని అంతం చేయలేమని, ప్రపంచానికి ఆచరణాత్మకంగా చూపింది కదా, అమెరికా. 'వార్ ఆన్ టెర్రర్' పేరిట అఫ్ఘాన్‌పై 20 ఏండ్లు యుద్ధం చేసి, విసిగి వేసారి చివరికి తమ ఆయుధాలనూ వాళ్లకే అప్పగించి చేతులెత్తేసింది. భారత్‌కూ స్వానుభవమే మరి. రెండు యుద్ధాల్లో చావు దెబ్బ కొట్టినా, సర్జికల్ స్ట్రైక్స్‌తో విరుచుకుపడినా పాక్ ఉగ్రవాదాన్ని ఆపగలిగామా? 'ఆపరేషన్ సిందూర్' ఆపుతుందన్న గ్యారెంటీ ఉందా? పాకిస్థాన్ ఉగ్రవాదుల లక్ష్యం ఏమంటే%ా% భారత్‌లోని మత విద్వేషాలకు ఆజ్యం పోస్తూ, దేశ సమైక్యతను దెబ్బతీసి భారత్‌ను బలహీనపరచటం. కశ్మీర్‌లో హిందూ పర్యాటకులను హతమార్చటం ద్వారా భారతీయుల్లో కశ్మీరీల పట్ల విద్వేషాన్ని రగిలించటం. పర్యాటకులను హడలకొట్టి, కశ్మీరీల ఉపాధికి గండికొట్టి, వాళ్లను భారత్‌పై తిరగబడేలా చేయటం. భారత్‌లో డ్రగ్స్‌ను ప్రవహింపజేసి భారత యువతను నిర్వీర్యం చేయటం, తమ ఉగ్ర కార్యకలాపాలకు ఆర్థిక వనరులను సమీకరించటం. అమెరికా-చైనాలతో బంధాన్ని కొనసాగిస్తూ%ా% భారత ప్రతిదాడుల నుంచి తమను కాపాడుకోవటం పాకిస్థాన్ లక్ష్యం అన్నది చారిత్రక సత్యం. వీటిలో ఏ ఒక్కదాన్ని నిర్లక్ష్యం చేసినా పాక్ ట్రాప్‌లో భారత్ పడ్డట్టే. 'మోదీ తల్చుకుంటే గంటల్లో పీవోకేను ఆక్రమిస్తాడు. రోజుల్లో 'బలూచిస్తాన్'ను వేరు చేస్తాడు. ప్రపంచ పటంలో పాక్‌ను తుడిచేస్తాడు' అంటూ భారతీయ పేపర్లు, ఛానెళ్లు, సోషల్ మీడియా, బీజేపీ కార్యకర్తలు, మోదీ వీరాభిమానులు హోరెత్తిస్తున్న సమయంలో అనూహ్యంగా కాల్పుల విరమణ వార్త వచ్చింది. చేతికి అందివచ్చిన అవకాశాన్ని జారవిడుచుకోవటమేమిటని, అఖిలపక్షాలు, విశ్లేషకులు ప్రధాని మోదీపై విమర్శల వర్షం కురిపిస్తున్నారు. ఉదాహరణకు పహల్గాం హత్యాకాండ గురించి అమెరికా, చైనా, ఐరోపా మీడియాలో 'కేవలం గన్‌మెన్‌లు పర్యాటకులను కాల్చినట్టు' రాశారు. పాకిస్థాన్ పేరును ఎక్కడా ప్రస్తావించలేదు. అమెరికా ఉపాధ్యక్షుడు భారత్‌లో పర్యటిస్తుండగానే 'పహల్గాం దాడికి మేమే కారకులం' అంటూ టీఆర్‌ఎఫ్ ప్రకటించింది. అయినా సరే 'ఐరాస తీర్మానం' నుంచి ఆ పేరు తొలగింపజేసుకోగలిగింది పాకిస్థాన్. భారత్ అడ్డుపడినా ఐఎంఎఫ్ నుంచి రుణాన్ని మంజూరు చేయించుకోగలిగింది. ఎవరి కాళ్లు పట్టుకుంటేనేమీ బేషరతుగా భారత్‌ను కాల్పుల విరమణకు ఒప్పించి, మృత్యుముఖం నుంచి బయటపడింది కదా పాకిస్థాన్. ఉగ్రవాదుల సృష్టికర్త అయిన పాకిస్థాన్‌కు ఎవరు సాయపడుతారులే అని అనుకుంటున్నవాళ్లు గ్రహించాల్సిన వాస్తవమేమంటే.. తనకు చేతికర్ర వంటి గూండా, పరమ దుర్మార్గుడైనా పరోక్షంగా అతన్ని పోషిస్తూనే ఉంటాడు క్రిమినల్ రాజకీయ నేత. పాకిస్థాన్ కూడా ఎంతరోగ్ కంట్రీ అయినా, తమ చేతి రిమోట్‌లా ఉన్నంతకాలం అమెరికా, చైనాలు పరోక్షంగా పాకిస్థాన్‌ను కాపాడుతూనే ఉంటాయి. భారతదేశ పాలకులెప్పటికీ విస్మరించరాని వాస్తవం ఇది. అమెరికా రోహింగ్యా శరణార్థులకు సాయం పేరిట బంగ్లాదేశ్ నుంచి మయన్మార్‌లోని 'రఖైన్ స్టేట్' దాకా సైనిక కారిడార్ నిర్మిస్తున్నది. మయన్మార్ వద్ద సైనిక స్థావరం ఏర్పాటే అమెరికా తదుపరి లక్ష్యం. అమెరికాను ధిక్కరిస్తే, బంగ్లా, పాకిస్థాన్ రెండింటినీ ఏకకాలంలో భారత్‌పై దాడికి దింపగలనన్నది ట్రంప్ ధీమా. అంతేకాదు, పాకిస్థాన్‌తో చేతులు కలిపిన టర్కీ, అజర్ బైజాన్‌లకు ఆర్థిక, ఆయుధ సాయం అందిస్తున్నది అమెరికా, చైనాలే సుమా. ఇంకో ఇబ్బందికర విషయమేమంటే.. తనతో పొత్తు పెట్టుకునే ఏ దేశానికైనా అమెరికా 'నా నోట్లో నీ వేలు పెట్టనిస్తా-నీ కంట్లో నా వేలు పెట్టనివ్వు' అనే షరతు విధిస్తుంది. ఈ ప్రమాదాన్ని గుర్తించే వాజపేయితో సహా భారత ప్రధానులంతా అమెరికాతో అంటీముట్టనట్టు వ్యవహరించారు. కానీ, మోదీ మాత్రం ఎరక్కపోయి ట్రంప్ కౌగిట్లో ఇరుక్కున్నారు. అందుకే ప్రస్తుతం కక్కా మింగలేని స్థితిలో ఉన్నారు. కాల్పుల కొనసాగింపు కన్నా, అంతర్జాతీయ దౌత్యం కోసం పార్లమెంటరీ బృందాలను పంపటమే మంచిదనిపిస్తున్నది. ప్రస్తుతం పీవోకేలో మెజారిటీ ప్రజలు పాకిస్థాన్ పట్ల తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. భారత్‌తో కలిస్తే బాగు పడుతామన్న భావన వాళ్లలో మొలకెత్తిందన్న వార్తలు వైరల వుతున్నాయి. ఇలాంటప్పుడే కశ్మీర్‌కు రాష్ట్ర హోదాను ఇచ్చి, పర్యాటక రంగాభివృద్ధితో పాటు అదనపు ఉపాధి మార్గాలను సృష్టించాలి. కశ్మీరీలకు మరింత మెరుగైన జీవనాన్ని అందించగలిగితే వాళ్లను చూశాక పీవోకే ప్రజల్లో భారత్ పట్ల మరింత సానుకూలత పెల్లుబుకుతుంది. భారత్‌లో పీవోకే విలీనానికి మార్గం సుగమమవుతుంది. భారతదేశం స్వాతంత్ర్యం కోసం పోరాడుతున్న బలూచిస్థాన్ ఉద్యమకారులకు పరోక్షంగానైనా, సహాయ సహకారాలను అందించాలి. అంతర్జాతీయంగానూ బలూచిస్థాన్ స్వాతంత్ర్యానికి మద్దతు కూడగట్టే బాధ్యతనూ భుజానికెత్తుకోవాలి. బంగ్లాదేశ్‌లో ప్రజాస్వామ్య పునరుద్ధరణ కోసం పరోక్షంగానైనా మోదీ ప్రభుత్వం శక్తియుక్తులన్నింటినీ వియోగించాలి. పాకిస్థాన్‌తో విభేదిస్తున్నప్పటికీ అది మరో ఉగ్రవాద దేశం గనుక, అఫ్ఘాన్‌తో ఆచితూచి అడుగులువేస్తూ సత్సంబంధాలను కొనసాగించాలి. 'అపర హిట్లర్, పాలస్తీనా కబ్జాదారు' అన్న అపకీర్తిని మోస్తున్న 'నెతన్యాహూ'-ఇజ్రాయెల్‌తో స్నేహమంటే భారత్‌ను ప్రపంచ ఇస్లామిక్ దేశాలన్నింటి విద్వేషానికి గురిచేసినట్టే. తస్మాత్ జాగ్రత్త.

# ఈ నోటీసుల వెనుక ఎవరి హస్తం?



తెలంగాణ గడ్డపై మహోన్నత లక్ష్యంతో తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టుపై కొన్నాళ్లుగా చర్చోపచర్చలు నడుస్తున్నాయి. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చీరాగానే కాళేశ్వరం ప్రాజెక్టును నీటితో నింపి అన్నదాతకు ఊతంగా నిలుస్తుందని అందరూ భావించారు. కానీ, కాంగ్రెస్ సర్కారు కక్షగట్టి నీరివ్వకుండా ప్రాజెక్టును ఎండబెట్టింది. మేడిగడ్డ ప్రాజెక్టులోని రెండు పిల్లర్లు కుంగితే మరమ్మతులు చేయించకుండా, ఉద్దేశపూర్వకంగానే తాత్సారం చేసింది. దీనిపై విజిలెన్స్ విచారణతోపాటు కమిషన్‌ను ఏర్పాటు చేసింది. ఆ కమిషన్ నివేదిక ఇచ్చేందుకు సిద్ధమవుతున్న తరుణంలో సర్కారు కపట నాటకానికి తెరదీసింది. కాళేశ్వరంపై నియమించిన కమిషన్ విచారణ సందర్భంగా చాలామంది తమ వాదనలు వినిపించారు. వినతులు సమర్పించారు. ఈ సందర్భంగా వాదోపవాదాలు జరిగాయి. కమిషన్‌పై పలు ఆరోపణలు వినిపించాయి. ఈ నేపథ్యంలో కమిషన్‌పై ఆరోపణలు ఎలా చేస్తున్నారని ఆ కమిషన్ చైర్మన్ జస్టిస్ ఘోష్ అడిగితే మీడియాలో వస్తున్న కథనాలను పలువురు చూపించారు. అయితే, 'మీరు చెప్పే విషయాలను పరిగణనలోకి తీసుకోవాల్సిన పని లేదు' అని ఆయన తోసిపుచ్చారు. ఇలా విచారణ సందర్భంగా పారదర్శకత పాటించకుండా, అసంబద్ధంగా వ్యవహరించడంతో కమిషన్‌పై, విచారణపై, ఇచ్చే నివేదికపైనా అనేక సందేహాలు వ్యక్తమవుతు న్నాయన్నది సుస్పష్టం. ఈ క్రమంలోనే కమిషన్ తన నివేదిక ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నది. బీఆర్‌ఎస్ హయాంలో కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలో సుమారు 20 లక్షలకు పైగా ఎకరాల విస్తీర్ణంలో పంటలు సాగయ్యాయి. గోదావరి జలాలతో తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే నంబర్ వన్‌గా కేసీఆర్ తీర్చిదిద్దారు. ఫుడ్ బౌల్ ఆఫ్ ఇండియాగా తెలంగాణ ఎదిగింది. కాంగ్రెస్ సర్కారు వచ్చాక కూడా గతంలో మాదిరిగానే కాళేశ్వరం ప్రాజెక్టును నమ్ముకుని అన్నదాతలు లక్షల ఎకరాల్లో పంటలు సాగు చేశారు. కానీ, కాళేశ్వరం ప్రాజెక్టును పండబెట్టడంతో పంటలన్నీ ఎండిపోయాయి. తత్ఫలితంగా ఈ ఏడాది సాగు విస్తీర్ణం కాస్తా 73 వేల ఎకరాలకు పడిపోయింది. పంటలు ఎండటంతో తెలంగాణ తల్లి తల్లడిల్లుతున్నది. అన్నపూర్ణగా వెలుగొందిన రాష్ట్రం కాస్తా.. రైతన్న కన్నీటితో ఆకలితో అల్లాడే దుస్థితికి చేరింది. కేసీఆర్‌కు పేరు రావొద్దని, రైతులు కేసీఆర్‌ను మర్చిపోవాలని, కేసీఆర్ పేరును చెరిపేసే కుట్రలో భాగంగా ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం శీతకన్నేసింది. నీరు ఇవ్వలేమంటూ స్వయంగా వ్యవసాయ కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి వ్యాఖ్యానించడం రైతు వ్యతిరేక వైఖరికి నిదర్శనం. పాలకులు కాళేశ్వరం ప్రాజెక్టులో నీళ్ల నింపకుండా గాలికొదిలేశారు. గోదావరి జలాలను ఒడిసిపట్టకుండా విడిచిపెట్టారు. ఇది ముమ్మాటికీ చారిత్రక తప్పిదం. బహుళార్థ సాధక కాళేశ్వరం ప్రాజెక్టును ఒక విఫల ప్రయోగంగా చిత్రీకరించి, కేసీఆర్‌ను బద్నాం చేయాలనే దురుద్దేశంతో కాంగ్రెస్ ఇలాంటి కుట్రలకు పదునుపెట్టింది. అందులో భాగంగానే నీరు నిల్వ చేయడం లేదు. పిల్లర్లకు మరమ్మతులు చేయించకుండా తాత్సారం చేస్తున్నది. పంటలకు నీరందకుండా చేసి, రైతుల ఆత్మహత్యలకు కారణమవుతున్నది. కాంగ్రెస్ ప్రభుత్వం మొదటినుంచి సమస్యను అన్నదాతల కోణంలో చూడటం లేదు, పరిష్కరించడం లేదు. ముఖ్యంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ విషయంలో ఉద్దేశపూర్వకంగానే కేసీఆర్‌ను టార్గెట్ చేస్తూ రాజకీయం చేస్తున్నారు. గోదావరి జలాలు ఎగువ ప్రాంతానికి రావన్న మాటలకు చెక్ పెడుతూ కాళేశ్వరం ప్రాజెక్టును కేసీఆర్ కట్టించారు. ఏకంగా ఒక నదిని ఎత్తిపోసే భగీరథ ప్రయత్నం చేశారు. రికార్డు స్థాయిలో నాలుగేండ్లలోనే ప్రాజెక్టును పూర్తిచేసి కండ్లముందు సాక్షాత్కరింపజేశారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు ఏ ప్రాజెక్టు కట్టినా నాన్చుడు ధోరణితో కమీషన్ల కోసం అంచనాలు పెంచుకుంటూపోయేవి. ఈ క్రమంలోనే రికార్డు సమయంలో కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తిచేసిన కేసీఆర్.. ముఖ్యమంత్రి హోదాలో అసెంబ్లీలో సుదీర్ఘ వివరణ ఇచ్చారు. ఆ సందర్భంలో తెలంగాణ సోయి లేని కాంగ్రెస్ నేతలు చెప్పిన 'మేము ప్రిపేర్ అయ్యి రాలేదు' అన్న మాటలను ప్రజానీకం ఇంకా మర్చిపోలేదు. 'నాగార్జునసాగర్ కట్టిన నాడు రూ.90 కోట్లు వ్యయం అయ్యింది. ఇప్పుడు అలాంటి ప్రాజెక్టు రూ.9 లక్షల కోట్లు పెట్టినా కట్టలేం. అలాగే కాళేశ్వరం ప్రాజెక్టును మొదలుపెట్టి, నేను పూర్తి చేయలేకపోతే చరిత్ర నన్ను క్షమిస్తుందా?' అని గతంలో ముఖ్యమంత్రిగా కేసీఆర్ వ్యాఖ్యానించారు. సాగునీటి ప్రాజెక్టుల పట్ల, రైతాంగం పట్ల ఆయనకున్న చిత్తశుద్ధికి ఇది తార్కాణం. స్వయంగా రైతు అయిన కేసీఆర్ అన్నదాతల కష్టాలను దృష్టిలో ఉంచుకొని తెలంగాణను ధాన్యాగారంగా మార్చి, రాష్ట్రాన్ని అగ్రగామిగా తీర్చిదిద్దేందుకు అహర్నిశలు కృషి చేశారు. అప్పు చేసి కాళేశ్వరం ప్రాజెక్టు కట్టారంటూ ఆరోపణలు చేస్తున్న నాయకులు.. దాని ఫలాలు చూడకుండా అసంబద్ధంగా మాట్లాడుతున్నారు. వ్యవసాయం అభివృద్ధి చెంది రైతులు పుట్లకు పుట్లు వడ్లు పండిస్తే ఆర్థిక వృద్ధి జరగకుండా ఉంటుందా? రాష్ట్రంలో రెవెన్యూ జనరేట్ అయ్యి ప్రభుత్వానికి ఆదాయం రాకుండా ఉంటుందా? ఈ విషయాన్ని కుహనా మేధావులు గుర్తించకపోవడం శోచనీయం. దూరదృష్టితో రాష్ట్ర ప్రజానీకానికి మంచి చేయాలనే గొప్ప సంకల్పంతో కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మిస్తే, ఆయన మార్క్ కనబడకుండా చేయాలనే దురుద్దేశంతో ఆరోపణలు చేయడం సహేతుకం కాదు. రైతుల మదిలో కేసీఆర్ చిరస్థాయిగా నిలిచిపోతారనే అక్కసుతో విఫల ప్రాజెక్టుగా చిత్రీకరించాలని చూస్తున్న తీరును చరిత్ర క్షమిస్తుందా? రైతన్నలు క్షమిస్తారా? గత వానకాలంలో చరిత్రలోనే ఎప్పుడూ లేనంతగా వరద వచ్చినా మేడిగడ్డ ప్రాజెక్టు తట్టుకొని నిలబడింది. మొన్నటివరకు రాజకీయ లబ్ధి కోసం కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోయింది, మేడిగడ్డ పిల్లరు కుంగిపోయిందని అసంబద్ధ ఆరోపణలు చేసిన నేతలు ఏం సమాధానం చెప్పాలి? దేశవ్యాప్తంగా చూసుకున్నా, ప్రపంచవ్యాప్తంగా చూసుకున్నా ఏ ప్రాజెక్టుకైనా నిర్వహణ అనేది అనివార్యం. నాగార్జునసాగర్ అయినా, శ్రీశైలం అయినా చిన్నచిన్న రిపేర్లు వస్తూనే ఉంటాయి. వాటిని ఎప్పటికప్పుడు పూర్తి చేసుకుంటూ నీరు నిల్వ ఉంచడం పరిపాటి. అలాగే కాళేశ్వరం ప్రాజెక్టుకు వచ్చిన చిన్న ఇబ్బందిని అధిగమించి మరమ్మతులు చేయించి, నీరు నిల్వ ఉంచి అన్నదాతలకు అందించాలి. అంతే తప్ప కేసీఆర్‌పై కోపంతో రైతులను బలి చేయాలనుకోవడం సరికాదు. కాళేశ్వరం ప్రాజెక్టును గతంలో కేంద్రప్రభుత్వ పెద్దలు వచ్చి సందర్శించారు. కాళేశ్వరం ఒక అద్భుతమని కొనియాడారు. మరి అదే ప్రాజెక్టుకు సంబంధించి ఇప్పుడు కేసీఆర్‌కు నోటీసులివ్వడం వెనుక ఎవరి హస్తం ఉంది? అటు బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్‌కు కూడా నోటీసులివ్వడం దేనికి సంకేతం? ఈ నోటీసుల వెనుక ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు బీజేపీకి చెందిన కొందరు నాయకులు ఉన్నారని, కుమ్మక్కు రాజకీయంలో భాగంగానే ఈ నోటీసుల పర్వం రక్తికట్టించేలా చేస్తున్నారనేది బహిరంగ రహస్యం. కేసీఆర్‌ను ఎదుర్కోవాలంటే రాజకీయంగా ఎన్నయినా చేసుకోవచ్చు.

# ప్రమాదంలో గాయపడ్డ వారికి, అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందిన వారికి సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ

తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ శ్రీరామనేని.

పవన్ కుమార్ ద్వారా చెక్కులు అందుకున్న బాధితులు.....

తమ దుస్థితి పట్ల వెంటనే స్పందించిన ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారికి,

మంత్రి నారా లోకేష్ గారికి, చెక్కులు రావడంలో

చొరవ చూపిన పవన్ కుమార్ గారికి కృతజ్ఞతలు తెలిపిన బాధితులు....



వరదయ్యపాలెం (**కదిలించే వార్త) మే 26:** వరదయ్యపాలెం మండలానికి చెందిన మధనంబేడు విక్రమ్, చెల్లమ్మ, దీన దయాల్, మరియు బుచ్చినాయుడు కండ్రిగ మండలానికి చెందిన గురునాథం లకు డాక్టర్ పవన్ కుమార్ ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ పవన్ కుమార్ మాట్లాడుతూ ప్రమాదంలో గాయపడి చికిత్స కోసం ఆర్థిక ఇబ్బందులు పడుతున్న వీరి సమాచారాన్ని మంత్రి నారా లోకేష్ గారికి సమాచారం అందించామని వెంటనే స్పందించిన నారా లోకేష్ గారు సీఎమ్ఓ కార్యాలయానికి సమాచారం ఇచ్చి బాధితులకు సీఎం సహాయనిధి మంజూరు చేయించినందుకు మా ప్రియతమ నాయకుడు నారా లోకేష్ గారికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామని... అదేవిధంగా కూటమి ప్రభుత్వం ఎప్పుడు ముందుగా ప్రజలు ఆరోగ్యంగా సుభిక్షంగా ఉండాలని కోరుకుంటుందని దురదృష్టవశాత్తు ప్రమాదానికి గురైన వారికి,అనారోగ్యం బారిన పడ్డవారికి ప్రభుత్వం కచ్చితంగా ఆదుకుంటుందని మా ప్రియతమ నాయకుడు గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి సంకల్పం కూడా అదేనని... సీఎం గారు ప్రజలకు చేసిన వాగ్దానం :- మీకు కష్టం ఎదురైనప్పుడు మీ కుటుంబాన్ని పెద్ద కొడుకుగా ఆదుకుంటానని మాటిచ్చాను ఆ మాట ఇప్పుడు నిలబెట్టుకుంటున్నాను అనే సీఎం గారి సందేశాన్ని, సహాయాన్ని కార్యకర్తలుగా రాష్ట్ర ప్రజలకు ఇస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు వరదయ్యపాలెం మండల మాజీ అధ్యక్షులు చలపతి నాయుడు, మండల ప్రధాన కార్యదర్శి దశరథన్ పాల్గొన్నారు.

# పచ్చ పిచ్చి పీక్స్

## మాజీ సోషల్ వెల్ఫేర్ బోర్డు చైర్మన్ పులి సునీల్ కుమార్



కడప(**కదిలించే వార్త) మే 26:** మహానాడు పేరుతో కడప మొత్తం ఎటువంటి అనుమతులు లేకుండా ఫ్లెక్సీలతో నింపడమే కాకుండా మహనీయుల, పురాణ పురుషుల విగ్రహ కూడళ్ళను సైతం పసుపు పార్టీ తోరణాలతో, జండాలతో అలంకరించి పచ్చ పిచ్చి పిక్స్ ఎక్కిందని మాజీ సోషల్ వెల్ఫేర్ బోర్డు చైర్మన్ పులి సునీల్ కుమార్ మండిపడ్డారు. సోమవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కడప నగరంలో అన్ని కూడలలో పసుపు జెండాలతో భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ కూడలి, వై జంక్షన్ లోని మన దేశ జాతీయ చిహ్నం అయిన అశోక చక్ర కూడలిలో, జండాలతో నింపడంతో కడప ప్రజలు విస్తూ పోతున్నారు. రాజ్యాంగ నిర్మాతను, మన దేశ చిహ్నాన్ని అగౌరపరిచేలా తెలుగు దేశం నాయకులు వ్యవహరించడం దారుణం. ప్రజా సంఘాలు, జాతీయ వాదులు, అంబెద్కరిస్టులు ఏమై పోయారో అర్థం కావడం లేదు. ఇటువంటి ఘటనలని ముక్త ఖంఠంతో ఖండించాల్సిన అవసరం ఉందన్నారు


# మహా పండుగను విజయవంతం చేయండి



తొండూరు (**కదిలించే వార్త) మే 26:** కడప నగరంలో మొట్ట మొదటిసారిగా మహానాడు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో ప్రజలు టిడిపి నాయకులు తదితరులు పాల్గొని విజయవంతం చేయాలని టిడిపి శ్రేణులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా తొండూరు మండలంలో నిర్వహించిన సభలో శ్రేణులు మాట్లాడుతూ ఈనెల 27, 28, 29న కడపలో నిర్వహించే మహానాడు సన్నహాల్లో భాగంగా పులివెందులలో నియోజకవర్గం తొండూరు మండల హెడ్ క్వార్టర్ లో తొండూరు మండల టీడీపీ ఇంచార్జ్ శివ మోహన్ రెడ్డి, తొండూరు మండల టీడీపీ పరిశీలకుడు మారెడ్డి జయ భరత్ రెడ్డి ల ఆధ్వర్యంలో అన్ని గ్రామాల ముఖ్య నాయకులు,కార్యకర్తలతో ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు తో కలిసి సమావేశం నిర్వహించడం జరిగింది. మహానాడుకు అందరు హాజరయ్యి ఈ మహానాడు పండుగను జయప్రదం చేయాలని తొండూరు మండల టీడీపీ నాయకులను,కార్యకర్తలను కోరడమైనది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# పసుపు పండుగ మహానాడుకు మైనారిటీ సోదరులు తరలిరావాలి

## రాష్ట్ర హజ్ కమిటీ డైరెక్టర్ షేక్. మహబూబ్ భాషా



పులివెందుల అర్బన్:(**కదిలించే వార్త) మే 26:** ఈనెల కడపలో27,28,29, వ తేదీల్లో జరిగే మూడు రోజుల పసుపు పండగకు మైనారిటీలు సోదరులుతరలిరావాలని రాష్ట్ర హజ్ కమిటీ డైరెక్టర్ షేక్. మహబూబ్ భాషా పిలుపునిచ్చారు. లిఅన్న ఎన్టీఆర్ జయంతి సందర్భంగా జరుపుకునే పండుగ మహానాడు నాడు అన్న ఎన్టీఆర్ పేదలు, బడుగు బలహీన వర్గాల కోసం స్థాపించిన పార్టీ తెలుగుదేశం పార్టీ. అన్న ఎన్టీఆర్ పార్టీ స్థాపించిన 6 నెలలోనే అధికారంలోకి వచ్చిచరిత్ర సృష్టించారు. అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత అన్న ఎన్టీఆర్ కె దక్కుతుంది. అదే వరవడిని కొనసాగిస్తూ పార్టీని మరింత బలోపేతం చేస్తూ ,అభివృద్ధి, సంక్షేమం పరుగులు పెట్టించిన ఘనత మన లిముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు లిదక్కుతుంది, అభివృద్ధి అంటే గుర్తొచ్చేది బాబే. ఐటి మరియు అనేక పరిశ్రమలు స్థాపించిన విజన్ ఉన్న గొప్ప నాయకుడు, అమరావతి సృష్టికర్త చంద్రబాబు అలానే 2019 వైసీపీ పాలనను అంతం అందించటానికి సాగిస్తే పాదయాత్ర లేదంటే దండయాత్ర అని యువగలం పాదయాత్రతో చరిత్ర సృష్టించి తనను తాను నాయకుడిగా మలచుకోని పార్టీకి కార్యకర్తలకి అండగా ఉంటూ కార్యకర్తలే నా కుటుంబం అంటూ ముందుకు నడుస్తూన్న యువ నాయకుడులోకేష్ . దేశంలో ఏదైనా సెక్యులర్ పార్టీ ఉందంటే అది తెలుగుదేశం పార్టీ అని పార్టీ స్థాపించిన నుంచి మైనార్టీలు పార్టీకి అండగా ఉన్నారు, మరీ ముఖ్యంగా 2019-2024 జగన్ అరాచక పాలనలో మైనారిటీలు తెలుగుదేశం పార్టీకి అండగా ఉన్నారు 2024లో పార్టీ అధికారం రావడానికి మైనార్టీల కృషి ఎంతో ఉందిని ఇకముందు కూడా పార్టీకి అండగా ఉంటారుఅని మైనారిటీ సోదరులందరూ కలిసి పెద్ద ఎత్తున మహానాడుకు తరలిరావాలని ఈ పసుపు పండగా మహానాడును జయప్రదం చేద్దామని ఈ సందర్భంగా మహబూబ్ భాషా పిలుపునిచ్చారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన టిడిపి శ్రేణులు



పులివెందుల అర్బన్ (**కదిలించే వార్త) మే 26:** పులివెందుల పట్టణంలోని స్థానిక ఉర్దూ షాదీ ఖానాలో సోమవారం రాష్ట్ర హజ్ కమిటీ డైరెక్టర్ మహబూబ్ భాషా తమ్ముడు నాగిన్ భాషా కూతురు వివాహ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వివాహ వేడుకలకు షేక్ మహబూబ్ భాషా ప్రత్యేక ఆహ్వానం మేరకు పులివెందుల నియోజకవర్గ ఇంచార్జ్ బిటెక్ రవి ముఖ్య అతిథులుగా హాజరై నూతన వధూవరులను నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని వివాహ బంధం అది పవిత్రమైనదని దంపతులకు సూచిస్తూ ఆశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమంలో నల్లగారి. భాస్కర్ రెడ్డి,షేక్. ఖాసీం వల్లి, అజ్జుగుట్టు. రవి తేజ రెడ్డి, కాం బాల్లె గంగాధర్ రెడ్డి, షేక్. సమద్, సయ్యద్. ఉమర్ తదితరులు హాజరయ్యారు .

# ముఖ్యమంత్రి వైయస్సార్ కడప జిల్లా సమస్యల మీద దృష్టి పెట్టండి...

## కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు విజయ జ్యోతి



కడప (**కదిలించే వార్త) మే 26:** జిల్లా కాంగ్రెస్ కార్యాలయం ఇందిరా భవన్ లో జరిగిన మీడియా సమావేశంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎన్.డి. విజయజ్యోతి మాట్లాడుతూ, ఒక వైపు కడప జిల్లాలో మహా నాడు నిర్వహిస్తూ మరొక వైపు టిడిపి కడప జిల్లాకు అన్యాయం చేస్తోందని విజయజ్యోతి ధ్వజమెత్తారు. జిల్లాలో అనేక సమస్యలు పెండింగ్లో ఉన్నాయని ముఖ్యంగా బద్వేల్ నియోజకవర్గం: సగిలేరు ప్రాజెక్టు ద్వారా బద్వేల్ చెరువు కు నీరు చేరేలా ఏర్పాట్లు చేయాలి. సోమశిల లిఫ్ట్ ప్రాజెక్ట్ ద్వారా 1 టీఎంసీ నీరు బద్వేల్ చెరువు కు అందించాలి. బద్వేల్లో ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేయాలి. పోరుమామిళ్ల ప్రధాన రోడ్డు పెండింగ్లో ఉన్న పనులు పూర్తి చేయాలి. కలసపాడు రాచేరు అభివృద్ధి చేయాలి. టీ.సల్లగిరిగెలలో ఉన్న జిల్లా హరిజన డెవలప్మెంట్ కార్పొరేషన్ మిగులు భూములలో పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉపాధి కల్పించాలి. కాసిరెడ్డి నాయన జ్యోతిక్షేత్రం లో కట్టడాలు కూటమి ప్రభుత్వం కూల్చివేసిన స్థలంలో భక్తుల మనోభావాలు దెబ్బ తినకుండా త్వరగా పునర్నిర్మాణం చేయాలి. జమ్మలమడుగు నియోజకవర్గం: విభజన చట్టం ప్రకారం కడప జిల్లాలో సెయిల్ ఆధ్వర్యం లో ఏర్పాటు కావలసిన ఉక్కు కర్మాగారం ఏర్పాటు కాలేదు. స్టీల్ ప్లాంట్ పనులను తక్షణమే ప్రారంభించాలి. మైలవరం టెక్స్టైల్ పార్క్ ప్రారంభించాలి.జి.ఎన్.ఎస్.ఎస్. ఆర్ఆర్ పరిహారాన్ని విడుదల చేయాలి. పెద్దముడియం మండలంలోని రాజోలు ప్రాజెక్టును పూర్తి చేయాలి. పెద్దదుద్యాలలోపర్యావరణం నిబంధనలకు వ్యతిరేకంగా కొనసాగుతున్నజి.ఎం కెమికల్ ప్లాంట్ను తొలగించాలి. ముద్దనూరు మండలంలోని దేనేపల్లి, బడుగు వారి పల్లి, ఆరవేటి పల్లి, చిన్నదుద్యాల, పెద్ద దుద్యాల గ్రామాలకు గాలేరు నగరి సుజల స్రవంతి ద్వారా నీరు అందించాలన్నారు. కడప అసెంబ్లీ నియోజకవర్గం: కడప-రాజంపేట మధ్య ఐటీ కారిడార్ను అభివృద్ధి చేయాలి.కడప నుండి ముంబై, ఢిల్లీ, బెంగళూరు వరకు విమాన సర్వీసులు ఏర్పాటు చేయాలి. కడప విమానాశ్రయంలో నైట్ ల్యాండింగ్కు అనుమతి ఇవ్వాలి. కడప - రాజం పేట - కోడూరు - రేణిగుంట జాతీయ రహదారి పనులు మొదలు కాలేదు.వేగంగా పూర్తిచేయాలి. కేంద్ర ప్రభుత్వం కొప్పర్తి పారిశ్రామిక వాడకు రు 250 కోట్ల తో ఎంఎస్ఎం ఎస్ టెక్నాలజీ సెంటర్ ను మంజూరు చేయగా టిడిపి కూటమి ప్రభుత్వం దీనిని అమరావతికి తరలిస్తూ 24-9-2024 న జీవో జారీ చేసింది. ప్రజాగ్రహానికి భయపడి ఆ ప్రయత్నం తాత్కాలికంగా విరమించుకుంది. రాష్ట్ర ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వని కారణంగా కడప - రాయ చోటి - మదన పల్లి - బెంగుళూరు నూతన బ్రాడ్ గేజ్ రైలు మార్గం పనులు నిలిచిపోయాయి. కమలాపురం నియోజకవర్గం: కమలాపురంలో రైల్వే ఓవర్ బ్రిడ్జ్ పనులు వెంటనే ప్రారంభించాలి. రామచంద్రపురం-ఖాజీపేట కొత్తగా రహదారిని క్రిష్ణపట్నం పోర్టు బైపాస్ రోడుగా అభివృద్ధి చేయాలి. చెన్నూరు హజ్ సెంటర్ను ఏర్పాటు చేయాలి. కడప-అనంతపురం రహదారి నుండి కొప్పర్తి కారిడార్కు రోడ్డు కనెక్టివిటీ కల్పించాలి.మైదుకూరు నియోజకవర్గం: కేపీ ఉల్లిపాయల కొనుగోలు కేంద్రాన్ని శాశ్వతంగా ఏర్పాటు చేయాలి.రాజోలు డ్యామ్ పనులను వెంటనే ప్రారంభించాలి. కూరగాయలకు కోల్డ్ స్టోరేజీ ఏర్పాటు చేయాలి. తెలుగుగంగ ఉప కాలువలు పనులు ప్రారంభించాలి. మైదుకూరు టౌన్లో ఆటోస్టాండ్, కూరగాయల మార్కెట్ స్థలం ఏర్పాటు చేయాలి.దువ్వూరు, బి.మఠం, చాపాడు మండల కేంద్రంలో బస్టాండ్లు ఏర్పాటు చేయాలి.ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేయాలి, పాలిటెక్నిక్ మరియు డిగ్రీ కళాశాలకు శాశ్వత భవనాలు నిర్మించాలి. పులివెందుల నియోజకవర్గం: వేంపల్లి టౌన్ పరిధిలో రహదారి పనులు పూర్తిచేయాలి. వేంపల్లి - రాయచోటి రహదారి పనులను వేగవంతం చేయాలి. బలమైన గాలులతో ధ్వంసమైన అరటి తోటలకు హెక్టారుకు రూ.30,000 బదులు రూ.75,000 నష్టపరిహారం ఇవ్వాలి.(లింగాల, సింహాద్రిపురం, పులివెందుల, తొండూరు) నేషనల్ మెడికల్ కమీషన్ పులివెందుల మెడికల్ కళాశాల కు 50 ఎంబిబిఎస్ సీట్లు మంజూరు చేస్తే కూటమి ప్రభుత్వం వద్దని లేఖ వ్రాసింది.కళాశాల ప్రారంభం కాలేదు. ఈ విద్యాసంవత్సరం నుంచే పులివెందుల మెడికల్ కాలేజ్లో అడ్మిషన్లు ప్రారంభించాలి. ప్రొద్దుటూరు నియోజకవర్గం: ప్రొద్దుటూరు పట్టణంలో నిలిచిపోయిన పారిశుధ్యము, మంచినీటి కొళాయి పైపులు, పురపాలక సంఘ కూరగాయల మార్కెట్ తదితర పనులను పునరుద్ధరించి పట్టణ అభివృద్ధి చేయాలి. గతం లో జిల్లా నుండి ముఖ్య మంత్రి,ఉప ముఖ్య మంత్రి వుండేవారు.చంద్ర బాబు మంత్రి వర్గం లో జిల్లానుంచి కనీసం ఒక మంత్రి కూడా లేరు. టిడిపి కూటమి ప్రభుత్వం మూడు ధపాలుగా కొండవీటి చాంతాడు లా నామినేటెడ్ పదవులు ప్రకటించింది.అందులో కడప జిల్లానుంచి కనీసం ఒకరు కూడా లేరు. తక్షణమే జిల్లాకు మంత్రిని కేటాయిస్తూ, నామినేటెడ్, కార్పొరేషన్ పదవులలో జిల్లాకు ప్రధాని ఇవ్వాలని డిమాండ్ చేశారు మహానాడుకు అంగన్వాడి, డ్వాక్రా మహిళలను తరలిస్తున్నట్టు, బ్రాందీ షాపు యజమాని దగ్గర నుండి డబ్బులు వసూలు చేస్తున్నట్టు వార్తలు వస్తున్నాయని చెప్పారు. అంతేకాకుండా, కడప జిల్లా అభివృద్ధికి సంబంధించి అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో పెండింగ్లో ఉన్న పనులను ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా సమీక్షించి, మహానాడు లో పైన పేర్కొన్న అన్యాయాలలో కనీసం కొన్నింటినైనా పరిష్కరించాలని విజయజ్యోతి కూటమి ప్రభుత్వానికి సూచించారు. విలేకరుల సమావేశంలో డిసిసి ఉపాధ్యక్షులు సిరాజుద్దీన్, కదిరి ప్రసాద్ గౌడ్, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు మామిళ్ళ బాబు, క్రిస్టియన్ మైనార్టీ జిల్లా చైర్మన్ సంజయ్ కాంత, మైనార్టీ జిల్లా ఉపాధ్యక్షులు నీలం, ఓ బి సి జిల్లా చైర్మన్ చిన్న కుల్లాయప్ప, జిల్లా మైనార్టీ అధ్యక్షులు రహమతుల్లా ఖాన్ నగర మైనార్టీ అధ్యక్షులు ముబారక్ కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు విజయ్ కుమార్, సుశీల్ కుమార్, పాలగిరి శివ, హరిప్రసాద్ పాల్గొన్నారు.

# ఆశాల హామీలకు జీవోలు ఇవ్వండి.

## పెండింగ్లో ఉన్న లెప్రసీ అలవెన్స్ ఇవ్వండి. కడప కలెక్టర్ ఆఫీసుధర్నాలో రాష్ట్ర అధ్యక్షురాలు పి సుభాషిణి డిమాండ్ .




కడప(**కదిలించే వార్త) మే 26:**రాష్ట్ర ప్రభుత్వం ఆశాలకు ప్రకటించిన వాటికి జీవోలు తక్షణం జారీ చేయాలని, పెండింగ్లో ఉన్న లెప్రసీ అలవెన్స్ తక్షణం ఇవ్వాలని ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు పి. సుభాషిణి తెలిపారు. సోమవారం స్థానిక కడప జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ కడప జిల్లా సమితి ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాన్ని జిల్లా అధ్యక్షురాలు యు మరియమ్మ అధ్యక్షతన నిర్వహించటం జరిగినది.ధర్నా నుద్దేశించి పి సుభాషిణి మాట్లాడుతూ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు సందర్భంగా మహిళా దినోత్సవం రోజున ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు ఆశా కార్యకర్తలకు గ్రాడ్యుటీ లక్ష 50 వేల రూపాయలు, రిటైర్మెంట్ వయసు 62 సంవత్సరములకు పెంపు, 180 రోజులు చొప్పున రెండు కాన్పులకు వేతనంతో కూడిన మెటర్నటీ సెలవులు ఇస్తున్నట్లు ప్రకటించారు. తప్ప ఇంతవరకు జీవోలు జారీ చేయలేదని తెలిపారు. జీవోలు జారీ చేయకపోవడంతో ఏప్రిల్, మే మాసాలలో చాలామంది ఆశా కార్యకర్తలను రిటైర్మెంట్ చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వం ప్రకటించిన బెనిఫిట్స్ కూడా ఆశాలకు అందక పోవడం బాధాకరమన్నారు. కేఐటియుసి జిల్లా అధ్యక్షులు గుంటి. వేణుగోపాల్ మాట్లాడుతూ పెరిగిన నిత్యవసర ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచకపోవడం దుర్మార్గమన్నారు. ఎన్నికల సందర్భంగా కూటమి నేతలు ఆశాలకు వేతనాలు పెంచుతామని, ఉద్యోగ భద్రత కల్పిస్తామని ఇచ్చిన హామీని తక్షణం నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఏఐటియుసి డిప్యూటీ జనరల్ సెక్రటరీ కే.సి.బాదుల్లా మాట్లాడుతూ కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ నడ్డా రాజ్యసభలో వేతనాలు పెంచుతామని ఉద్యోగ భద్రత ఇస్తామని ప్రకటించి ఇంతవరకు జీవో జారీ చేయకపోవడం ఆశా కార్యకర్తల పట్ల కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి స్పష్టంగా కనపడుతుందని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని అన్నారు. జిల్లా అధ్యక్షురాలు యు. మరియమ్మ మాట్లాడుతూ గడచిన ఐదు సంవత్సరాల నుండి లెప్రసీ మొత్తం పెండింగ్లో ఉన్నదని గత మాసంలో లెప్రసీ మొత్తం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ వారికి ప్రభుత్వం విడుదల చేసినప్పటికీ దానిని ఆశాలకు ఇవ్వకుండా తిరిగి ప్రభుత్వానికి వెనక్కి పంపామని అధికారులు చెప్పడం చాలా దుర్మార్గం అన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి కే కల్పనా మాట్లాడుతూ కరోనాకాలంలో కరోనా అలవెన్స్ కూడా ఇవ్వలేదని తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఆశా కార్యకర్తలకు రేషన్ కార్డులు,సంక్షేమ పథకాలు ఇవ్వాలని, సెలవులు లేకపోవడంతో ఆశాలు చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారని ఆదివారాలు, ప్రభుత్వ సెలవులతో పాటు ఆశాడే మినహాయించి మిగిలిన మంగళవారాలన్నీ సెలవు దినాలుగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన హామీలకు జీవోలు ఇవ్వాలని లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ ధర్నా కార్యక్రమంలో జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రెటరీ బి శాంతమ్మ, కోశాధికారి సి. అమ్ములు, ఉపాధ్యక్షులు అనసూయ, శోభారాణి, సరళ, పద్మావతి, దేవి, దోరతి, నాగలక్ష్మి, రేణుక, సరస్వతి, మోరగుడి కుమారి, సారిక తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు గారు మహానాడు దేనికి ఇంత ఆర్భాటందేనికి

## డాక్టర్ నర్ రెడ్డి తులసిరెడ్డి



వేంపల్లి. (**కదిలించే వార్త) మే 26:** చంద్ర బాబు గారూ! మహానాడు దేనికి ఇంత ఆర్భాటం, అట్టహాసం,దుబారా అవసరమాఅని డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి ఆరోపించారు ఈ నెల 27,28,29 తేదీలలో కడప లో తెలుగు దేశం పార్టీ అట్టహాసంగా,ఆర్భాటంగా మహానాడును నిర్వహించడం అనవసరమని రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ తులసి రెడ్డి అన్నారు. సోమవారం వేంపల్లి లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ టిడిపి నాయకులు మహానాడు కోసం అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ డబ్బును విచ్చలవిడిగా ఖర్చు చేస్తూ దుబారా చేస్తున్నారని విచారం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి టిడిపి నాయకులకు 13 ప్రశ్నలు సంధించారు. మహానాడు దేనికి?ఆర్భాటం దేనికి? 1.రాష్ట్రాన్ని ఈ 11 నెలల కాలంలో అప్పుల కుప్ప చేసినందుకా? 2024-25 లో లక్ష కోట్ల రూపాయల ,2025-26లో లక్షా యాభై వేల కోట్ల రూపాయల అప్పు చేసినందుకు, చేస్తున్నందుకా? 2.విద్యుత్ సర్దుబాటు చార్జీల పేరుతో రు 15,480 కోట్ల రూపాయల అదనపు భారం మోపి వీర బాదుడు బాదినందుకా? 3.మండలానికి 4 మద్యం షాపులు, నలభై బెల్టు షాపులు పెట్టి రాష్ట్రాన్ని మద్యాంధ్ర ప్రదేశ్ చేసినందుకా? 4.పాఠశాలల్లో కూడా డ్రగ్స్, గంజాయి ప్రవేశించాయి.రాష్ట్రాన్ని డ్రగ్గాంధ్ర ప్రదేశ్,గంజాయి ఆంధ్ర ప్రదేశ్ గా చేసినందుకా? 5.నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి ఇవ్వకుండా నిరుద్యోగ యువతను నమ్మించి మోసగించినందుకా? 6.తల్లికి వందనం అమలు చేయకుండా తల్లులను,పిల్లలను నమ్మించి మోసగించినందులకా? 7.అన్నదాత సుఖీ భవ పథకాన్ని అమలు చేయకుండా రైతులను నమ్మించి మోసగించినందుకా? 8.ఆడబిడ్డ నిధి పథకాన్ని అమలు చేయకుండా ఆడబిడ్డలను నమ్మించి మోసగించినందుకా? 9.ఉచిత బస్సు ప్రయాణం హామీని అమలు చేయకుండా మహిళలను నమ్మించి మోసగించినందుకా? 10.బీసీ, ఎస్సీ, ఎస్టీ, ముస్లిం మైనారిటీలకు,50 ఏళ్లకే పెన్షన్ హామీని అమలు చేయకుండా ఆ వర్గాలవారిని నమ్మించి మోసగించినందుకా? 11.వక్ఫ్ సవరణ బిల్లుకు మద్దతిచ్చి ముస్లిం మైనారిటీలకు మోసం చేసినందుకా? 12.పాఠశాల విద్యలో తెలుగు మాధ్యమాన్ని రద్దు చేసి ఆంధ్ర ప్రదేశ్ ను ఆంగ్ల ప్రదేశ్ గా మార్చినందుకా? 13.వైద్య విద్యను ప్రైవేట్ పరం చేసి పేదలకు,ప్రతిభా వంతులకు వైద్య విద్యను దూరం చేసినందుకా? పై ప్రశ్నలకు సమాధానం చెప్పాలని చంద్ర బాబును,టిడిపి నాయకులను తులసి రెడ్డి నిగ్గదీశారు.

# ఆధార్ కేంద్రాలు లేక అవస్థలు పడుతున్న ప్రజలు



వేంపల్లె (**కదిలించే వార్త) మే 26:**గ్రామ సచివాలయాల్లో ఆధార్ కేంద్రాలు లేక ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని వార్డు మెంబరు ముత్యాల ఆంజనేయులు పేర్కొన్నారు. సోమవారం వేంపల్లెలోని 7వ గ్రామ సచివాలయలాన్ని 17వ వార్డు మెంబరు ముత్యాల ఆంజనేయులు సందర్శించారు. అలాగే ఆధార్ కార్డు కేంద్రంపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆధార్ కేంద్రాలను గ్రామ సచివాలయాల్లో ఏర్పాటు చేస్తామని చెప్పినప్పటికీ ఇక్కడి అధికారులు నిర్లక్ష్యం కారణంగా గ్రామ సచివాలయాల్లో ఆధార్ కేంద్రాలు ఏర్పాటు కాలేదని తెలిపారు. ఆధార్ కేంద్రాలు లేక పోవడంతో ప్రజలు గ్రామ సచివాలయాల వద్దకు వెళ్లి ప్రదక్షిణలు చేస్తున్నారని తెలిపారు. గత కొన్ని రోజులుగా 7వ గ్రామ సచివాలయంలో ఆధార్ కేంద్రం పని చేయలేదని నోటీసు బోర్డును కంప్యూటర్ కు జోడించడం శోచనీయం అన్నారు. అధికారులు మాత్రం అదిగో ఇదిగో అంటూ ఆధార్ కేంద్రాలను ఏర్పాటు చేయడంలో పట్టీ పట్లనట్లు కాలయాపన చేస్తున్నారని చెప్పారు. వేంపల్లెలో ఒక ప్రయివేటు సెంటర్ లో మాత్రమే ఆధార్ కేంద్రం ఉండడంతో ఆధార్ నిర్వాహకుడు చెప్పిన విధంగా ప్రజలు నడుచుకోవల్సిన పరిస్థితి నెలకొందని అన్నారు. అధికారులు గ్రామ సచివాలయాల్లో ఆధార్ కేంద్రాలు ఏర్పాటు చేయక పోవడంతో ప్రజలు డబ్బులు ఎక్కువగా ఖర్చు చేయడంతో పాటు సమయం కూడ వృధా చేసుకొంటున్నారని చెప్పారు. పనులు విడిచి పెట్టి ప్రయివేటు ఆధార్ కేంద్రం వద్ద ప్రజలు గుంపుల గుంపులుగా వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందని చెప్పారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామ సచివాలయాల్లో ఆధార్ కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజల ఇబ్బందులను తొలగించాలని కోరారు.

# యోగ చేద్దాం ఆరోగ్యాన్ని కాపాడుకుందాం

## ఎంపీడీవో కృష్ణమూర్తి



సింహాద్రిపురం(**కదిలించే వార్త) మే 26:**యోగ చేద్దాం ఆరోగ్యాన్ని కాపాడుకుందాం,ప్రతి ఒక్కరూ ఉదయాన్నే లేచి కాలకృత్యాలు తీర్చుకొని అర్థగంట పాటు యోగ చేస్తే ఎలాంటి జబ్బులు దరి చేరవని ఎంపీడీవో కృష్ణమూర్తి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 11వ అంతర్జాతీయ యోగాదినోత్సవాన్ని పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జూన్ 21న విశాఖ-భీమిలి బీచ్ రోడ్డువేదికగా లక్షమందితో యోగా నిర్వహిస్తున్నారని,ఈ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని తెలిపారు.ప్రతి ఇంటిని యోగమయం చేయాలనే ప్రధానమంత్రి పిలుపు మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆయన తెలిపారు.

# ఘనంగా ఎరుకల నాంచారమ్మ
# ఆలయ వార్షికోత్సవ వేడుకలు..





తొండూరు,(**కదిలించే వార్త) మే 26:**తొండూరు మండలం ఇనగలూరు గ్రామంలోని నాంచారమ్మ ఆలయ 12 వ వార్షికోత్సవ వేడుకలు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం నాడు ఘనంగా జరిగాయి. ఆలయంలో అమ్మవారిని ప్రత్యేకంగా ఆలకరించి పూజలు నిర్వహించారు. భక్తుల పాలిట కొంగు బంగారంగా అమ్మవారు నిలిచారు అని గ్రామస్థులు పేర్కొన్నారు. ఈ వేడుకలలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. చిన్నారులతో ఏర్పాటు చేసిన కోలాటం ఆకట్టుకున్నది.

# చంద్రబాబు పాలన అద్భుతమైన పరిపాలన

### 29వ తేదీ జరిగే బహిరంగ సభకు లక్షలాది మంది ప్రజలు తరలివస్తున్నారు

### ప్రభుత్వ చీఫ్ విప్ ,జీవి ఆంజనేయులు



పులివెందుల అర్బన్ (**కదిలించే వార్త) మే 26:** కడపలో నేటి నుండి మూడు రోజులు జరిగే పసుపు పండగ ను విజయవంతం చేయాలని, చంద్రబాబు నాయుడు పాలన అద్భుతమైన పాలన అని, ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, ఎమ్మెల్యే జగదీశ్వరి , పల్లా శ్రీనివాసరావులు అన్నారు. సోమవారం ఆయన పులివెందుల టిడిపి కార్యాలయంలో నియోజకవర్గ ఇన్చార్జ్ బీటెక్ రవి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 29వ తేదీన జరిగే బహిరంగ సభకు లక్షలాది మంది ప్రజలు వస్తున్నారన్నారు. పులివెందుల నియోజకవర్గం నుండి 15వేలపైన జనాలు మహానాడు కార్యక్రమానికి పులివెందుల నియోజకవర్గ ఇన్చార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి) ఆధ్వర్యంలో తరలివస్తున్నారన్నారు. ఎంతోమంది నిరుపేదలను చదివించిన ఘనత నరా లోకేష్ ది అన్నారు. తెలుగుదేశం పార్టీలో హత్యలకు గురి చదివించుకునేందుకు స్తోమత లేక ఉన్నవారికి ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా ఎంతో మందిని చదివించడం జరిగిందన్నారు. గతంలో దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి హాయంలో పెండింగ్లో ఉన్న పనులను పూర్తి చేసిన ఘనత చంద్రబాబు నాయుడుది అన్నారు. ఈరోజు ప్రతి ఎకరాకు రైతులకు నీరు అందుతుంది అంటే అది చంద్రబాబు నాయుడు ఘనత అన్నారు. నారా లోకేష్ నిర్వహించిన యుగళం పాదయాత్రతో ప్రభుత్వ అధికారంలోకి వచ్చిందన్నారు. గ్రామాలలో ప్రజలు ఎంతో ఉత్సాహంగా ఉన్నారన్నారు. మహానాడుకు తరలి వెళ్లేందుకు గ్రామాలలో ప్రజలు ఉత్సాహంగా ఉన్నారన్నారు. బీటెక్ రవి ఆధ్వర్యంలో 20,000 మందికిభోజన సౌకర్యం కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. నారా లోకేష్ కు వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఇవ్వాలని టిడిపి శ్రేణులు కోరుకుంటున్నాయని, 29వ తేదీ జరిగే బహిరంగ సభలో చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి నారా లోకేష్ ను వర్కింగ్ ప్రెసిడెంట్ ను చేయడం ఖాయమన్నారు.

# దాడి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు

### బాధితురాలు వెంకటలక్ష్మి





కడప (**కదిలించే వార్త) మే 26:** 40 లక్షల రూపాయలు డబ్బు తీసుకున్నారన్న అభియోగంతో వెంకట లక్ష్మమ్మ ను మా అమ్మ రామ లక్ష్మమ్మ ఇరువురులను వరప్రసాద్ రెడ్డి అనే వ్యక్తి తన అనుచరులతో వచ్చి కారులో తీసుకుపోయి అనేక రకాలుగా చిత్ర హింసలకు గురి చేశారని బాధితురాలు వెంకటలక్ష్మి తెలిపారు. సోమవారం ఎర్రముక్కపల్లిలోని ఎరుకల హక్కుల పోరాట సమితి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏఐవైహెచ్పిఎస్ జిల్లా అధ్యక్షులు పెనుగొండ పుల్లయ్య, రాష్ట్ర కన్వీనర్ ద్రాక్షం శ్రీనివాసులు మాట్లాడుతూ వెంకటలక్ష్మి పై అరాచకాలకు పాలు పడిన వారిని వెంటనే కఠినంగా శిక్షించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. మహిళలని చూడకుండా విచక్షణారహితంగా కొట్టడమే కాకుండా అన్ని విధాల హింసించి గాయాల పాలు చేసిన వారిని కఠినంగా శిక్షించాలన్నారు. ఈ విషయంపై జిల్లా ఎస్పిని కలవడం జరిగిందన్నారు. డబ్బులు ఇవ్వకుండా ఇచ్చినట్లు సృష్టించి బలవంతంగా ప్రామిస్ నోట్లపై సంతకాలు పెట్టుకోవడమే కాకుండా వారి ఇంటిలో బీరువాలో ఉన్న డబ్బును బాండ్లను దౌర్జన్యంగా తీసుకెళ్లారన్నారు. మహిళలని చూడకుండా ఇంత దారుణంగా చిత్రహింసలు గురి చేసిన వరప్రసాద్ రెడ్డి, ప్రసాదు, నాగార్జున వారి అనుచరుల వారిపై అధికారులు వెంటనే చర్యలు తీసుకొని మహిళలకు రక్షణ కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి టి. రామాంజనేయులు, నగర అధ్యక్షులు ఎస్. వెంకటసుబ్బయ్య, లీగల్ అడ్వైజర్ రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో కక్షసాధింపు రాజకీయాలు

### మాజీ మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి అరెస్ట్ దారుణం

### అక్రమ కేసులకు భయపడం.. న్యాయ పోరాటం చేస్తాం

### వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి



అనంతపురం, (**కదిలించే వార్త) మే 26:**రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కక్షసాధింపు రాజకీయాలు ఎక్కువయ్యాయని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. మాజీ మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి అరెస్ట్‌పై ఆయన స్పందించారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేక చంద్రబాబు డైవర్షన్ పాలిటిక్స్‌కు తెర లేపుతున్నారని, అందులో భాగంగానే మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిని అరెస్టు చేశారన్నారు. అధికారం ఉందని అక్రమ కేసులు పెడుతూ పాలనను గాలికొదిలేశారని మండిపడ్డారు. రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగాన్ని పట్టించుకోకుండా, యథేచ్ఛగా రెడ్‌బుక్ రాజ్యాంగం అమలు చేస్తున్నారన్నారు. మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులు, రిటైర్డ్ అధికారులందరినీ అరెస్ట్ చేస్తున్నారు. అక్రమ కేసులకు ఎవరూ భయపడేది లేదని, రాబోయే రోజుల్లో తగిన మూల్యం చెల్లించుకోవాల్సిన పరిస్థితి ఉంటుందన్నారు. అక్రమ అరెస్టులు, కేసులపై న్యాయ పోరాటం చేస్తామని స్పష్టం చేశారు.

## జెసి ప్రభాకర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా

# రక్తదాన శిబిరం కార్యక్రమాలు





తాడిపత్రి,(**కదిలించే వార్త) మే 26:** తాడిపత్రి మున్సిపాలిటీ చైర్మన్ మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదానశిబిరంలో రక్తదానం చేసిన ఎమ్మెల్యేజెసి అష్మిత్ రెడ్డి, సతీమణి జెసి నిఖిలా రెడ్డి, జెసి ప్రభాకర్ రెడ్డి, సతీమణి జెసి ఉమ పాల్గొన్నారు.

# వైసీపీ నేతలు ఉనికిని కాపాడుకోవడం కోసం వెంపర్లాడుతున్నారు...

### - ప్రభుత్వం వద్ద అలవెన్సులు తీసుకుంటున్న గిరిజమ్మకు ప్రభుత్వాన్ని గౌరవించడం తెలియదా?

### - క్యాబినెట్ నిర్ణయాలను అమలు చేయాలని జెడ్పీ సీఈఓకు ఇంగిత జ్ఞానం లేదా?

### - గోరంట్ల మాధవ్ కు చట్టం, ప్రజాస్వామ్యంపై అవగాహన ఉందా?

### - ప్రభుత్వ కార్యాలయాల్లో జగన్ ఫోటో ఉంటే రోడ్డుమీద పడేస్తాం..

### - మా పార్టీ మా కష్టాన్ని గుర్తించి టిక్కెట్లు ఇచ్చింది తప్ప, జాక్ పాట్ సీట్లు కాదు...




అనంతపురం,(**కదిలించే వార్త) మే 26:** 2024 ఎన్నికల్లో రాజకీయంగా సమాధి చేయబడిన వైసీపీ నేతలు నేడు వాళ్ల ఉనికిని కాపాడుకునేందుకు చిన్న చిన్న విషయాలను పెద్దవి చేసి, తమ నాయకుడు జగన్మోహన్ రెడ్డి వద్ద మెప్పు పొందాలని ప్రయత్నాలు చేస్తున్నారని మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు ఎం.ఎస్.రాజు అన్నారు. వైసీపీ నేతలు అబద్ధాన్ని నిజం అని పదే పదే ప్రజల్లో ప్రచారం చేయడానికి తమ నాయకుడు జగన్ మాదిరి అలవాటు పడ్డారని, కానీ ప్రజలు అందరికంటే తెలివైన వారు అనే విషయాన్ని వైసీపీ నేతలు గుర్తు పెట్టుకోవాలని సూచించారు. అనంతపురంలోని తమ నివాసంలో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎం.ఎస్.రాజు మాట్లాడుతూ....జిల్లా పరిషత్ సమావేశం రోజున చైర్ పర్సన్ కార్యాలయం వద్దకు నేను, ఎమ్మెల్యేలం వెళ్లాం. గతంలో నేను, ఎమ్మెల్యే దగ్గుబాటి, మంత్రి సవిత చైర్ పర్సన్ కు గతంలో జరిగిన జెడ్పీ సమావేశం సమయంలో చంద్రబాబు ఫోటో పెట్టాలని కోరితే ఆమె సరే అన్నారు. మేం సీఎం ఫోటోను కూడా ఆమెకు ఇచ్చి వచ్చాం. ఇటీవల జరిగిన జెడ్పీ సమావేశానికి నేను చైర్ పర్సన్ ఛాంబర్ వద్దకు వెళ్లి చూస్తే అక్కడ స్టోర్ రూమ్ ప్రక్కన, జగన్మోహన్ రెడ్డి ఫోటో ప్రాధాన్యత గల ప్రదేశంలో కనిపించి ప్రభుత్వంపై అమర్యాదపూర్వకంగా వ్యవహరించిన అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశాను. ఆ సమయంలో మా ఎమ్మెల్యేలు దగ్గుబాటి వెంకట ప్రసాద్, అమిలినేని సురేంద్ర బాబు వచ్చి జెడ్పీ సీఈఓను గట్టిగా నిలదీసి, జగన్మోహన్ రెడ్డి ఫోటో తీయించి, ముఖ్యమంత్రి ఫోటో, మహాత్మా గాంధీ ఫోటోలు పెట్టించాము.

**జెడ్పీ చైర్ పర్సన్ గిరిజమ్మను మేం ఎక్కడా అవమానించలేదు కదా? :**

జెడ్పీ చైర్ పర్సన్ ను మేం ఎక్కడా నిందించలేదు, దూషించలేదు, ఆమెతో అమర్యాదగా ప్రవర్తించలేదు, కనీసం ఆమెను మేం అవమానించేలా ఏమీ చేయలేదు. ఆమెను ఉద్దేశించి కూడా మాట్లాడలేదు కదా? అధికారం మారి సంవత్సర కాలం పూర్తయ్యింది, సీఎం ఫోటో లేకపోవడంపై సీఈఓను నిలదీస్తే వైసీపీ కార్యకర్తలకు, నాయకులకు తప్పుగా అనిపిస్తుందా? జెడ్పీ చైర్ పర్సన్ కూర్చునే కార్యాలయం ప్రభుత్వ కార్యాలయం. ఆ ప్రభుత్వ కార్యాలయంలో సీఎం ఫోటో ఎందుకు లేదని నిలదీసినందుకు మమ్మల్ని రౌడీలు, గూండాలు అంటూ మాపై తప్పుడు కేసులు పెడతారా?

**మేం తప్పుచేశాం అనిపిస్తే ప్రశ్నించడానికి 4 రోజులు పట్టిందా రంగయ్య? :**

మాజీ ఎంపీ రంగయ్య, ఇతర వైసీపీ నేతలు తమకు రాజకీయ ఉనికి లేదని తెలుసుకుని, జగన్మోహన్ రెడ్డి వద్ద మార్కులు కొట్టేసేందుకు అనవసర రాద్ధాంతం చేస్తున్నారని స్పష్టం అవుతోంది. అనంతపురంజిల్లాలో వైసీపీ నేతల రాజకీయ భవిష్యత్తు ప్రశ్నార్ధకంగా మారడంతో వాళ్లు ఏం చేయాలో దిక్కుతోచక, నాలుగు రోజుల క్రితం జరిగిన ఈ ఘటనను పెంచి, పెద్దది చేసి ప్రజలను తప్పుదోవ పట్టించాలని ప్రయత్నాలు చేస్తున్నారు. అనంత వెంకట్రామిరెడ్డి, మాజీ ఎంపీ రంగయ్య, గోరంట్ల మాధవ్ వంటి తదితర వైసీపీ నేతలందర్నీ ప్రశ్నిస్తున్నాను....మేం నిజంగా తప్పు చేసి ఉంటే మీరు నిలదీయడానికి 4 రోజులు పట్టిందా?

**మాజీ ఎంపీ రంగయ్యకు పార్టీ కార్యాలయానికి, ప్రభుత్వ కార్యాలయానికి తేడా తెలియని వ్యక్తి :**

మేం జెడ్పీ చైర్ పర్సన్ వ్యక్తిగత గదిలోకి వెళ్లలేదు, ప్రక్కనే ఉన్న ఆమె అధికారిక నివాసానికి వెళ్లలేదు. ప్రభుత్వ కార్యాలయానికి మాత్రమే వెళ్లాం. మాజీ ఎంపీ రంగయ్యకు ప్రభుత్వ కార్యాలయానికి, పార్టీ నాయకులకు ఇచ్చే గదులకు మధ్య ఉన్న తేడా కూడా తెలియదు, ఇతను మా గురించి సుద్దపూస కబుర్లు చెప్పడం విడ్డూరంగా ఉంది. మీ వ్యక్తిగత గదుల్లో, మీ వ్యక్తిగత ప్రదేశాల్లో, మీ పార్టీ కార్యాలయాల్లో, మీ గుండెల్లో మీ తాతల ఫోటో, మీ ముత్తాతల ఫోటోలు పెట్టుకోండి...మాకు అభ్యంతరం లేదు. కావాలంటే జగన్ ఫోటో, జగన్ తాత రాజారెడ్డి ఫోటో కూడా పెట్టుకోండి మాకు దాని గురించి అవసరం లేదు. కానీ ప్రభుత్వ కార్యాలయంలో వారి ఫోటోలు పెట్టుకుంటాం అంటే మేం ఖచ్చితంగా గట్టిగా నిలదీస్తాం.

**జెడ్పీ సీఈఓకు క్యాబినెట్ నిర్ణయాలు అమలు చేయాలనే ఇంగితం లేదా? :**

**ప్రతినెల ప్రభుత్వం నుండి అలవెన్సులు, భత్యాలు తీసుకుంటున్న వ్యక్తికి సీఎం ఫోటో పెట్టుకోవాలన్న ఇంగిత జ్ఞానం ఉండదా?**

సీఎం, డిప్యూటీ సీఎం ఫోటోలు ప్రభుత్వ కార్యాలయాల్లో పెట్టాలని మొదటి క్యాబినెట్ సమావేశంలో తీర్మానం చేసి, ప్రభుత్వ కార్యాలయాలకు నోట్ పంపిస్తే అమలు చేయాల్సిన బాధ్యత జెడ్పీ సీఈఓకు ఉండదా? గిరిజమ్మను ఎక్కడా కులం పేరుతో కాని, వ్యక్తిగతంగా కాని, మేం ఎక్కడా ఆమెను ఉద్దేశించి మాట్లాడింది లేదు. కావాలంటే ఆ వీడియోను మేం జిల్లా ఎస్పీకి ఇస్తాం. కావాలంటే దానిని ల్యాబ్ కు ఇచ్చి చెక్ చేసుకోండి. గోరంట్ల మాధవ్ వీడియోను ఇచ్చిన ల్యాబ్ కు మాత్రం మేం పంపే వీడియో పంపవద్దు.

**మేం కష్టపడితే పార్టీ మాకు సీట్లు ఇచ్చిందనే విషయాన్ని రంగయ్య తెలుసుకోవాలి :**

రంగయ్య మా గురించి మాట్లాడుతూ కొత్తగా వచ్చాం అని అంటున్నాడు....అతనేమీ డాక్టర్ బాబుజాగజ్జీవన్ రామ్ మాదిరి 50ఏళ్లపాటు వరుసగా పార్లమెంటేరియన్ లా లేదు. మాకంటే 5ఏళ్ల ముందు చట్టసభలకు వెళ్లాడు. అతని కుటుంబం కూడా రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబం కాదు. నేను, దగ్గుబాటి వెంకట ప్రసాద్, అమిలినేని సురేంద్రబాబు, రాజకీయాల్లో కిందిస్థాయి నుండి కష్టపడి పార్టీ నుండి సీట్లు తెచ్చుకుని ప్రజాక్షేత్రంలో గెలిచాం. మీ పార్టీ నేతల మాదిరి జాక్ పాట్ లో మేం సీట్లు తెచ్చుకోలేదు. వైసీపీలో ఉన్న సీనియర్ లీడర్ అనంత వెంకట్రామిరెడ్డి అయినా కనీసం తనతో పాటు ఉన్న తన పార్టీ లీడర్లకు చెప్పాలి కదా? ఫోటో వివాదం అసలు సబ్జెక్టే కాదు...మనకు ఇందులో ప్రశ్నించడానికి ఏమీ లేదని చెప్పాలి కదా? గతంలో రంగయ్య ఉద్యోగిగా పనిచేస్తున్న సమయాల్లో తన అక్రమాలపై ప్రజలు ఎవరైనా గొడవ చేస్తే, తన కుల సంఘాన్ని మధ్యపెట్టి తనకు అనుకూలంగా ధర్నాలు, నిరసనలు చేయించుకున్న నీచ చరిత్ర మాకు తెలియదా?గత సంవత్సర కాలంగా ఎప్పుడైనా ప్రజల సమస్యలపై మీరు మాట్లాడారా? ఏ విషయంలోనైనా కలిసి వచ్చారా? లేదు....కానీ నేడు మహిళకు అన్యాయం జరిగిపోయింది, బోయ మహిళకు అన్యాయం జరిగిందని గగ్గోలు పెడుతున్నారు. దీని వెనుక ఉన్న అంతరార్థం ఏంటో చెప్పాలి.

గోరంట్ల మాధవ్ కు చట్టం అంటే అర్థం తెలుసా? :


గతంలో సీఐగా పనిచేసి, ఎంపీ అయిన గోరంట్ల మాధవ్ కు కనీసం చట్టం, ప్రజాస్వామ్యం పై అవగాహన లేదు. ఎందుకంటే అతను సీఐగా పనిచేయడం కంటే అవినీతిపరుల అడుగులకు మడుగులు ఒత్తడం మాత్రమే తెలుసు. పోలీసు కస్టడీలో ఉన్న వ్యక్తిపై దాడి చేసేందుకు పోలీసు కారు వెంబడి పరిగెత్తిన గోరంట్ల మాధవ్ కు అసలు బుద్ధి ఉందా? జెడ్పీ కార్యాలయంలో ఫోటో వివాదంపై అనంతపురం టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో నాపై ఫిర్యాదు చేసిన మాధవ్ కు అసలు చట్టం పై అవగాహన ఉందా? నీలాంటి వాళ్లు మాకు నీతులు చెబుతుంటే హాస్యాస్పదంగా ఉంది. ఇతనికి సబ్జెక్టు వీక్....పబ్లిసిటీ పీక్...

అబద్ధాన్ని నిజం అని నమ్మించడం వైసీపీ నేతలకు వెన్నతో పెట్టిన విద్య :

మేం కొడాలి నాని, వల్లభనేని వంశీ, ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి, ఆర్కే రోజా, అంబటి రాంబాబు వాడిన భాష కూడా మేం వాడలేదు...స్వచ్ఛమైన తెలుగులో మాట్లాడాము. వైసీపీ నాయకులు అబద్ధాన్ని నిజం అని నమ్మించడం వెన్నతో పెట్టిన విద్య..వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రమాదంలో చనిపోతే ఆ సమయంలో రిలయన్స్ ఆస్తులు ధ్వంసం చేశారు. అదేవిధంగా నారాసుర రక్తచరిత్ర అంటూ సాక్షిలో వచ్చిన వార్తలను చూసి ధర్నాలు, నిరసనలు చేసిన దద్దమ్మలు వైసీపీలో ఉన్నారు. ఇలాంటి వారంతా మొన్న జెడ్పీ కార్యాలయంలో ఏం జరిగిందో మరోసారి తేరిపార చూడాలని హితవు కోరుతున్నాం అని ఎం.ఎస్.రాజు అన్నారు.

# జిల్లాలో పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట పోలీస్ బందోబస్తు

### అనంతపురం అర్బన్, కదిలించే వార్త, క్రైమ్, మే 26బి






జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ ఆదేశాల మేరకు పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ఆయా పోలీసుల భద్రతా చర్యలు ఎలక్ట్రానిక్ పరికరాలు, వాచ్ లు, మొబైల్ ఫోన్లు, తదితరాలను ఎవరూ పరీక్షా కేంద్రాల్లోకి తీసికెళ్లకుండా అభ్యర్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసి పంపిన పోలీసులు పరీక్షా కేంద్రాలకు సమీపంలో ఉన్న జిరాక్స్ , నెట్ సెంటర్ లను మూసివేసేలా చర్యలు

## పోలీస్ పరేడ్ మైదానంలో
# సామూహిక యోగాసనాల సాధన



అనంతపురం అర్బన్,(**కదిలించే వార్త) మే 26:** జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ ఆదేశాలతో పోలీస్ పరేడ్ మైదానంలో సామూహిక యోగాసనాల సాధన అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని "యోగాంధ్ర" వేడుకలలో ముఖ్య అతిథిగా పాల్గొన్న అదనపు ఎస్పీ డి.వి.రమణమూర్తి యోగా విశిష్టతను తెలియజేసేలా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్న జిల్లా పోలీసు శాఖ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని అనంతపురం పోలీస్ పరేడ్ మైదానంలో ఈరోజు యోగా సాధన చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మే 21 నుండి జూన్ 21 వరకు నిర్వహిస్తున్న యోగాంధ్ర వేడుకలలో భాగంగా ఆదివారం ఏర్పాటు చేసిన ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీ పాల్గొని యోగాసనాల సాధనతో పాటు ప్రసంగించారు. యోగా కేవలం శారీరక వ్యాయామం మాత్రమే కాదని... మానసిక ప్రశాంతతకు, ఒత్తిడి నియంత్రణకు కూడా ఎంతగానో దోహద పడుతుందన్నారు. నిత్యం విధుల్లో తలమునకలై ఒత్తిడికి లోనయ్యే పోలీసు సిబ్బందికి యోగా బాగా ఉపయోగపడుతుందని అభిప్రాయపడ్డారు. ప్రస్తుత పరిస్థితులలో యోగా అత్యంత ప్రాధాన్యత సంచరించుకుందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా యోగాను గుర్తించి ఆచరిస్తున్నారన్నారు. ఒత్తిడి, ఆందోళనల నుండీ ఉపశమనం కల్గిస్తుందని... ప్రతీ ఒక్కరు మానసికంగా, భౌతికంగా దృఢత్వం కల్గి ఉంటారన్నారు. కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు నెల రోజులపాటు నిర్వహించనున్న ఈ "యోగాంధ్ర" కార్యక్రమంలో భాగంగా యోగా యొక్క ప్రాముఖ్యతను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడానికి ఎస్పీ ఆధ్వర్యంలో జిల్లా పోలీసు శాఖ శాఖ కృషి చేస్తుందని తెలిపారు. జిల్లా ప్రజలు మరియు యువత ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో డీఎంహెచ్ఓ ఈ.బి.దేవి, సి.ఐ లు ధరణీకిశోర్, హరినాథ్, రాజు, ఆర్ ఐ లు పవన్ కుమార్, బాబు, ఎస్పీ సిసి ఆంజనేయ ప్రసాద్, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్, రాష్ట్ర కార్యవర్గసభ్యులు ఆర్ ఎస్ ఐ జాఫర్, జిల్లా కమిటీ సభ్యులు గాండ్ల హరినాథ్, పలువురు ఎస్సైలు, ఆర్ ఎస్ ఐ లు మరియు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, ఆయుష్ విభాగాల అధికారులు, యోగా ఇన్స్ట్రక్టర్లు కృష్ణవేణి, గురురాజారావు, చలపతి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరూ యోగాంధ్ర రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్



అనంతపురం, (**కదిలించే వార్త) మే 26:**ప్రతి ఒక్కరూ యోగాంధ్ర రిజిస్ట్రేషన్ చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ పిలుపునిచ్చారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని జూన్ 21న నిర్వహించే కార్యక్రమంలో విశాఖపట్నంలో దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొంటారన్నారు. ఇందులో భాగంగా జిల్లాలో మే 21వ తేదీ నుండి జూన్ 21వ తేదీ వరకు యోగాంధ్ర 2025 క్యాంపెయిన్ ను నిర్వహించడం జరుగుతోందన్నారు. ఈ యోగాంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని, యోగాంధ్ర రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. రిజిస్ట్రేషన్ ను లో చేసుకోవాలని తెలిపారు. యాప్ లో ఎంటర్ అయ్యాక లాంచ్ అని వస్తుందని, లాంచ్ ని క్లిక్ చేస్తే లాగిన్, రిజిస్ట్రేషన్ వస్తుందన్నారు. రిజిస్ట్రేషన్ మీద క్లిక్ చేస్తే ట్రైనర్ రిజిస్టర్, సిటిజన్ రిజిస్టర్ అని వస్తుంది, సిటిజన్ రిజిస్టర్ మీద క్లిక్ చేసి పేరు, మొబైల్ నెంబర్, ఆధార్ కార్డ్, జెండర్, డేట్ ఆఫ్ బర్త్, కమ్యూనికేషన్ అడ్రస్, పూర్తి వివరాలు నమోదు చేసిన తర్వాత ఓటిపి మీద క్లిక్ చేస్తే మొబైల్ నెంబర్ కి ఓటిపి వస్తుంది, ఓటిపిని ఎంటర్ చేస్తే రిజిస్ట్రేషన్ పూర్తి అవుతుంది. అలాగే యోగాంధ్ర క్యూఆర్ కోడ్ ద్వారా కూడా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ ఉపయోగించుకొని రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, పెద్దఎత్తున యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొనాలని సూచించారు.

# "ప్రజా సమస్యల పరిష్కార వేదిక"

# ఫిర్యాదులను నిర్ణీత సమయంలోగా పరిష్కరించాలి.

### జిల్లా ఎస్పీ శ్రీ.వి.విద్యాసాగర్ నాయుడు ఐ.పి.ఎస్ ఆదేశాల మేరకు, ఫిర్యాదులను స్వీకరించిన జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) శ్రీ.యం.వెంకటాద్రి.



రాయచోటి, అన్నమయ్య జిల్లా,(**కదిలించే వార్త) మే 26:**"ప్రజా సమస్యల పరిష్కార వేదిక" లో వచ్చే ఫిర్యాదులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని, జిల్లా ఎస్పీ, శ్రీ.వి. విద్యాసాగర్ నాయుడు ఐ.పి.ఎస్ ఆదేశాల మేరకు జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) శ్రీ.యం.వెంకటాద్రి పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ.శ్రీ.వి.విద్యాసాగర్ నాయుడు ఐ.పీ.ఎస్. ఆదేశాల మేరకు అదనపు ఎస్పీ (అడ్మిన్) ఆధ్వర్యంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం జరిగింది. ప్రజల నుండి అదనపు ఎస్పీ (అడ్మిన్) నేరుగా ఫిర్యాదులను స్వీకరించి వారి సమస్యలను ముఖాముఖి మాట్లాడి అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదులను సంబంధిత పోలీస్ అధికారులకు అప్పగించి సకాలంలో పరిష్కరించాలని ఆదేశించారు. వికలాంగులు, వృద్ధులు, మహిళల ఫిర్యాదులకు మొదట ప్రాధాన్యతనిస్తూ సత్వరమే సమగ్ర విచారణ జరిపి, వారి సమస్యలను పరిష్కరిస్తామని అదనపు ఎస్పీ (అడ్మిన్) తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేనటువంటి ప్రజలు జిల్లాలోని పోలీస్ స్టేషన్లో, సర్కిల్ కార్యాలయాలు, సబ్ డివిజన్ కార్యాలయాలలో ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. సదరు ఫిర్యాదులను "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" ఫిర్యాదులుగానే పరిగణించి సకాలంలో సత్వర న్యాయం చేయడం జరుగుతుందని, జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) శ్రీ.యం.వెంకటాద్రి తెలిపారు.

# చంద్రబాబు పాలన అద్భుతమైన పాలన

### 29వ తేదీ జరిగే బహిరంగ సభకు లక్షలాది మంది ప్రజలు తరలివస్తున్నారు

### ప్రభుత్వ చీఫ్ విప్ ,జీవి ఆంజనేయులు



పులివెందుల (**కదిలించే వార్త) మే 26:** కడపలో నేటి నుండి మూడు రోజులు జరిగే పసుపు పండగ ను విజయవంతం చేయాలని, చంద్రబాబు నాయుడుతోనే రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని అంతేకాకుండా పాలన అద్భుతమైన పాలన అని, ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, ఎమ్మెల్యే జగదీశ్వరి , పల్లా శ్రీనివాసరావులు అన్నారు. సోమవారం ఆయన పులివెందుల టిడిపి కార్యాలయంలో నియోజకవర్గ ఇన్చార్జ్ బీటెక్ రవి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 29వ తేదీన జరిగే బహిరంగ సభకు లక్షలాది మంది ప్రజలు వస్తున్నారన్నారు. పులివెందుల నియోజకవర్గం నుండి 15వేలపైన జనాలు మహానాడు కార్యక్రమానికి పులివెందుల నియోజకవర్గ ఇన్చార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి) ఆధ్వర్యంలో తరలివస్తున్నారన్నారు. ఎంతోమంది నిరుపేదలను చదివించిన ఘనత నరా లోకేష్ ది అన్నారు. తెలుగుదేశం పార్టీలో హత్యలకు గురి చదివించుకునేందుకు స్తోమత లేక ఉన్నవారికి ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా ఎంతో మందిని చదివించడం జరిగిందన్నారు. గతంలో దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి హాయంలో పెండింగ్లో ఉన్న పనులను పూర్తి చేసిన ఘనత చంద్రబాబు నాయుడుది అన్నారు. ఈరోజు ప్రతి ఎకరాకు రైతులకు నీరు అందుతుంది అంటే అది చంద్రబాబు నాయుడు ఘనత అన్నారు. నారా లోకేష్ నిర్వహించిన యుగళం పాదయాత్రతో ప్రభుత్వ అధికారంలోకి వచ్చిందన్నారు. గ్రామాలలో ప్రజలు ఎంతో ఉత్సాహంగా ఉన్నారన్నారు. మహానాడుకు తరలి వెళ్లేందుకు గ్రామాలలో ప్రజలు ఉత్సాహంగా ఉన్నారన్నారు. బీటెక్ రవి ఆధ్వర్యంలో 20,000 మందికిభోజన సౌకర్యం కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. నారా లోకేష్ కు వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఇవ్వాలని టిడిపి శ్రేణులు కోరుకుంటున్నాయని, 29వ తేదీ జరిగే బహిరంగ సభలో చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి నారా లోకేష్ ను వర్కింగ్ ప్రెసిడెంట్ ను చేయడం ఖాయమన్నారు.

## యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### పుట్టపర్తి ఆర్ డి ఓ పి.సువర్ణ



పుట్టపర్తి,(**కదిలించే వార్త) మే 26:**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మే 21,2025 నుండి జూన్ 21, 2025 వరకు చేపట్టిన యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈనెల 28న బుధవారం పుట్టపర్తి పట్టణమునందు జరుగు పర్యాటక శాఖ యోగా దినోత్సవం కార్యక్రమాన్నివిజయవంతంచేయాలని పుట్టపర్తి ఆర్ డి ఓ పి.సువర్ణ పిలుపునిచ్చారు. సోమవారం మధ్యాహ్నం పుట్టపర్తి ఆర్ డి ఓ కార్యాలయంలో వివిధ శాఖలకు చెందిన అధికారులతో కార్యక్రమం నిర్వహణపై సమన్వయసమావేశం నిర్వహించి పలు సూచనలు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో సువర్ణ మాట్లాడుతూ బుధవారం ఉదయం 6 గంటల నుండి ఉదయం 8 గంటల వరకు పుట్టపర్తి లోని విద్యాగిరి రోడ్డు పై పర్యాటక శాఖ యోగా దినోత్సవ కార్యక్రమం జరుగుతుందని,ప్రజలు,ప్రజాప్రతి నిధులు, అన్ని శాఖల అధికారులు, సచివాలయ ఉద్యోగులు, మహిళా శిశు సంక్షేమం, వైద్య ఆరోగ్య ఉద్యోగ సిబ్బంది,స్వచ్ఛంద సేవా సంస్థలు, విద్యార్థులు తదితరులతోపాటు సమాజంలోని ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో స్వచ్ఛందంగాపాల్గొనివిజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా పర్యాటక యోగా దినోత్సవంసందర్భంగాచేపట్టవలసిన పనులపై డి ఆర్ డి ఏ, మెప్మా, క్రీడ అభివృద్ధి సంస్థ,మున్సిపల్, పోలీసు, వైద్య ఆరోగ్యశాఖ, ఎస్సీ బీసీసంక్షేమశాఖలు,బ్యాంకర్స్, డ్వామా బ్యాంకర్లు,అధికారులతో ఆర్ డి ఓ సమీక్షించారు. ఈసందర్భంగాఆర్డీవోమాట్లాడుతూ యోగా సాధన వల్ల చక్కటి ఆరోగ్యంతో పాటు మనశ్శాంతి లభిస్తుందని, మానసిక ఒత్తిళ్లు సమస్యలు తగ్గే అవకాశం ఉంటుందని,శరీరఉల్లాసంఉత్సహానికియోగఎంతగానోదోహదపడుతుందని తెలిపారు. ఈ విషయాలను ప్రతి ఒక్కరూ గమనించి యోగా కార్యక్రమాలలో భాగస్వామ్యం కావాలని తెలిపారు. యోగానంద రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అలాగే యోగాంధ్ర క్యూఆర్ కోడ్ ద్వారా కూడా రిజిస్ట్రేషన్లు తీసుకొచ్చినని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని, అలాగే యోగా పై అవగాహన పెంపొందించుకొని కార్యక్రమాల్లో పాల్గొనాలని ఆర్డిఓ పేర్కొన్నారు. విద్యా గిరి రోడ్డుపై బుధవారం ఉదయం వేదిక ఆసనాల ప్రక్రియకు అవసరమైన ఏర్పాట్లు, ట్రాఫిక్ మళ్లింపు, డ్రోన్ ఏర్పాటు, పార్కింగ్, ప్రజల భాగస్వామ్యం తదితర అంశాలపై ముందస్తు ప్రణాళిక చర్యలు చేపట్టే విధంగా అధికారులకు సూచించారు. సంబంధిత శాఖ అధికారులు సమన్వయం చేసుకొని కార్యక్రమాన్ని విజయవంతం చేయుటకు కృషి చేయాలి అన్నారు. ఈ సమావేశంలో పుట్టపర్తి డి.ఎస్.పి విజయకుమార్, డిఆర్ డి ఏ పిడి, ప్రోగ్రాం కన్వీనర్ నరసయ్య, జిల్లా క్రీడాభివృద్ధి సంస్థ అధికారి ఉదయభాస్కర్, డ్వా మా పిడి విజయానంద్, డి ఎం హెచ్ వో డా.ఫిరోజ్ బేగం, డిడి సాంఘిక సంక్షేమ శాఖ శివరంగ ప్రసాద్, బీసీ సంక్షేమ శాఖ అధికారి నిర్మలా జ్యోతి, మున్సిపల్ కమిషనర్ క్రాంతి, డి ఎల్ డి వో సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో ప్రయివేట్, కార్పొరేట్ విద్యా సంస్థలలో ఫీజులను కట్టడి చేయండి..

క్యాన్సర్ కంటే ప్రమాదంగా విద్యా వ్యాపారం విస్తరణ.

ప్రజాప్రతినిధులారా స్పందించి, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లండి.

డా. పోతుల నాగరాజు విజ్ఞప్తి.



అనంతపురం అర్బన్, **(కదిలించే వార్త) మే 26:** రాష్ట్రంలో విద్య ఒక వ్యాపారం అయ్యింది. విద్య ను వ్యాపారం చేస్తూ రాష్ట్ర ప్రజల భవిష్యత్తు ను నాశనం చేస్తున్నారు, కానీ ఏమి పట్టనట్టు ప్రజాప్రతినిధులు వ్యవహరిస్తున్నారు. ఇంకా ఆ సంస్థల వ్యాపార ప్రచారం కోసం మంత్రులు, అధికారులు, పోటీ పడుతున్నారు. ఇలాంటి పరిస్థితులను ఆసరా చేసుకొని రకరకాల కాన్సెప్ట్ ల పేరుతో పెద్ద ఎత్తున వ్యాపార ప్రకటనలు ఇస్తూ పిల్లల తల్లి తండ్రుల ను ఆర్థికంగా దివాళా తీయిస్తూ వీరు విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారు. కానీ ఏ ఒక్కరూ ఇది తప్పు అని కానీ ఇంత పెద్ద ఎత్తున విద్య వ్యాపారం జరుగుతున్నా కూడా ప్రశ్నించే పరిస్థితి లేదు. ఒక వైపు ప్రభుత్వం అదీనంలో నడుస్తున్న విద్య సంస్థలను విధ్వంసం చేసి, పేద మధ్యతరగతి ప్రజల జీవితాలను చిన్నభిన్నం చేస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల లో రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశ పెట్టి డబ్బులు పంపిణీ చేయడం జరుగుతుంది. కానీ ప్రజలు కోరుకుంటున్న, రాజ్యాంగం లో పొందు పరచిన నాణ్యమైన ఉచిత విద్య మాత్రం దక్కదు. ఇది అలుసు గా తీసుకొన్న ప్రయివేట్, కార్పొరేట్ విద్య సంస్థల యాజమాన్యం ఫ్రీ నర్సరీ కే ఒక లక్ష నుంచి మూడు లక్షల రూపాయల ను రాష్ట్రం లో వసూల్ చేస్తున్నారు. ఇలా ఇది ఒక కాన్సర్ కంటే ప్రమాదంగా విద్య వ్యాపారం విస్తరణ జరుగుతుంది. దీనికి అడ్డు కట్టా వేయాలి, అందుకే ప్రతి నియోజకవర్గం పరిధిలో జరుగుతున్న విద్యా సంస్థల దోపిడీ పైన వారు చేస్తున్న ప్రకటనల పైన, ఆ స్కూల్స్, కాలేజ్ లలో ఉన్న సౌకర్యాల పట్ల, వారు నియమించిన టీచర్ల అర్హత పైన దృష్టి సారించి, ఫీజుల కట్టడి కి అసెంబ్లీ లో చట్టం చేసుకొని ప్రజలను ఈ ఫీజుల నుంచి విముక్తి చేయాలని రిజర్వేషన్ల పరిరక్షణ సమితి ) వ్యవస్థాపకులు. డా.పోతుల నాగరాజు రాష్ట్రములోని అన్ని పార్టీ ల ప్రజా ప్రతినిధులకు విజ్ఞప్తి చేస్తూ, రాష్ట్రము లో ప్రతి గ్రామం లోను ప్రభుత్వం పాఠశాల లను ఏర్పాటు చేసి 2014 నుంచి ఇప్పటి వరకు రాష్ట్రం లో రద్దు చేసిన ఉపాధ్యాయ పోస్ట్ లను కొనసాగించాలని, ప్రతి సబ్జెక్టు కు ఉపాధ్యాయ పోస్ట్ ను మూడవ తరగతి నుంచే నియమించాలని, స్కూల్స్, కాలేజ్, యూనివర్సిటీ లలో మౌలిక వసతులు కల్పించి, టీచింగ్ పోస్ట్ లను భర్తీ చేయాలని డిమాండ్ చేస్తున్నాము అన్నారు.

## కలెక్టర్ తో కలిసి ప్రజా పరిష్కార వేదికలో పాల్గొన్న ఎమ్మెల్యే జెసి...



తాడిపత్రి, **(కదిలించే వార్త) మే 26:** అనంతపురం జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ ఆధ్వర్యంలో తాడిపత్రి మున్సిపల్ ఆఫీస్ నందు "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ తో కలిసి తాడిపత్రి శాసనసభ్యులు జెసి అష్మిత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి వివిధ సమస్యల పై 200 పైగా అర్జీలను స్వీకరించారు. ప్రధానంగా రెవెన్యూ సమస్యలపై ఎక్కువ అర్జీలు వచ్చాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక గ్రామాలలో నీటి సమస్యలు, డ్రైనేజీ సమస్యలు పరిష్కరించాము. గత వైసీపీ ప్రభుత్వంలో చేసిన తప్పిదాల వల్ల జరిగిన రీసర్వేల కారణంగా గ్రామాల్లో నష్టపోయిన అనేక మంది రైతులు అర్జీల రూపంలో వారి సమస్యలను తెలిపారు. ప్రజా సమస్య పరిష్కార వేదికలో ప్రజలు అందించిన ఆర్జీలపై వెంటనే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.



## శ్రీసిటీని సందర్శించిన థాయిలాండ్ కాన్సుల్ జనరల్

- పెట్టుబడి అవకాశాల పరిశీలన.



శ్రీసిటీ **(కదిలించే వార్త) మే 26:** చెన్నైలోని రాయల్ థాయ్ కాన్సుల్ జనరల్ రాచా అరిబార్గ్ సోమవారం శ్రీసిటీని సందర్శించారు. తన భార్య నరఫాన్ అరిబార్గ్, కాన్సుల్ పిన్‌పాంగ్ చౌవాచాటాతో కలసి రెండు రోజుల పర్యటనకు విచ్చేసిన ఆయనకు శ్రీసిటీ ప్రెసిడెంట్ (ఆపరేషన్స్) సతీష్ కామత్ సాదర స్వాగతం పలికారు.ఈ సందర్భంగా శ్రీసిటీ అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ (బిజినెస్ డెవలప్‌మెంట్) బోడ్గన్ జార్జ్ శ్రీసిటీలోని థాయిలాండ్ పరిశ్రమ రాక్‌వర్త్ స్థాపన, ప్రస్థానాన్ని కాన్సుల్ జనరల్ బృందం దృష్టికి తెచ్చారు.శ్రీసిటీ ప్రగతి, ప్రత్యేకతలు, అంతర్జాతీయ మౌళిక సదుపాయాలు, పారిశ్రామిక అనుకూల వాతావరణం మరియు వ్యాపార ప్రయోజనాలను వారికి వివరించారు.అలాగే రాష్ట్ర పారిశ్రామిక విధానం, తద్వారా నిర్మితమవుతున్న బలమైన తయారీ పర్యావరణ వ్యవస్థ గురించి కూడా వివరించారు. థాయిలాండ్ వ్యాపార ప్రతినిధులు శ్రీసిటీలోని వ్యాపార అవకాశాలను వీక్షించేలా చొరవ చూపాలని కాన్సుల్ జనరల్‌ను కోరారు.భారత్-థాయ్‌లాండ్ వ్యాపార సంబంధాలను పెంపొందించడంలో ఈ సందర్శన కీలక పాత్ర పోషిస్తుందన్న శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి, దేశంలో మరిన్ని థాయ్ కంపెనీల రాకకు ఇది దోహద పడుతుందని తన ప్రకటనలో ఆశాభావం వ్యక్తం చేశారు.దేశంలోని బలమైన పారిశ్రామిక పర్యావరణ వ్యవస్థకు ప్రతిబింబంగా శ్రీసిటీని అభివర్ణించిన ఆయన, రెండు దేశాల మధ్య ఆర్థిక భాగస్వామ్యాన్ని మరింతగా పెంచడంలో శ్రీసిటీ అర్థవంతమైన పాత్ర పోషిస్తుందన్నారు.శ్రీసిటీ వేగవంతమైన అభివృద్ధి,ప్రపంచ స్థాయి మౌళిక సదుపాయాలను అభినందించిన అరిబార్గ్, దీనిని ప్రపంచ పెట్టుబడులకు అనువైన అభివృద్ధి కేంద్రంగా వ్యాఖ్యానించారు.ఇక్కడ నెలకొన్న పెట్టుబడిదారుల అనుకూల వాతావరణం థాయ్ పారిశ్రామికవేత్తలను విశేషంగా ఆకర్షిస్తాయని అభిప్రాయపడ్డారు. భారతదేశంలో అవకాశాలను అన్వేషిస్తున్న థాయ్ వ్యాపారవేత్తలకు తప్పక శ్రీసిటీని సిఫార్సు చేస్తానని పేర్కొన్నారు.మొదటి రోజు పర్యటనలో శ్రీసిటీ అధికారులతో చర్చలు, పారిశ్రామికవాడ పరిసరాల వీక్షణతో పాటు స్థానిక రాక్‌వర్త్, మోండెలెజ్ పరిశ్రమలను ఆయన సందర్శించారు.కంపెనీ ప్రతినిధులతోను సమావేశమయ్యారు. రెండవ రోజు పర్యటనలో బ్లూస్టార్, మురుగప్ప గ్రూప్ కంపెనీలను ఆయన సందర్శించనున్నారు.

# అధికారులు క్షేత్రస్థాయిలో వెళ్లి పి జి ఆర్ ఎస్ అర్జీలను పరిష్కరించాలి.

జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్.

అనంతపురం అర్బన్

తాడిపత్రి, **(కదిలించే వార్త) మే 26:** అధికారులు క్షేత్రస్థాయిలో వెళ్లి పి జి ఆర్ ఎస్ అర్జీలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం తాడిపత్రిలోని మున్సిపల్ కార్యాలయపు సమావేశ మందిరంలో నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డితో కలిసి ప్రజల నుంచి ఆర్జీలను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, డిఆర్ఓ ఏ.మాలోల, ఫారెస్ట్ సెటిల్మెంట్ ఆఫీసర్ జి.రామకృష్ణారెడ్డి, డిప్యూటీ కలెక్టర్ లు రామ్మోహన్, మల్లికార్జున వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రజల నుంచి 364 అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో అర్జీదారులు నుండి స్వీకరించిన అర్జీలను అధికారులు పరిష్కరించడంతోపాటు క్షేత్రస్థాయిలో వెళ్లినేరుగా పరిశీలించి పరిష్కరించాలన్నారు. ప్రజా పరిష్కార వేదికలో 70 నుండి 80 శాతం భూ సంబంధిత సమస్యలు, సర్వే, పంచాయతీ రాజ్, మున్సిపల్ శాఖలకు సంబంధించి పిటిషన్లు అందుతున్నాయన్నారు. తాను క్షేత్ర స్థాయిలో వెళ్ళినప్పుడు ప్రజలు అందించే అర్జీలను, జిల్లా కేంద్రంలో తన ఛాంబర్ నందు ప్రజల నుండి స్వీకరించే అర్జీలను కూడా పిజిఆర్ఎస్ తహసిల్దార్ కు పంపిస్తున్నామన్నారు. ఆర్జీలు అన్నింటికీ ఎండార్స్మెంట్లను అర్జీదారులకు పంపడం జరుగుతోందన్నారు. ప్రజల నుండి పలుమార్లు అందే అర్జీలను పరిశీలించడానికి ఒక విధానాన్ని ప్రవేశపెట్టామన్నారు.ఆ విధానంలో ముందుగా అర్జీ దారుని ఆధార్ నెంబర్తో గతంలో వారు ఏదైనా అర్జీలను ఇవ్వడం జరిగిందా పరిశీలించాల్సి ఉంటుందన్నారు. ఒకవేళ ఇచ్చి ఉంటే ఏ ఏ సందర్భాల్లో ఇచ్చారో ఆ వివరాలన్నింటిని గులాబీ రంగు పేపర్ నందు నమోదై ప్రింట్ కావడం జరుగుతుందన్నారు. ఆ వివరాలను ఆధారంగా ఆ పిటీషన్ గతంలో ఎందుకు పరిష్కరించలేకపోయారో అధికారులు కూలంకుశంగా పరిశీలించాల్సి ఉంటుందన్నారు. జిల్లా అధికారులు వారంలో ఒకసారి క్షేత్రస్థాయిలోకి వెళ్లి అర్జీలను పరిష్కరించాలన్నారు. వాటిని నాణ్యతతో కూడిన





పరిష్కారం చేయాలని, అలాగే జిల్లా లోని ఇతర శాఖల అధికారులు సైతం క్షేత్రస్థాయిలో వెళ్లి సమస్యలు పరిష్కరించాలన్నారు.తాను, జాయింట్ కలెక్టర్ కూడా పిజిఆర్ఎస్ అర్జీలను క్షేత్రస్థాయిలోకి వెళ్లి పరిష్కరించడం జరుగుతోందన్నారు. అర్జీదారునికి ఎండార్స్మెంట్ రసీదును అందివ్వాలని, దాంతోపాటుగా ఆ ఎండార్స్మెంట్ ను పి జి ఆర్ ఎస్ వెబ్సైట్ నందు అప్లోడ్ చేయాలన్నారు. దాన్ని ప్రింట్ తీసి పోస్ట్



ద్వారా అర్జీదారునికి పంపాలని, అర్జీ దారుని ఫోన్ నెంబర్ ఆధారంగా వారి వాట్సాప్ కు పంపడంతో పాటు సంబంధిత గ్రామస్థాయి అధికారికి నేరుగా అందించాలన్నారు.అర్జీని స్వీకరించే సమయంలోనే వారు తరుచుగా ఉపయోగించే ఫోన్ నెంబరు మాత్రమే అడిగి నమోదుచేయాలన్నారు. ఈ ప్రక్రియను పిజిఆర్ఎస్ నిర్వహించే అధికారులందరూ తప్పనిసరిగా పాటించాలని, వచ్చేవారం నుండి అర్జీదారులకు ఎండార్స్మెంట్ చేరిందని అర్జీదారులు చెప్పేలా మీ చర్యలుండాలన్నారు. ఈ సందర్భంగా తాడిపత్రి జర్నలిస్టులు తాడిపత్రి పట్టణంలో ప్రెస్ క్లబ్ ఏర్పాటుచేయాలని, జర్నలిస్టులకు ఇంటి పట్టాలను పంపిణీ చేయాలని, జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్యను అమలు పరచాలని ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ఆర్డిఓ కేశవ నాయుడు,జెడ్పి డిప్యూటి సీఈఓ రామసుబ్బయ్య, డిసిఓ అరుణకుమారి, ఆర్టీసీ ఆర్ఎం సుమంత్, డిఎండబ్ల్యూఓ రామ సుబ్బారెడ్డి, ఎల్డిఎం నరేష్ రెడ్డి, హౌసింగ్ పీడీ శైలజ, సిపిఓ అశోక్ కుమార్, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, సర్వే ఏడి



రూప్ల నాయక్, జిల్లా మలేరియా అధికారి ఓబులు, డ్వామా పిడి సలిం భాష, పిఆర్ ఎస్ఈ జహీర్ అస్లాం, డిఈఓ ప్రసాద్ బాబు,డిసిహెచ్ఎస్ డా.పాల్ రవికుమార్, ఆరోగ్యశ్రీ కో ఆర్డినేటర్ కిరణ్ కుమార్, డిటిసి వీర్రాజు, మార్కెటింగ్ ఎడి సత్యనారాయణ చౌదరి, మైన్స్ డిడి వెంకటేశ్వర్లు, బీసీ వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి,డి టి డబ్ల్యూ ఓ రామాంజనేయులు, ఐ సి డి ఎస్ పి డి. నాగమణి, పిజిఆర్ఎస్ తహసీల్దార్ వాణిశ్రీ, ఆయా శాఖల జిల్లా అధికారులు, తాడిపత్రి మునిసిపల్ కమీషనర్ శివరామకృష్ణ,తాడిపత్రి,పెద్ద పప్పూరు, యాడికి, పెద్ద వడుగూరు తహశీల్దార్లు,తదితరులు పాల్గొన్నారు.

## యోగాంధ్ర క్యాంపెయిన్ లో అనంతపురం జిల్లాను అగ్రస్థానంలో నిలపాలి

జిల్లా ప్రజలంతా యోగాని నిత్యం అభ్యసించాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్

తాడిపత్రిలోని శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయం దగ్గర నిర్వహించిన యోగాంధ్ర- 2025 కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్, ఎమ్మెల్యే జెసి.అస్మిత్ రెడ్డి, తదితరులు







అనంతపురం, **(కదిలించే వార్త) మే 26:** యోగాంధ్ర క్యాంపెయిన్ లో రాష్ట్రంలో అనంతపురం జిల్లాను అగ్రస్థానంలో నిలపాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ పిలుపునిచ్చారు. సోమవారం ఉదయం తాడిపత్రి పట్టణంలోని శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయం దగ్గర యోగాంధ్ర-2025లో భాగంగా యోగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్, ఎమ్మెల్యే జెసి.అస్మిత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. యోగా మాస్టర్ అందరి చేత యోగాసనాలు వేయించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రముఖ పర్యాటక ప్రాంతాలలో యోగా కార్యక్రమాలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించిందన్నారు. అందులో భాగంగా తాడిపత్రి పట్టణంలోని పురాతనమైన శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయం దగ్గర యోగాంధ్ర కార్యక్రమాన్ని మంచి ఆహ్లాదకర వాతావరణంలో నిర్వహించుకోవడం జరిగిందన్నారు.మంచి ఆలోచనతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యోగాంధ్ర కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరుస్ఫూర్తిగా తీసుకోవాలని,





అందరూ ఆరోగ్యాన్ని బాగా ఉంచుకోవాలన్నారు. యోగాంధ్ర కార్యక్రమంలో అనంతపురం జిల్లాని అగ్రస్థానంలోనిలపాలని, నిరంతరం ప్రతి ఒక్కరూ యోగా చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమాలను జిల్లాలోని ప్రముఖ పర్యాటక ప్రాంతాలైన గుత్తి కోట, తాడిపత్రిలోని శ్రీ చింతల వెంకటరమణ దేవాలయం మరియు అనంతపురంలోని శిల్పారామంలో కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.తాడిపత్రిలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం పట్ల స్థానిక ఎమ్మెల్యే జెసి.అస్మిత్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ జెసి ప్రభాకర్ రెడ్డికి జిల్లా కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయానికి వెళ్లిన జిల్లా కలెక్టర్ కి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. తరువాత శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి, పార్వతి దేవి అమ్మవార్లను, శ్రీరామచంద్రుడు మూర్తిని జిల్లా కలెక్టర్ దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు జిల్లా కలెక్టర్ కి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఏ.మాలోల, మున్సిపల్ వైస్ చైర్మన్స్ తలారి అరుణ, షేక్షావలి, ఆర్డీఓ కేశవనాయుడు, ఎస్డిసి మల్లికార్జునుడు, డిఐపిఆర్ఓ పి.గురుస్వామిశెట్టి, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, జిల్లా టూరిజం అధికారి జయ కుమార్ బాబు, డ్వామా పిడి సలీం భాష, ఎంపీడీవో ఫజిల్, ఈఓఆర్డీ వెంకటేష్, జనసేన నాయకుడు శ్రీకాంత్ రెడ్డి, వివేకానంద యోగ సెంటర్ గురువు వై.ఆంజనేయులు, యోగ సెంటర్ అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి, యోగ గురువు డాక్టర్ శ్రీనివాసులు, ఆయా శాఖల జిల్లా అధికారులు, టీచర్లు, విద్యార్థినీ విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

# అర్జీల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి



పి జి ఆర్ ఎస్ కార్యక్రమంలో224

ప్రజల నుంచి అర్జీలు స్వీకరించాం

లక్ష్యాలకు అనుగుణంగా అధికారుల పని చేయాలి

నాలుగు పర్యాటక ప్రదేశాల్లో యోగా ప్రదర్శన

జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్

పుట్టపర్తి,**(కదిలించే వార్త) మే 26:** ప్రజా సమస్య పరిష్కార వేదికలో వచ్చే అర్జీల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి బాధ్యతతో పని చేయాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ ఆదేశించారు. శ్రీ సత్య సాయి జిల్లా లోని కలెక్టరేట్ లోని %ూ+=ా% అమలలో భాగంగా %ూ+=ా% సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని ప్రజల నుంచి 224 అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలోజాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, పుట్టపర్తి ఆర్డీవో సువర్ణ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సూర్యనారాయణ రెడ్డి, డి ఆర్ డి ఎ పి డి నరసయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.వచ్చిన అర్జీలను ఆయా శాఖల అధికారులు సత్వరం పరిష్కరించేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'లో వచ్చే ప్రతి అర్జీకి అర్థవంతమైన సమాధానం ఇస్తూ త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. వచ్చిన వినతులపై నేరుగా పిటిషన్ దారులతో సంబంధిత అధికారులు మాట్లాడు సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. పి జి ఆర్ ఎస్ లో వచ్చిన వినతులపై సమగ్ర ఆడిట్ నిర్వహించాలని అధికారులు ఆదేశించారు. పీజీఆర్ఎస్ లో వచ్చిన వినతులను, డిఆర్ఓ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ఆర్డీవో, ప్రత్యేక శ్రద్ధ పెట్టి వాటిని పరిష్కరించవలసిందిగా ఆదేశించారు. యోగాంధ్ర కార్యక్రమానికిప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోంది. ప్రతి ఒక్కరికీ యోగా గొప్పతనాన్ని వివరించి వారితో ఆసనాలను వేయించే ప్రక్రియకు శ్రీకారం చుట్టిం ది. దీనిలో భాగంగా ఇప్పటికే జిల్లాలో ఎంపిక చేసిన మాస్టర్ ట్రైనీలు, టీఓటీలకు శిక్షణ కార్య క్రమాన్ని ప్రారంభించడం జరిగింది జిల్లాలో నాలుగు పర్యాటక ప్రాం తాల్లో భారీస్థాయిలో యోగా ప్రదర్శించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించింది. దీని ప్రకారం ఈనెల 28 పుట్టపర్తి,జూన్ నాలుగో తేదీన కదిరి, జూన్ 6వ తేదీన ధర్మవరం, జూన్ 15వ తేదీన పెనుగొండ, జూన్ 13వ తేదీన టీచర్స్ మరియు స్టూడెంట్స్ ఆధ్వర్యంలో హిందూపురం నందు గొప్ప యోగా దినోత్సవం నిర్వహించడం జరుగుతుంది. జూన్ 21వ తేదీన జిల్లాస్థాయిలో లేపాక్షి నందు యోగ ఆంధ్ర కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

### ఈరోజు నిర్వహించిన పిజిఆర్ఎస్ కార్యక్రమంలో వచ్చిన వినతులు 224

1. సికేపల్లి మండలం పెద్ద మొగలాయి పల్లి నివసించు ఏ బాల పెద్దన్న అనే నేను నాకు ఉన్న కొంత భూమి నందు పశువులు షెడ్డు కట్టుకోవడానికి ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. బిల్లులు మంజూరు చేయవలసిందిగా వినతులు అందజేశారు 2. పుట్టపర్తి మండలం కప్పల బండ గ్రామపంచాయతీ నందు క్లాప్ మిత్ర గా గత ఆరు సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్నారు కానీ గత సంవత్సరం సెప్టెంబర్ నెల 2024 నుంచి నన్ను తొలగించారు నాకు ఇంతవరకు వేతనము చెల్లించలేదు. నాకు న్యాయం చేయవలసిందిగా మన తల అందజేశారు 3. రంగస్వామి అను నేను రోద్దు మండలం పి కొత్తపల్లి నందు ఏపీ ఆర్ జె కాలేజీ నందు వంటగది నిర్మాణం చేపట్టి పూర్తి చేయడం జరిగింది ఎస్ ఎస్ ఏ డిపార్ట్మెంట్ వారు బిల్లులు చెల్లించలేదని వినతులు అందజేశారు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు పలు సమస్యలతో కూడిన అర్జీలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమల శాఖ జిఎం నాగరాజు , సెరికల్చర్ పద్మావతి, సుదర్శన్, సిపిఓ విజయ్ కుమార్, రమణ కుమార్, ఉద్యానవన శాఖ చంద్రశేఖర్, మత్స్యశాఖ చంద్రశేఖర్ రెడ్డి, తిపేంద్ర నాయక్, గిరిజన సంక్షేమ అధికారి మోహన్ రావు, సాంఘిక సంక్షేమ శాఖ ప్రతినిధి, శివ రంగ ప్రసాద్, డీఎఫ్ఓ చక్రపాణి, హౌసింగ్ పీడీ వెంకటనారాయణ, సమత, ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ శ్రీదేవి, బీసీ సంక్షేమ శాఖ అధికారి నిర్మల జ్యోతి, జోనల్ మేనేజర్ శ్రీమతి సోనీ సహాని,ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ శ్రీదేవి, గ్రామ వార్డు సచివాలయం నోడల్ ఆఫీసర్, సుధాకర్ రెడ్డి, డి ఎం అండ్ హెచ్ ఓ, ఫిరోజ్ బేగం , జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి సహదేవ, ఆర్ అండ్ బి ఎస్ సి ఈ సంజీవయ్య, హ్యాండ్లూమ్స్ మరియు టెక్స్ట శాఖాధికారి రామకృష్ణ, క్రీడల శాఖ అధికారి ఉదయ భాస్కర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సత్యవేడు నియోజకవర్గం వైసీపీ ఇంచార్జి నూకతోటి రాజేష్-చైతన్య భాను దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపిన వరదయ్యపాలెం వైసీపీ నాయకులు



వరదయ్యపాలెం (**కదిలించే వార్త**) **మే 26:** తిరుపతి జిల్లా వరదయ్యపాలెం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన వరదయ్యపాలెం మండల నాయకులు సత్యవేడు నియోజకవర్గం వైసీపీ ఇంచార్జి నూకతోటి రాజేష్-చైతన్య భాను దంపతులకు వివాహ వార్షికోత్సవం సందర్భంగా హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు, కార్యకర్తలు రాజేష్ నివాసానికి వెళ్లి పూలతొరలు, బొకేలతో అభినందనలు తెలిపారు. రాజేష్ ప్రజల్లో మంచి పేరు సంపాదించుకుని, పార్టీకి సేవలు అందించిన విధానాన్ని నాయకులు ప్రశంసించారు. ఈ శుభ సందర్భాన్ని కుటుంబ సభ్యులు, స్నేహితులు ఘనంగా జరిపారు. నూకతోటి రాజేష్ దంపతుల కాపురం ఆనందంగా, ఆయురారోగ్యాలతో సాగాలని, ప్రజా జీవితం లో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో బీరేంద్ర వర్మ, భానుప్రకాష్ రెడ్డి, వైసీపీ చేనేత విభాగం ప్రధాన కార్యదర్శి బొప్పన తిలక్ బాబు, మండల కన్వీనర్ నాయుడు దయాకర్ రెడ్డి, నియోజకవర్గం వైసీపీ ప్రచార కార్యదర్శి శివ యాదవ్, పీవీ రమేష్, లోకేష్, తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య పనులను పర్యవేక్షించిన కమిషనర్ బాలస్వామి



అనంతపురం, నగరపాలక సంస్థ, (**కదిలించే వార్త**) **మే 26:** రోజువారి పారిశుధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా కమిషనర్ బాలస్వామి ప్రధాన రహదారులైన రాంనగర్, కోర్టు రోడ్డు, టవర్ క్లాక్ రోడ్డు, ఆర్ట్స్ కాలేజ్ రోడ్డు, సుభాష్ రోడ్డు, సాయి నగర్, అశోక్ నగర్, విద్యుత్ నగర్, ఆర్టీవో ఆఫీస్ రోడ్డులలో జరుగుతున్న పారిశుధ్య పనులను పర్యవేక్షించడం జరిగినది. ఈ ప్రధాన రహదారుల్లో చెత్త సేకరణ, రోడ్ల పరిశుభ్రత ఉదయం తొందరగానే తీసివేయవలసిందిగా సంబంధిత శానిటేషన్ సెక్రటరీస్, శానిటేషన్ ఇన్స్పెక్టర్స్కు లకూ ఆదేశించడం అయినది. తరువాత హమాలీ కాలనీ, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల వీధిలో జరుగుతున్న చెత్త సేకరణ పనులను పర్యవేక్షించడం జరిగినది. నగరంలోని కమర్షియల్ ప్రాంతాలలో ప్రతిరోజు సాయంత్రం 6 గంటల నుండి 9 గంటల వరకు దుకాణదారుల నుండి చిత్త సేకరణ చేయవలసిందిగా అందరూ శానిటేషన్ ఇన్వెక్టర్స్ కు ఆదేశించడం అయినది. అదేవిధంగా నగరంలోని ప్రతి దుకాణదారుడు చెత్త బుట్టను తప్పనిసరిగా ఏర్పాటు చేసుకొని నగరపాలక సంస్థ వాహనం వచ్చినప్పుడు ఇచ్చే విధంగా ఏర్పాటు చేసుకోవాలని సంబంధిత శానిటేషన్ ఇన్స్పెక్టర్స్కు ఆదేశించడం అయినది. అలాకాకుండా ఎవరైనా చెత్తబుట్టను ఏర్పాటు చేసుకోకుండా రోడ్డుపై చెత్తను వేసిన, నిషేధిత ప్లాస్టిక్ ను వాడినటువంటి దుకాణదారులపై ప్రభుత్వ, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, నిబంధన ప్రకారం అపరాధ రుసుమును విధించవలసిందిగా ఆదేశించడం అయినది. తర్వాత పాతూరు అన్న క్యాంటీన్ నందు అల్పాహార పంపిణీని పర్యవేక్షించడం జరిగినది, ఆహార నాణ్యతను అక్కడ ఉన్నటువంటి ప్రజలను అడిగి తెలుసుకోవడం జరిగినది.



## ఉపాధి హామీ పనుల పూర్తిపై ప్రత్యేక దృష్టి

### వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్



అనంతపురం, (**కదిలించే వార్త**) **మే 26:** ఉపాధి హామీ కింద చేపడుతున్న పనుల పూర్తిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, పెండింగ్ ని వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి ఉపాధి హామీ పథకంపై డ్వామా పిడి, ఎంపీడీవోలు, ఏపీడీలు, ఏపీఎం, ఆయా శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద కేటాయించిన పనుల్లో ఎప్పటికప్పుడు పురోగతి చూపించాలన్నారు. క్షేత్రస్థాయిలో లక్ష్యం మేరకు పనులను పూర్తి చేయడంపై శ్రద్ధ పెట్టాలన్నారు. పెండింగ్ ఉన్న సిసి రోడ్లు, బీటీ రోడ్ల నిర్మాణాలకు సంబంధించి పురోగతి తక్కువగా ఉందని, పెండింగ్ వేగంగా పూర్తి చేయాలన్నారు. సిసి డ్రైన్స్ కు సంబంధించి పెండింగ్ ఉన్న గ్రౌండింగ్ పూర్తి చేసి పనులు పూర్తి చేయాలన్నారు. పశువుల తొట్టెలు, పల్లె వనాలు, చెత్త కలెక్షన్ టబ్స్, లేబర్ బడ్జెట్, డైలీ లేబర్ టర్నవుట్, 90 డేస్ హౌసింగ్, ఫారంపాండ్స్, పల్లె పుష్కరిణి, మినీ అమృత్ సరోవర్, రూఫ్ టాఫ్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్, జల్ సంచాయ్ జన్ భాగీదరి, తదితర అంశాలకు సంబంధించి పెండింగ్ ను వెంటనే కేటాయించిన పూర్తిచేసి లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. వేజ్ సీకర్స్ యావరేజ్ తక్కువగా ఉందని, 300 రూపాయలు వచ్చేలా పని చేయించాలన్నారు. యోగాంధ్ర రిజిస్ట్రేషన్ కి సంబంధించి కార్డుదారులను అప్లోడ్ చేయించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డ్వామా పిడి సలీమ్ భాష, ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఈ సురేష్, పంచాయతీరాజ్ ఎస్ఈ జహీర్ అస్లాం, ఏపిడిలు, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## సైకిల్ యాత్రకు సంఘీభావం తెలిపిన రాష్ట్ర చీఫ్ విప్,



పులివెందుల అర్బన్ (**కదిలించే వార్త**) **మే 26:** పెనుగొండ నియోజకవర్గం నుంచి సైకిల్ మీద కడప మహానాడుకు వెళు న్న తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు పులివెందుల రింగ్ రోడ్డు సర్కిల్ వద్ద ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు పులివెందుల టీడీపీ నాయకులు, కార్యకర్తలతో పులివెందుల టీడీపీ ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి(బిటెక్ రవి) మాజీ పట్టణ అధ్యక్షుడు బ్రాహ్మణపల్లి వెంకటరామిరెడ్డి లు ఘన స్వాగతం పలికి వారికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారికి బిస్కెట్ ప్యాకెట్లు ,కూల్ డ్రింక్స్, వాటర్ బాటిళ్లు, అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపి పార్టీ,చంద్రబాబు నాయుడు పై ఉన్న ప్రేమతో పెనుకొండ నియోజకవర్గం నుంచి ఈ సైకిల్ యాత్రను కొనసాగింపజేస్తున్నామన్నారు. స్వాగతం పలికిన వారిలో పులివెందులలోని టైలర్ శివారెడ్డి బద్రీనాథ్ రవి పాల్గొన్నారు

## యోగాతో మనిషికి సంపూర్ణ ఆరోగ్యం



పులివెందుల అర్బన్ (**కదిలించే వార్త**) **మే 26:** యోగా ద్వారానే మనిషికి సంపూర్ణ ఆరోగ్యం అని మున్సిపల్ కమిషనర్ డి రాముడు అన్నారు. సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయ ఆవరణం లో కమిషనర్ రాముడు ఆధ్వర్యం లో యోగా శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్య క్రమంలో యోగా గురువు వెంకట రామి రెడ్డి, మున్సిపల్ చైర్మన్ డా వి వర ప్రసాద్ పాల్గొన్నారు. మున్సిపల్ చైర్మన్ డా వి వర ప్రసాద్ మాట్లాడుతూ యోగా వల్ల మానసిక ప్రశాంతత తో పాటు శారీరిక వ్యాయామం కలుగుతుంది అన్నారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రపంచ ఆరోగ్య దినోత్సవం లో భాగంగా ప్రతి రాష్ట్రం లోనూ నెల రోజుల పాటు యోగా శిక్షణా కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ప్రతి ఒక్కరూ యోగా గురించి తెలుసు కోవాలని యోగా గురువు వెంకట రామి రెడ్డి అన్నారు. అనంతరం కొన్ని యోగా ఆసనాలు వేయించారు.



# జగన్ రెడ్డి ఇలాకాలో పసుపు సైన్యం బలం చూపిద్దాం

- ప్రతిపక్ష హెూదా లేని నాయకుడు
- జగన్ రెడ్డి.. ఎమ్మెల్యే దగ్గుపాటి
- 120బస్సులు, వంద వాహనాల్లో మహానాడుకు వెళ్దాం
- పార్టీ శ్రేణులకు అనంతపురం
- ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పిలుపు
- ఆర్.అండ్.బి, టీడీపీ కార్యాలయాల్లో
- పార్టీ ముఖ్య నాయకులతో సమావేశం
- కార్యక్రమంలో పాల్గొన్న మహానాడు సమన్వయకర్త
- ఆకాశపు స్వామి, నియోజకవర్గ పరిశీలకుడు
- లక్ష్మీనారాయణ





అనంతపురం అర్బన్,(**కదిలించే వార్త**) **మే 26:** ప్రతిపక్ష హెూదా లేకపోయినా.. ప్రతిపక్ష నాయకుడిగా చెప్పుకునే పులివెందుల ఎమ్మెల్యే జగన్ రెడ్డి ఇలాకాలో జరిగే మహానాడు ద్వారా పసుపు సైన్యం బలం ఏంటో చూపిద్దామని అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పిలుపునిచ్చారు. నేటి నుంచి మూడు రోజుల పాటు జరిగే మహానాడుకి సంబంధించి ఆయన అర్బన్ నియోజకవర్గ నాయకులతో సోమవారం వరుస సమావేశాలు నిర్వహించారు. ఉదయం అర్బన్ టీడీపీ కార్యాలయంలో సమావేశం నిర్వహించగా మధ్యాహ్నం నియోజకవర్గ ముఖ్య నాయకులతో ఆర్.అండ్.బి అతిథి గృహంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహానాడు సమన్వయకర్త ఆకాశాపు స్వామి, జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, నియోజకవర్గ పరిశీలకుడు లక్ష్మీనారాయణ, పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ అర్బన్ నియోజకవర్గం మహానాడుకు కేవలం 14గంటల ముందు పిలుపునిస్తే ఆరేడువేల మంది హాజరై దిగ్విజయం చేశారన్నారు. ఇప్పుడు అదే స్ఫూర్తితో జగన్ రెడ్డి ఇలాకాలో జరిగే మహానాడును కూడా విజయవంతం చేద్దామన్నారు. గతంలో విశాఖపట్నంలో మహానాడు జరగడం వలన చాలా మంది వెళ్లలేకపోయారని ఈసారి మనకు దగ్గర్లో ఉన్న కడపలో మహానాడు జరుగుతున్నందున నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తు హాజరు కావాలన్నారు. ఇందుకోసం 120బస్సులు, వంద వరకు కార్లు, ఇతర వాహనాలు ఏర్పాటు చేశామన్నారు. అలాగే 8వేల మంది వరకు వచ్చేలా ప్రణాళికలు చేసినట్టు చెప్పారు. మహానాడుకు హాజరయ్యే కార్యకర్తలు, నాయకులు ఇబ్బంది పడకుండా ఉండేందుకు గదులు, భోజన సౌకర్యం ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఈనెల 27, 28తేదీల్లో ముఖ్యనాయకుల సమావేశాలు మాత్రమే ఉంటాయన్నారు. కాబట్టి డివిజన్ లో కీలక నాయకులు, పార్టీ పదవుల్లో ఉండే నాయకులు మాత్రమే హాజరు కావాలన్నారు. ఈ నెల 29న మాత్రం ప్రతి కార్యకర్త ఈ కార్యక్రమానికి రావాలన్నారు. మహానాడుకు వెళ్లే ప్రతి కార్యకర్త మెడలో టిడిపి సభ్యత్వ కార్డు ఉండాలన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలన్నారు. పార్టీ అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందని దగ్గుపాటి అన్నారు. మరోవైపు మహానాడు నియోజకవర్గ సమన్వయకర్త ఆకాశపు స్వామి, నియోజకవర్గ పరిశీలకు లక్ష్మీనారాయణలు మాట్లాడుతూ అర్బన్ నియోజకవర్గంలోని 50డివిజన్లు, నాలుగు పంచాయతీల నుంచి కార్యకర్తలు మహానాడులో భాగస్వామ్యం కావాలన్నారు. పార్టీ ప్రతి అంశాన్ని నిశితంగా పరిశీలిస్తోందని ఇక్కడ ఎవరు బాగా పని చేస్తారో భవిష్యత్ వారికి గుర్తింపు ఉంటుందని వారు స్పష్టం చేశారు.



## వివిధ ప్రాజెక్టులకు భూబదలాయింపు, భూసేకరణ ముమ్మరంగా చేపట్టాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్



అనంతపురం, (**కదిలించే వార్త**) **మే 26:** జిల్లాలో వివిధ ప్రాజెక్టులకు భూబదలాయింపు, భూసేకరణ ముమ్మరంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో వివిధ ప్రభుత్వ ప్రాజెక్టులకు సంబంధించి భూబదలాయింపు, భూసేకరణ ప్రక్రియపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అవసరమైన ల్యాండ్ బ్యాంకు సిద్ధంగా ఉందని, వివిధ ప్రాజెక్టులకు భూబదలాయింపు, భూసేకరణ సకాలంలో ముమ్మరంగా చేపట్టాలని ఆదేశించారు. జిల్లాలో ఏపీఐఐసీ పరిధిలో ఎంఎస్ఎంఈ పార్కుల కోసం, నెడ్క్యాప్ పరిధిలో పలు ప్రాజెక్ట్ లు, ఆయిల్ ఫెడ్, డంపింగ్ యార్డ్, కాపు భవన్, బీసీ భవన్, వైశ్య భవన్, టెలి కమ్యూనికేషన్, ఈఎస్ఐ డిస్పెన్సరీ, ఎన్.హెచ్ 544డి జాతీయ రహదారి, తదితర ప్రాజెక్టుల కోసం ఒక డ్రైవ్ లాగా భూబదలాయింపు, భూసేకరణ చేపట్టాలన్నారు. ఆయా ప్రాజెక్టులకు సంబంధించి క్షేత్రస్థాయిలో సమస్యలు ఎక్కడ వచ్చినా సలహాలు తీసుకొని పనిచేయాలని, వేగవంతంగా భూబదలాయింపు, భూసేకరణ చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. కౌలు రైతులకు అందించే సిసిఆర్సీ కార్డులకి సంబంధించి జిల్లాకు 8,500 కార్డులు అందజేయాలని లక్ష్యం విధించడం జరగగా, ఇప్పటివరకు 27 కార్డులను మాత్రమే అందించారని, సిసిఆర్సీ కార్డుల మంజూరు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పీఎం కిసాన్ కి సంబంధించి ఆర్ఎస్కె ఇన్చార్జ్ లాగిన్, మండల అగ్రికల్చర్ ఆఫీసర్ లాగిన్, తహసిల్దార్ లాగిన్లలో ఉన్న వివరాలను అప్లోడ్ చేసి ముందుకు పంపించాలని, ఈ విషయమై సంబంధిత అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. అంతకుముందు ఏపీఐఐసీ, రైల్వే, సోలార్ ప్రాజెక్టులకు సంబంధించి జాయింట్ కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. త్వరితగతిన భూబదలాయింపు, భూసేకరణ పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, డిఆర్ఓ ఏ.మాలోల, కలెక్టరేట్ ఈ సెక్షన్ సూపరింటెండెంట్ రియాజుద్దీన్, డిటిలు కిరణ్, శ్రీనివాస్, సురేఖ, ఎన్హెచ్ పిడి తరుణ్ కుమార్, సైట్ ఇంజనీర్ సాయికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పై కాంగ్రెస్ కార్యకర్తలు దాడి చేయడం హేయమైనా చర్య ఎంపీ వద్దిరాజు



వరంగల్ (**కదిలించే వార్త**) **మే 26:** సిరిసిల్ల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై కాంగ్రెస్ కార్యకర్తలు దాడి చేయడాన్ని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర తీవ్రంగా ఖండించారు. ప్రజల కిచ్చిన హామీలను అమలు చేయలేక కాంగ్రెస్ పాలకులు ఈవిధమైన దాడులను ప్రోత్సహిస్తూ "డైవర్షన్ పాలిటిక్స్" కు పాల్పడుతూ ప్రజాస్వామ్య విలువలను పాతరేస్తున్నారని ఒక ప్రకటనలో ఆయన పేర్కొన్నారు. స్థానిక శాసనసభ్యుడి అధికారిక క్యాంపు కార్యాలయంపై దాడికి దిగిన కాంగ్రెస్ గుండాలను అడ్డుకున్న బీఆర్ఎస్ కార్యకర్తలను పోలీసులు అత్యుత్సాహం కనబర్చి లాఠీలతో చితకబాదడం శోచనీయమని ఎంపీ రవిచంద్ర అన్నారు. క్యాంపు కార్యాలయంపై దాడికి దిగిన కాంగ్రెస్ కార్యకర్తలపై కేసులు నమోదు చేసి జైలుకు పంపాలని, గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించాలని ఎంపీ వద్దిరాజు పోలీస్ అధికారులను డిమాండ్ చేశారు.

## ఈనెల 31 నుంచి పోస్టల్ ఖాతాలకు ప్రత్యేక శిబిరాలు


అనంతపురం,(**కదిలించే వార్త**) **మే 26:** పోస్ట్ఆఫీస్ లో సేవింగ్ ఖాతాలు తెరుచుకోవటానికి ఈనెల 31 నుంచి జూన్ 4వ తేదీ వరకు గ్రామ, వార్డు సచివాలయాల్లో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్లు అనంతపురం సూపరింటెండెంట్ ఆఫ్ పోస్ట్ఆఫీస్ కె.ఆదినారాయణ తెలిపారు. అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆఫ్ పోస్ట్ ఆఫీస్ ఉమా మహేశ్వరరావుతో కలిసి మీడియాతో సూపరింటెండెంట్ ఆఫ్ పోస్ట్ఆఫీస్ మాట్లాడుతూ ఈ శిబిరాల్లో పోస్ట్ ఆఫీసులో ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ ఖాతాలను తెరవడం, ఇప్పటికే ఉన్న ఖాతాలకు ఆధార్ లింక్ చేయడం ద్వారా నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా మ్యాపింగ్ చేయనున్నట్టు చెప్పారు. ప్రస్తుతం జిల్లాలో 13,480 లబ్ధిదారులకు %చీూజ×% లింక్ అవ్వని ఖాతాలు ఉన్నాయని, ఆ ఖాతాలకు పోస్టల్ ఉద్యోగుల చేత చేత ఆధార్ సీడింగ్ ద్వారా %చీూజ×% లింక్ చేయిస్తున్నట్లు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక పథకాల లబ్ధిదారులకు డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ఫర్ చేయడంలో ఈ ఖాతాలు ఉపయోగపడతాయని తెలిపారు. సాధారణ రోజుల్లో సైతం పోస్ట్ఆఫీస్ లో ఆధార్ సీడింగ్ తో ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ సేవింగ్ ఖాతాలు తెరుస్తున్నారని తెలిపారు. 18ఏళ్లు నిండిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి రేపు అల్పపీడనం

### జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్

పుట్టపర్తి, (**కదిలించే వార్త**) **మే 26:** రానున్న 3 రోజులలో రాష్ట్రంలో మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ వెల్లడించిందని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని రేపు తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురుస్తాయని, గంటకి 40కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని తెలిపారు, లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించే విధంగా రెవిన్యూ సిబ్బంది ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రతి మండలం ప్రధాన కేంద్రంలో, డివిజన్ ప్రధాన కేంద్రాలలో రెవెన్యూ సిబ్బంది 24%ఇ%7 అందుబాటులో ఉండాలని తెలిపారు, ప్రతి మండల ప్రధాన కేంద్రంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసుకోవాలని, పకృతి వైపరీత్యాల వల్ల ఎలాంటి నష్టం జరిగిన వెంటనే ఉన్నతాధికారులకు తెలియజేయాలని తెలిపారు, కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు కంట్రోల్ రూమ్ నెంబర్ 08555 289039 ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పై ప్రకటనలో తెలిపారు.

## తెలంగాణ భాషకు పట్టాభిషేకం



తెలంగాణ భాష అంటే మాట్లాడే పదాల సమాహారం కాదు. అదో జీవితం, అదో ఉనికి, అదొక జాతి గర్వబోతు గొంతుస్వరం. కానీ, ఈ గొంతు శతాబ్దాలుగా నొక్కబడింది. తెలంగాణ భాషను హేళన చేసిన కుట్రలు బ్రిటిష్ పాలన నుంచి, నిజాం నవాబుల కాలం దాకా, ఆ తర్వాత ఆంధ్ర పాలకుల చేతిలోనూ కొనసాగింది. ఈ భాషను 'వికృతమైనది', 'తౌరక్యాంధ్రం', 'అర టమాటలు' అంటూ చిన్నచూపు చూశారు. కానీ, తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం తిరగబడి చేసిన ఉద్యమమే ఈ భాషకు తిరిగి గౌరవాన్ని తీసుకువచ్చింది. భాషపై దాడుల చరిత్ర: 18వ శతాబ్దం నాటి బహమనీ, నిజాం నవాబుల పాలనలో అధికారిక భాషలుగా దక్కనీ ఉర్దూ, అరబ్, పారసీ భాషలు బలవంతంగా ప్రవేశపెట్టబడినాయి. దాంతో తెలుగు పరిపాలనలోకి ప్రవేశించలేక ప్రజల భాష తెలంగాణ మూలన పడిపోయింది. ఆ తర్వాత అధికారులుగా ఆంధ్రా ముల్కీలు రావడం, 1956లో ఏకీకృత ఏపీ ఏర్పాటుతో తెలంగాణ భాష మళ్లీఅధికారం కోల్పోయింది. తెలంగాణ మాట మాట్లాడితే చదువుల్లో వెక్కిరింపు, ఉద్యోగాల్లో వెనుకంజ అనే దుస్థితి నెలకొన్నది. ప్రభుత్వ పాఠశాలల నుంచి స్కాలర్షిప్ ఇంటర్వ్యూల వరకూ నీ మాటలతో నీ స్థాయి తెలుస్తోందనే అప్రతిష్ట మాటలు చెవుల్లో మోగాయి. పోరాట భాష ఉద్యమ శబ్దం: తెలంగాణ భాష ఉద్యమ భాషగా మారింది. ఆ ఉద్యమానికి జ్ఞానబీజాలు నాటినవారు కవులు, రచయితలు, కళాకారులు. పోతన తన భాగవతాన్ని 'తెలుగు మాట చక్కగా రాస్తా'నని ప్రకటించగా, దాశరథి కృష్ణమాచార్యులు 'నా తెలంగాణ కోటి రత్నాల వీణ' అంటూ తెలంగాణ గర్వాన్ని ఆలపించారు. నందిని సిధారెడ్డి తెలంగాణ భాషపై 'నన్ను కన్న తల్లి కన్న కంట చూసినవాణ్ణి' అంటూ ఈ భాషకు రక్తాన్ని చిందించారు. రచయితల్లో పరశురాం, రజినీ, రాపాక వర్మ, బత్తిని సత్యనారాయణ, వారాల ఆనంద్, కల్లూరి భాస్కర్, అల్లాదుర్రై సుందర్, సీదిరి శేఖర్ లాంటి వారు తెలంగాణ భాషలో కథలు, నవలలు రచించి ప్రజల జీవితాన్ని ప్రతిబింబించారు. తెలంగాణ భాషపై కేసీఆర్ స్పృహ: తెలంగాణ ఏర్పడిన తర్వాత కేసీఆర్ తెలంగాణ భాషను ప్రభుత్వ వేదికల మీద గౌరవంతో వినిపించేలా చేశారు. సిద్దిపేట సభలో ఆయన 'ఒక్కసారి' తెలంగాణ మాట మాట్లాడమంటే కాళ్ల కింద నేల పోయిందన్నట్టుగా తడుముకున్న రోజులున్నాయి. కానీ, ఇకపై మన మాటే మన ప్రభుత్వం మాట.' అని చెప్పారు. తెలంగాణ భాషను పాఠ్యాంశాల్లోకి తీసుకురావడంలో చేసిన కృషి: తెలంగాణ ప్రభుత్వ పాఠశాలల పాఠ్యాంశాల్లో తెలంగాణ ప్రాచుర్యం పొందిన పదాలు, కథలు చేర్చబడినాయి. తెలంగాణ సాహిత్య అకాడమీ, తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో వర్గీకృత తెలంగాణ భాషా నిఘంటువులు వెలువడుతున్నాయి. ఉస్మానియా, కాకతీయ, పాలమూరు విశ్వవిద్యాలయాల్లో తెలంగాణ భాషా, సాహిత్యంపై పరిశోధనలు ప్రారంభమయ్యాయి. భాషకు ఎప్పుడు గౌరవం లభిస్తుందంటే..: తెలంగాణ భాషా గౌరవం అనేది పుస్తకాల్లో రాసే విషయమే కాదు. ప్రతి తల్లి తన పిల్లలతో మాట్లాడే భాషలో, ప్రతి ఉపాధ్యాయుడు బోధించే వాక్యంలో, ప్రతి ఉద్యోగి తన కార్యాలయంలో వాడే పదాల్లో భాషా గౌరవం ఉండాలి. తెలంగాణ భాషకు నిజమైన గౌరవం లభించాలంటే..: ప్రభుత్వ విధి విధానాల్లో పదాలు మార్చాలి. విద్యారంగంలో తెలంగాణ పదాలు చేర్చాలి. ప్రతీ పత్రిక, ఛానల్ తెలంగాణ పలుకుబడిని గౌరవించాలి. భవిష్యత్తు తరాలకు ఈ భాష గర్వంగా నేర్పాలి. తెలంగాణ భాష గౌరవాన్ని పొందినప్పుడే నిజమైన తెలంగాణ స్వాతంత్ర్యం సిద్ధించిందని చెప్పగలం.




# బోయింగ్ స్టార్‌లైనర్‌లో మళ్లీ ప్రయాణానికి సిద్ధం.. ప్రకటించిన సునీతా విలియమ్స్..!



అవకాశం వస్తే బోయింగ్ స్టార్ లైనర్‌లో మరోసారి ఐఎస్ఎస్‌కు ప్రయాణానికి సిద్ధంగా ఉన్నామని నాసా వ్యోమగాములు సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్ ప్రకటించారు. స్టార్‌లైనర్ క్యాప్సూల్ గతేడాది జూన్‌లో ఇంటర్నేషనల్ స్పేస్ స్టేషన్‌కు వెళ్లి అక్కడే చిక్కుకుపోగా.. దాదాపు తొమ్మిది నెలల తర్వాత స్పేస్‌ఎక్స్ డ్రాగన్ క్యాప్సూల్ వారిద్దరిని భూమిపైకి తీసుకువచ్చింది. హ్యూస్టన్‌లోని జాన్సన్ స్పేస్ సెంటర్ వద్ద నిర్వహించిన మీడియా సమావేశంలో సునీత విలియమ్స్, బుచ్ విల్మోర్, నిక్ హేగ్ మాట్లాడారు. మిషన్ విజయవంతం అయ్యేందుకు సహకరించిన నాసాకు ధన్యవాదాలు తెలిపింది. గతంలో తీసుకున్న ట్రైనింగ్ తమను ఐఎస్ఎస్‌కు తీసుకువెళ్లేలా సిద్ధం చేసిందని.. దేశవ్యాప్తంగా ఉన్న మిషన్ కంట్రోల్ బృందాలు తాము తిరిగి తమను భూమిపైకి తీసుకురావడం, పునరావాసం, కొత్త సవాళ్లను ఎదుర్కొనేందుకు ఎంతో సహకారం అందించారన్నారు. తాను భూమిపైకి వచ్చాక ఇప్పటికే మూడు మైళ్ల దూరం పరుగెత్తానన్నారు. స్పేస్ నుంచి భూమిపైకి వచ్చాక కొన్ని మార్పులు ఉంటాయని.. అందుకు తగినట్లుగా సర్దుబాట్లు అవసరమవుతాయన్నారు. తాను సాధారణ స్థితికి వచ్చేందుకు సహకరించిన ట్రైనర్స్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఐఎస్ఎస్‌లో ఉన్న సమయంలో తమ టాస్క్‌ల్లో భాగంగా ఎన్నో సైన్స్ ప్రయోగాలు చేపట్టామని, శిక్షణ పొందినట్లు పేర్కొన్నారు. స్టార్‌లైనర్‌కు చాలా సామర్థ్యం ఉందని, అది విజయవంతం కావాలని ఆమె కోరుకుంటున్నట్లు విలియమ్స్ తెలిపారు. బుచ్ విల్మోర్ మాట్లాడుతూ.. బోయింగ్ స్టార్‌లైనర్ క్యాప్సూల్‌లో తప్పులు ఉన్నాయని.. తాము ఎదుర్కొన్న సమస్యలన్నింటిని పరిష్కరించి.. విజయవంతం చేస్తామన్నారు. ఇదిలా ఉండగా.. సునీతా విలియమ్స్, విల్మోర్ ఇద్దరూ ఐఎస్ఎస్‌లో 286 రోజుల పాటు ఉండిపోయారు. షెడ్యూల్ చేసిన సమయం కంటే 278 రోజులు ఎక్కువ కావడం విశేషం. జూన్ 5న బోయింగ్ తొలి స్పేస్‌షిప్‌లో ఐఎస్ఎస్‌కు వెళ్లారు. ఆ తర్వాత థ్రస్టర్స్ పని చేయకపోవడం, హీలియం లీక్ తదితర సాంకేతిక సమస్యలను ఎదుర్కొంది. దాంతో నాసా స్టార్‌లైనర్‌లో వారిని తీసుకురావడం చాలా ప్రమాదకరమని భావించింది. చివరకు స్పేస్‌ఎక్స్ సహాయం తీసుకువచ్చేందుకు నిర్ణయించింది. దాంతో ఇద్దరిని భూమిపైకి తీసుకురావడం ఆలస్యమైంది. వారం రోజుల అంతరిక్ష యాత్ర దాదాపు 286 రోజులు సాగింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పేస్‌ఎక్స్, ఎలోన్ మస్క్‌ని మిషన్‌ను త్వరగా పూర్తి చేయాలని కోరారు. మార్చి 18న ఫ్లోరిడా తీరంలో స్పేస్‌ఎక్స్ క్యాప్సూల్ వ్యోమగాములను భూమిపై విజయవంతంగా దింపింది.

# అన్వేషి అక్షర తపస్వి..

## నేడు కపిలవాయి లింగమూర్తి జయంతి



కలం బరువును మాత్రమే మోయగల శరీరం, సాహిత్య లోకాలన్నింటినీ తడిమి చూడగల క్రాంత దర్శిత్వం ఆయన సొంతం. ఆయన కలంలోంచి కళ్లు తెరిపించే కవిత్వం జాలువారింది. అబ్బుర పరచే పరిశోధనా గ్రంథాలు అవతరించాయి. ఒకటా రెండా శతాధికం! ఆ మహారచయితే డా. కపిలవాయి లింగమూర్తి (1928 2018). సాహిత్యంలోని క్లిష్టమైన ప్రక్రియలు అనగా చిత్రపది, బంధాలు, శబ్దపది, అలంకారాలు, యతులతో చమత్కారాలు వంటివి వీరిరచనలలో చాలా కనిపిస్తాయి. భాషాసముద్రపు లోతుల్లోకి దిగి తెలుగుపలుకుబడిపై ప్రత్యేకాధికారం పొందారు. ఉమ్మడిపాలమూరు జిల్లాలో విస్తృతంగా పర్యటించి మరుగునపడిన శాసనాలు, చరిత్ర, జానపదుల నోళ్లలో నానే అపూర్వమైన, విలువైన విషయాలను గ్రంథస్థం చేశారు. 'ఒక్క సిరా చుక్కలక్ష మెదళ్ళ కదలిక' అన్న కాళోజీ వాక్యంతో అన్వయిస్తే కపిలవాయి సృజించిన వేల అక్షరాలు ఎంతమంది మెదళ్లకు పదును పెట్టినవో. లింగమూర్తిగారు 1928 మార్చి 31న (ప్రభవ మాఘ శుద్ధనవమి నాడు) నాగర్‌కర్నూలు జిల్లా బలుమూరు మండలం జినుకుంట గ్రామంలో ఒక పండిత వంశంలో మాణిక్యాంబ, వెంకటాచలం దంపతుల గర్భశుక్తి ముక్తాఫలంగా జన్మించినారు. అమరాబాదులో మేనమామగారైన చేపూరు పెద్దలక్ష్మయ్యగారి దగ్గర పెరిగి విద్యాబుద్ధులు నేర్చి సంస్కృతాంధ్ర నిఘంటువులు, పురాణేతిహాసాలు, కావ్యనాటకాలు, జ్యోతిష్య, శ్రౌతాది శాస్త్రాలు నేర్చారు. వారు మొదలు కొంతకాలం స్వర్ణకార వృత్తిపని చేసి తర్వాత ఉద్యోగ జీవితంలోకి మారి అపూర్వమైన సాహిత్య సృజన చేశారు. నిత్య సాహితీ కృషీవలుడైన కపిలవాయి లింగమూర్తి 157దాకా గ్రంథాలు రాశారు. వీనిలో వివిధ ప్రక్రియలలో వెలువరించినవి 94. పరిష్కృత, సంపాదక, సంకలనాల రచనలు 63. ప్రక్రియలలో శతకాలు, కావ్యాలు, ఉదాహరణలు, సంకీర్తనలు, హరికథలు, వచనగేయ పద్యకృతులు 41. వచనరచనలలో ఆధ్యాత్మిక రచనలు, కథలు, నవలలు, నాటికలు, స్థలచరిత్రలు, జీవితచరిత్రలు, నిఘంటువులు, అనువాద రచనలు మొత్తం 53. లింగమూర్తిగారు వివిధ విషయాలపై వందలాదిగా వ్యాసాలు రాశారు. అవి అనేక ప్రముఖ పత్రికలలో ప్రచురింపబడ్డాయి. వానిలో సాహిత్య, ఆధ్యాత్మిక, చారిత్రక, పుస్తకపరిచయాలు, కవులపరిచయాలు, విశ్వకర్మ సాహిత్యవ్యాసాలు ఉన్నాయి. అవి ముద్రితాలు, అముద్రితాలు కలిపి 430 దాకా ఉంటాయి. వీరు చాలామంది రచయితల పుస్తకాలకు ముందుమాటలు, పీఠికలు, అభిప్రాయాలు రాసిపెట్టారు. చాలా పుస్తకాలు పరిష్కరించి వాటికి వివరమైన పీఠికలు రాశారు. అవి అన్నీ కలిపి 320 దాకా ఉంటాయి. ప్రచురించిన గ్రంథాలలో ఆర్యశతకము (చిత్రపది పదాల గారడి), దుర్గాభర్గ శతకము (అలంకార యతి లక్షణాలు), ఉమామహేశ్వరం హరికథ, సుబ్రహ్మణ్యోదాహరణము (పాలెంసుబ్బయ్య జీవితచరిత్ర), ప్రబోధ పటాహము (సామాజిక గేయాలు), శ్రీమత్ ప్రతాప గిరిఖండము (అమరబాదు స్థలచరిత్ర) కుటుంబ గీత (కుటుంబ నియంత్రణ ఆవశ్యకతను తెలిపే కావ్యం), భాగవత కథాతత్వము (పది భాగవతకథలకు వ్యవహారికమైన వివరణ), గీతాచతుష్పథం (భగవద్గీత, ఉత్తరగీత, ఉద్ధవగీత, భ్రమరగీతల సారాంశము), జీవుడు %-% దేవుడు (పురాణాలలోని సంఘటన లను నేటి సమాజానికి అన్వయిస్తూ రాసిన విశ్లేషాత్మక రచన), పాలమూరు జిల్లా దేవాలయాలు (జిల్లాలోని 300 ప్రాచీన, ఆధునికదేవాలయాల చరిత్ర), గురు గోవిందమాంబ చరిత్ర, ఉమ్మడి పాలమూరు కవిపండిత వంశాలు, యోగులు, ఉప్పునూతల కథ, ఆంధ్ర పూర్ణాచార్యులు (చారిత్రక నవల), పద్యకథా పరిమళం, కపిలవాయి కథానికలు, కావ్యగణపతి అష్టోత్తరము (కావ్యాలలోని 108 గణపతి స్తుతులకు వ్యాఖ్యానం), స్వర్ణశకలాలు (90 కావ్యాల్లోని స్వర్ణాభరణాలను గురించిన వివరణ), రుద్రాధ్యాయము (సామాజిక చారిత్రక వ్యాఖ్యానం) మాంగల్యశాస్త్రము (ప్రాచీన ఆభరణాల విశేషాలు, వివరాలు), హనుమచ్ఛహస్రము (హనుమంతుడి వేయినామాలకు వ్యాఖ్యానము), మా భగోట (సవివర కుటుంబ చరిత్ర), రాజరథం (నాటకం), పీఠికలు (330 పుస్తకాలకు వ్రాసినవి), పామర సస్కృతము (6000 పాలమూరు మాండలికాల సేకరణ), విశ్వ బ్రాహ్మణుల సంస్కృతీ అనుకరణము (కన్నడ నుండి అనువాద రచన) కొన్ని మాత్రమే. పరిష్కృత రచనలలో సాలగ్రామశాస్త్రము, (సాలగ్రామం పుట్టుక వాని భేదాలు, మహత్యము, పూజావిధానము వివరించిన రచన), యోగసక్తా పరిణయము, యయాతి చరిత్ర (అచ్చతెలుగుకావ్యం), ఆరు అముద్రిత శతకాలు, మనోబుద్ధిర్వివాదము, సంక్షిప్త ఆబ్దిక విధానము, శ్రీ మదాంధ్ర పూర్ణాచార్య ప్రభావము ముఖ్యమైనవి. కపిలవాయి ఏడుదశాబ్దాల సాహితీకృషికి గుర్తింపుగా పొట్టిశ్రీరాములు తెలుగువిశ్వవిద్యాలయం 13వ స్నాతకోత్సవంలో 30-08-2014న గౌరవ డీ.లిట్ సత్కృతిని అందించింది. ఆయన రాసిన శతాధిక గ్రంథాలలో కొన్నింటిని మాత్రం పరిచయం చేస్తాను. ఒక్కొక్క గ్రంథంపైన ఒక్కో పీహెచ్‌డీ చేయొచ్చు. తెలంగాణ పదకోశాల్లో 'పామర సంస్కృతం' విశిష్టమైంది. దశాబ్దాలపాటు పల్లెప్రజలతో మమేకమై ఈ పదాలను, జాతీయాలను, సామెతలను సేకరించారు. ఈ పదకోశ నిర్మాణానికి డా.కపిలవాయి లింగమూర్తిగారిని గడియారం రామకృష్ణశర్మ, వావిలాల గోపాలకృష్ణయ్య ప్రోత్సహించారు. ఇక్కడ పామరులు అనగా జానపదులు. తెలంగాణ పల్లె ప్రజలు శిష్ట వ్యావహారిక పదాలని తమకు అనుగుణంగా మార్చుకొని మాట్లాడతారు. 'పామర సంస్కృతం అనగా పామరుడు తాను సంస్కరించుకున్న భాష అనే అర్థంలో ఈ పేరుంచా ను' అని లింగమూర్తి గారు పేర్కొన్నారు. పామర సంస్కృతంలో పదాలకు అర్థాలతో పాటు పద్యపాదాలు, పాటల పల్లవులు, నానార్థాలు, పర్యాయపదాలు, జాతీయాలు, సామెతలు, న్యాయాలు, పదవివరణ, రూపసాధన, పదవ్యుత్పత్తి, అన్యదేశ్యాలు అనుబంధంలో ఇచ్చినవాటిని స్థాలీపులాకన్యాయంగా పరిశీలించడం జరుగుతుంది. ఆయన రాసిన మరో అపూర్వ గ్రంథం మాంగళ్యశాస్త్రం. ఇది తాళపత్రాలలో వారి తాతగారి గ్రంథాలయంలో దొరికింది. మన ఆభరణాలు, వాటి చరిత్ర తెలుగువారి సొమ్ముల స్వరూపాలు, వివాహాభరణాల విశేషాలు వంటి అంశాలు ఇందులో ఉన్నాయి. ఇంకా ఇందులో మాంగళ్యాల వివిధ రూపాల గురించి, వీస్త్రీల కాలిమెట్టెలు, చేతిగాజుల గురించి కూడా సవివరంగా తెలిపారు. ఇక రెండవది సాలగ్రామం. ఇది వారి కుటుంబచరిత్ర. మా భగోటాకు సంక్షిప్తీకరణ. ఈ ఆత్మకథలో అటు స్వర్ణశిల్పంతోపాటు మరిన్ని విద్యలలో రాణించిన ఒక స్త్రీమూర్తి కనబడుతుంది. ఆమే మేడిపూరు గోవిందమ్మ. చిన్నతనంలో భర్త చనిపోవడంతో తండ్రి, అన్నల వద్ద స్వర్ణశిల్పంతో పాటు అన్నివిద్యలు నేర్చుకున్న ప్రతిభావంతురాలు. ఆమె లింగమూర్తిగారి తాతగారైన సింగవట్నానికి స్వర్ణశిల్పంలో శిక్షణ ఇచ్చింది. తోలుబొమ్మలాట ఆడేవారిలో ఉన్న చిత్రకారులతో పౌరాణిక చిత్రాలు గీయించి సింగవట్నానికి వాటిద్వారా చెక్కడం పనికి కావలసిన చిత్రలేఖనం నేర్పించింది. ఆ కాలంలో ఇటువంటి స్త్రీలు అరుదు. సాలగ్రామం చదివినప్పుడు ఆనాడు విశ్వకర్మలు ఉగాది,

# 'గ్రోక్' చేయని కేసీఆర్ విశ్లేషణ



దసరా [illegible] గురించి నెటిజన్లు అడిగిన కొన్ని ప్రశ్నలకు ఏఐ చాట్‌బాట్ 'గ్రోక్' ఇచ్చిన సమాధానాల వార్తలు గత వారాంతంలో వెలువడ్డాయి. నాయకుల గురించి, వారి శక్తి సామర్థ్యాల గురించి ప్రశ్నలకు మనుషులు తమ అభిప్రాయాలు తెలియజేయటం మనకు ఇంతవరకు తెలిసిన విషయం. ప్రపంచం అత్యాధునిక సాంకేతిక యుగంలోకి ప్రవేశిస్తున్న దశలో యంత్రాలు ఆ పని చేయటం ఒక కొత్త అనుభవం. విచిత్రమైన అనుభవం కూడా. కేసీఆర్ గురించి 'గ్రోక్' ఇచ్చిన వివరణలు ఇంతకాలం రికార్డులలో నమోదై, ప్రజలు కూడా మాట్లాడుకుంటున్నవే. అందుకు ఇప్పుడిది ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ధృవీకరణ అన్నమాట. అయితే, కేసీఆర్ నాయకత్వం గురించి ప్రజలు గాని, 'గ్రోక్' గాని శాస్త్రబద్ధంగా చేయని విశ్లేషణలు కొన్నున్నాయి. అవేమిటో చూద్దాం. బీఆర్ఎస్ పార్టీ స్థాపితమై 25 ఏండ్లు పూర్తవుతున్న వేళ ఈ నెల ఆఖరున వరంగల్‌లో రజతోత్సవ సభ జరుపుకోనున్నది. అటువంటి సందర్భాన్ని పురస్కరించుకొని పార్టీ గురించి, నాయకత్వం గురించి, పార్టీ ప్రభుత్వం గురించి చెప్పుకోవలసినవి అనేకం ఉంటాయి. అవన్నీ వర్తమానానికి, భవిష్యత్తుకు అవసరమైనవే గాక, గత చరిత్రలో భాగం కూడా కనుక. తెలంగాణ చరిత్ర, తెలుగు వారి చరిత్ర, దక్షిణాది చరిత్ర, భారతదేశ చరిత్ర, రాష్ట్రాల చరిత్ర, ఫెడరలిజం చరిత్ర, అభివృద్ధి సంక్షేమాల చరిత్ర, పరిపాలనా చరిత్రలతో పాటు నాయకత్వ చరిత్రలలో కూడా ఇవి భాగమవుతాయి. అవి ఏవి? ఏ విధంగా? అన్నది రజతోత్సవ సభలలోగా రాసుకోవటం సాధ్యం కానిది గనుక, ఆ పని ఆ తర్వాతనైనా జరగాలి. ప్రస్తుతానికి వస్తే, 'గ్రోక్' సమాధానాల వివరాలు ఏవైనప్పటికీ అవి ప్రధానంగా రెండు కోణాలను స్పృశించాయి. ఒకటి, యథాతథంగా కేసీఆర్ నాయకత్వం. రెండు, తన పరిపాలన. 'గ్రోక్' పేర్కొన్న వివిధ విషయాలన్నీ ఈ రెండింటిలోకి ఇమిడిపోతాయి. మొదట అనుకున్నట్టు పరిపాలన గురించిన వివరాలు రికార్డులలో నమోదైనవి, ప్రజలు మాట్లాడుకుంటున్నవి, దానితో పాటు ఇప్పుడు 'గ్రోక్' సమాధానాలలోనూ ప్రస్తావనకు వచ్చినవే అయినందున ఇక్కడ మళ్లీ రాయనవసరం లేదు. అయితే ఒకటి, ఈ తెలిసిన విషయాలైనా స్థూలంగా, చెదురుమదురుగా మాట్లాడుకుంటున్నవి, రికార్డులలో సబ్జెక్టుల వారీగా విడివిడిగా పేర్కొంటున్నవి మాత్రమే. వాటన్నింటిని ఒకచోట చేర్చి, ఒక పద్ధతి ప్రకారం విశ్లేషించి, సమగ్ర రూపం ఇచ్చే ప్రయత్నం ఇంకా జరగవలసి ఉన్నది. కేసీఆర్ నాయకత్వ విశ్లేషణ అన్నది కూడా ఇందులో భాగమైనదే. 'గ్రోక్' తన సమాధానాలలో ఆయన నాయకత్వం గురించి ఒకటి రెండు మాటలు ప్రశంసాపూర్వకంగా ప్రకటించింది. అవి ఈ విధంగా ఉన్నాయి. 'శూన్యం నుంచి రాజకీయ శక్తిని సృజించి, తెలంగాణను జాగృతం చేసి, ఉద్యమాన్ని నడిపించి, రాష్ట్రాన్ని సాధించి, అభివృద్ధి చేసి చూపించిన గొప్ప నాయకుడు. కేసీఆర్ ఈజ్ హిస్టరీ ఆఫ్ తెలంగాణ. రాజకీయాల్లో విశ్వసనీయతకు, నాయకత్వ లక్షణాలకు చిరునామాగా కేసీఆర్‌ను చెప్తాను. టీఆర్ఎస్ (బీఆర్ఎస్) నిర్మాణంలో, తెలంగాణ రాష్ట్ర సాధనోద్యమాన్ని ముందుండి నడపడంలో, కేసీఆర్ అన్నీ తానై నిలిచారు. ఆయనకు దూరదృష్టి, పట్టుదల, దార్శనికత అపారంగా ఉన్నాయి'. పరిపాలన గురించిన మాటలు అనేకం ఉన్నప్పటికీ, ప్రస్తుతం చర్చిస్తున్నది నాయకత్వ కోణం గురించి మాత్రమే అయినందున, అందుగురించి 'గ్రోక్' అన్నదేమిటో పైన చూశాము. ఆ మాటలను గమనించినప్పుడు అందులోని ఒక్కొక్క సూక్ష్మమైన మాట వెనుక కనిపించేది చాలా ఉంటుంది. అదే సమయంలో, మొదట అనుకున్నట్లు, కేసీఆర్ నాయకత్వం గురించి 'గ్రోక్' చెప్పనివీ, ప్రజలు గుర్తించనివీ అయిన శాస్త్రీయమైన కోణాలు, విశ్లేషణలు కొన్ని ఉంటాయి. అవేమిటో ఇప్పుడు చూద్దాము. నాయకత్వానికి మొత్తం 12 కోణాలుంటాయి. అవేమిటో ముందు చెప్పుకొని, తర్వాత వివరాలలోకి వెళదాము. అదే క్రమంలో వాటిని కేసీఆర్‌కు వర్తింపజేసేందుకు ప్రయత్నిద్దాము. కోణాలనేవి, 1. విషయ అధ్యయనం, 2. ఆ అధ్యయనం ప్రకారం సిద్ధాంతీకరణ, 3.తనతో ఏకీభవించే ఒక చిన్న బృందాన్ని తొలి దశలో వెంట చేర్చుకోవటం, 4.భావజాల వ్యాప్తి, 5.పార్టీ నిర్మాణం, 6.ప్రజలను కదిలించటం, 7.కదులుతున్న ప్రజలను సంఘటితపరచటం, 8. ఉద్యమ నిర్వహణ, 9.ఉద్యమాన్ని విజయవంతం చేయటం, 10. ఉద్యమ దశ నాటి దార్శనికత ప్రకారం పరిపాలన. 11.ఓటమి ఎదురైనట్లయితే పునరుజ్జీ వం. 12.కొత్త తరం నాయకత్వ తయారీ. కేసీఆర్ ప్రయాణ క్రమాన్ని మొదటినుంచి గమనించినట్లయితే ఈ 12 కోణాలు కూడా మనకు అందులో కనిపిస్తాయి. వీటిని స్థూలదృష్టితో చూసినట్లయితే కొన్నింటి మధ్య తేడా తోచకపోవచ్చు. కానీ, సూక్ష్మదృష్టికి, ఆచరణాత్మకమైన దృష్టికి మాత్రం వాటి మధ్య తేడాలు స్పష్టంగా అర్థమవుతాయి. ఈ 12లో ప్రతి ఒక్కదానిని సమర్థవంతంగా, సక్రమంగా నాయకత్వం నిర్వహించగలిగితే మాత్రమే భవన నిర్మాణంలో ఇటుకలు ఒక్కొక్కటి సరిగా కుదురుకొని గోడ నిలిచే పద్ధతిలో ఉద్యమం తొలిదశ నుంచి చివరివరకు విజయవంతంగా సా గుతుంది. మధ్యలో ఏ ఒక్క ఇటుకను సరిగా పేర్చకున్నా నిర్మాణమంతా భంగపడినట్లుగానే ఉద్యమ విషయంలోనూ జరుగుతుం ది. ఈ పన్నెండు కూడా ఇంజిన్ వెనుక రైలు పెట్టెల వలె ఆటోమేటిక్‌గా సాగేవి కావు. ప్రతి ఒక్క దశను సమర్థవంతంగా నిర్వహిస్తేనే తర్వాత దశ సక్రమంగా ఏర్పాటై నిలిచి నడుస్తుంది. పై 12 కోణాలు, లేదా సూత్రాల ప్రకారం మొదటినుంచి చివరివరకు వ్యవహరించటంలోనే కేసీఆర్ నాయకత్వ అసాధారణ ప్రతిభ మనకు కనిపిస్తుంది. ఆ 12 సూత్రాలకు అనుగుణంగా ఆయన ఎప్పటికప్పుడు ఏమేమి చేస్తూ వచ్చారో ప్రత్యక్షంగా చూస్తూ వచ్చిన సన్నిహిత సహచరులు కొందరున్నారు. అదే ప్రణాళిక ప్రకారం వారు పూనుకొన్నట్లయితే, ఈ రజతోత్సవ కాలంలో ఈ సాధారణ చరిత్ర రచన సిద్ధించగలదు. మన దేశంలో అనేకానేక ఉద్యమాలు జరిగాయి. పలువిధాలైన లక్ష్యాలతో సాగాయి. స్వాతంత్ర్యానికి ముందు వలస పాలనకు, రాచరికాలకు వ్యతిరేకంగా. ఆ తర్వాత వేర్వేరు అంశాలపై. వీటన్నింటికి అనేకమంది నాయకులు కనిపిస్తారు. కాని ఈ మొత్తం 12 కోణాలు కూడా వ్యక్తిగత స్థాయిలో వర్తించేవారు కేసీఆర్ గాక మరెవరున్నారు, ఎందరున్నారు అంటే మాత్రం ఆలోచించవలసి వస్తుంది కొందరికి కొన్ని వర్తిస్తాయి. కానీ అన్నింటికి అన్నీ అంటే మాత్రం తప్పకుండా ఆలోచించవలసిన విషయమే. కాదంటే, అట్లా అనేవారు ఆ పేర్లను ముందుకు తేవటం ఉపయోగకరమవుతుంది. ఆ కోణాలన్నింటిని కేసీఆర్‌కు వర్తింపజేస్తూ వివరంగా రాయటం ఇక్కడ వీలయ్యేది కాదు. నా అతి పరిమిత జ్ఞానంతో నాకది సాధ్యమయ్యేదీ కాదు. అంతకుమించి, పైన అనుకున్నట్లు, ఆ పని చేయటం ఆయనకు మొదటినుంచి సన్నిహితులుగా ఉండి గమనించినవారికి మాత్రమే సాధ్యమయ్యే పని. అందువల్ల, మనకు తోచినంత వరకు, అది కూడా అతిక్లుప్తంగా చెప్పుకుందాం.

1. విషయ అధ్యయనం. ఇతరత్రా కూడా అధ్యయన శీలి అయిన కేసీఆర్, తెలంగాణ గురించిన చరిత్ర, ఆర్థికం, సమాజం, సంస్కృతి, రాజకీయం, భౌగోళికం, గత ప్రభుత్వాల పాలనలు, అన్యాయాలు, ప్రత్యేక రాష్ట్ర ఉద్యమాలతో పాటు ఇతర ఉద్యమాలు, పోరాటాలు, వనరులు, ప్రజల ఆకాంక్షలు, మనస్తత్వాలు, కాంగ్రెస్ సహా వివిధ పార్టీల పద్ధతులు, కేంద్ర విధానాలు మొదలైనవాటిపై నిరంతరం అధ్యయనం చేశారు. సుదీర్ఘ చర్చలు సాగించారు. ఆ పని ఇప్పటికీ చేస్తారు గాని ఇక్కడ చర్చిస్తున్నది ఉద్యమకాలం గురించి గనుక అందుకు పరిమితమవుతున్నాము. ఈ విధమైన సమగ్ర అధ్యయనం ఆయనకు తెలంగాణపై మరెవ్వరికీ లేని సమగ్ర అవగాహనను తెచ్చిపెట్టింది. ఆ తర్వాతి కాలానికంతా ఒక బలమైన బౌద్ధిక పునాదిగా పనిచేసింది.

2. సిద్ధాంతీకరణ. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కావాలన్న భావన కేసీఆర్ కన్న ముందునుంచి ఉన్నదే. కాని గతకాలపు ఉద్యమాల బలాబలాలను, లోటుపాట్లను, వైఫల్యాలను, నాయకత్వాల కారణంగా వాటి రాజీలను అర్థం చేసుకోవటమన్నది మొదలు చేయవలసిన పని. వర్తమాన పరిస్థితులను పరిశీలించి అందుకు ఈ అవగాహనను, అనుభవాలను వర్తింపజేసి, అందుకు అనుగుణంగా సాగి ఉద్యమాన్ని విజయవంతం చేయటం ఎట్లాగన్న సిద్ధాంతీకరణ రెండవ పని. వ్యూహరచన గాని, ఆ తర్వాత అనుకూల-ప్రతికూల పరిస్థితులను బట్టి ఎత్తుగడలు గాని అందుకు అనుగుణంగా ఉంటాయి. ఎప్పుడైనా ఎత్తుగడలలో పరిస్థితులను బట్టి మార్పులుండవచ్చు గాని, వ్యూహం, సిద్ధాంతం స్థిరంగా ఉంటాయి.

3. ఏకీభావం గల చిన్న బృందం. కార్యాచరణ దిశగా అడుగులు ముందుకు పడేందుకు తొలి దశలో ఒక చిన్న సహచర బృందం వెంట నిలవటం అవసరం. అనేక మహా ఉద్యమాలు, పార్టీలు మొదట చిన్న బృందాలు గానే ఆరంభమై విస్తరించాయి. ఆ బృందంలో మేధావులు, కార్యాచరణ చేసేవారు, నమ్మకమైన సహచరుల వంటి వారుంటారు. ఉద్యమ సంస్థ, లేదా పార్టీ నిర్మాణంలో ఇది తొలి దశ.

4. భావజాల వ్యాప్తి. తెలంగాణ రాష్ట్ర ఉద్యమాలు అంతకుముందు జరిగినప్పటికీ 25-30 సంవత్సరాలు గడిచేసరికి పరిస్థితులు మా రాయి. ఆర్థిక, సామాజిక, రాజకీయపరంగా. సమస్యలను బట్టి కూడా. అట్లానే ఒక కొత్త తరం ఉనికిలోకి వచ్చింది. ఆలోచనలు మారా యి. నక్సలైట్ ఉద్యమం తెలంగాణను ఒక ఊపు ఊపిన వెనుక మందగించినా ఆ భావజాల ప్రభావాలు కొంత ఇంకా మిగిలి ఉన్నా యి. బీసీ, దళిత, మహిళా చైతన్యాలు కొత్తగా ముందుకొచ్చాయి. రైతాంగం, యువకుల సమస్యలు తీవ్రమయ్యాయి. తెలంగాణ రాష్ట్ర కోరిక గతం కన్న ఇంకా మారుమూలలకు, కొత్త వర్గాలలోకి వ్యాపించి బలపడింది. ఈ మార్పులన్నింటిని పరిగణనలోకి తీసుకుంటూ భావజాలాన్ని రూపొందించటం, దానిని ప్రజలలో వ్యాపింపజేయటం. ప్రత్యర్థుల భావజాలాన్ని, ప్రచారాలను ఎదుర్కొనటం. కొత్త కొత్త వర్గాలను తమ భావజాల పరిధిలోకి తేవటం. తెలంగాణ రాదేమోనన్న నిరాశలను పోగొట్టడం.

5. పార్టీ నిర్మాణం, నిర్మించటంలో భాగంగా వీలైనంత మందికి అవకాశాలు కల్పించటం, పార్టీని మారుమూలలకు తీసుకువెళ్లటం, కార్యకర్తలు, స్థానిక నాయకుల తయారీ.

6. ప్రజలను కదిలించటం వేర్వేరు పద్ధతులలో జరుగుతుంది. రాజకీయ ప్రసంగాలు, ఇతరత్రా ప్రచారాలు, కళారూపాలు, వేర్వేరు తరగతుల వారి సమస్యలను అజెండాపైకి తేవటం, వారిని ఉద్యమంలో భాగస్వాములను చేయటం వంటి మార్గాలలో. ఒకసారి కదిలిన ప్రజలు ఇతరులను కదిలించటం కూడా ఇందులో భాగమే. వారికి అటువంటి ప్రేరణ నాయకత్వం కలిగిస్తుంది. ప్రజలను కదిలించటం ఉద్యమాలలో నిరంతర ప్రక్రియ.

7. ప్రజలను కదిలించటం వేరు, కదిలిన వారిని సంఘటితపరచటం వేరు. అట్లా సంఘటితం కూడా ఐనప్పుడు వారు ప్రేక్షక, వీక్షక పాత్ర నుంచి కార్యాచరణ వైపుకు కదలుతారు. ఉద్యమంతో వారి బంధం స్థిరపడుతుంది. ఆసక్తికరం ఏమంటే, అటువంటి బంధం ఏర్పడినప్పుడు ఒక వేళ ఉద్యమం ఎప్పుడైనా దారి తప్పినట్లు తమ దృష్టికి తోస్తే వత్తిడి చేసి దారిన పెట్టజూశారు. సంఘటితత్వం ప్రభావాలు పలు విధాలుగా ఉంటాయి.

8. ఉద్యమ నిర్వహణ. ఇందులో ఉద్యమ లక్ష్యం చేరుకునేవరకు వ్యూహం, ఎత్తుగడలు, రాజీ పడకపోవటాలు, ఉద్యమం పట్లా, లక్ష్యం చేరుకోగలమనే నినాదం పట్లా ప్రజలకు నమ్మకం నిలిచి ఉండేట్లు చేసుకోవటం, ఎదురు దెబ్బలు తగిలినా పట్టు విడవక సాగటం, తెలంగాణ వ్యతిరేకులలో ఆందోళనలను పుట్టించి పెంచటం, వారి రకరకాల ఎత్తుగడలను చిత్తు చేయటం, వారెన్ని ప్రలోభాలు పెట్టినా లొంగకపోవటం, ప్రజలు ఎప్పుడైనా నిరుత్సాహ పడితే తిరిగి ఉత్సాహ పరచటం, ఎప్పటికప్పుడు ముందుకు నడిపిస్తూ వారి పట్టుదలను పెంచటం వంటి అనేకానేకం ఉద్యమ నిర్వహణలో భాగమవుతాయి. ఎప్పుడైనా అనుకోని పరిస్థితులు ఎదురైతే వాటినీ చాకచక్యంగా ఎదుర్కోవాలి.

9. ఉద్యమ విజయం. పైన పేర్కొన్నవన్నిటి విషయంలో నాయకత్వం సమర్థవంతంగా చేయటంపైన ఉద్యమ విజయం ఆధారపడి ఉంటుంది. అన్నీ చేసినా ఒక్కోసారి విజయం సమకూరకపోవచ్చు. పరిస్థితుల బట్టి. కాని విజయం కోసం మాత్రం ఈ మార్గాన్ని అనుసరించవలసి ఉంటుంది.

10. పరిపాలన. ఉద్యమ లక్ష్యాలకు అనుగుణంగా పాలన సాగించిన నాయకత్వమే, రాష్ట్రా న్ని అవి నెరవేరి రూపుతీసుకునే విధంగా అభివృద్ధి సంక్షేమాల మార్గంలో తీసుకువెళ్లగలదు. ఆ పని జరిగినట్లు లెక్కలేనన్ని రికార్డులు చెప్తూ, ప్రజలు మాట్లాడుకుంటుండగా ఇప్పుడు 'గ్రోక్' కూడా అదే అభిప్రాయాన్ని ప్రతిధ్వనిస్తున్నది.

11. పార్టీకి ఇప్పుడొక ఎదురుదెబ్బ తగిలింది. నాయకత్వానికి ఒక పరీక్ష ఎదురవుతున్నది. దానిని ఎదుర్కొనేందుకు తనలో, పార్టీలో స్పష్టంగా కనిపిస్తున్న ఆత్మవిశ్వాసంతో, ప్రజల నుంచి లభిస్తున్న ఆదరణతో, నేర్చుకున్న పాఠాలతో నాయకత్వం సమాయత్తమవుతున్నది. ఒకసారి అది జరిగితే, పార్టీ ఆరంభం నుంచి ఇప్పుడు పునరుజ్జీవన దశ వరకు ఒక వలయం పూర్తయినట్లు. విజయవంతంగా పూర్తయినట్లు. అటువంటి విజయం యావత్తుగా కేసీఆర్ నాయకత్వానిది అవుతుంది.

12.కొత్తతరం నాయకత్వం. ఆ తయారీ భవిష్యత్తుకు సంబంధించినది. ఆ పని ఏ విధంగా జరుగుతున్నదో కనిపిస్తున్నదే. అనేక విషయాలు, సమస్యలు, లక్ష్యాలు, ఉద్యమాలు, నాయకత్వాలు, విజయాల గురిం చి మనం విన్నాము. కాని, మొదటినుంచి చివరివరకు పైన పేర్కొన్న మొత్తం 12 అంశాలనూ కలగలుపుతూ సాగిన నాయకత్వం ఏదీ దృష్టికి రాదు. ప్రత్యేకంగా గుర్తించవలసింది ఏమంటే, కొన్ని సైద్ధాంతిక పార్టీలు, సమష్టి నాయకత్వాలు, లేదా భారత స్వాతంత్ర్యోద్యమంలో వలె దశాబ్దాల పాటు సాగిన యాగంలో ఒక తరం తర్వాత మరొకటిగా వచ్చిన సందర్భాలలో ఈ 12 అంశాలలో కొన్నో, అన్నో కనిపించవచ్చు. కాని కేసీఆర్ విషయంలో, నాయకత్వ స్థాయిలో, ఇది యావత్తూ ఒంటి చేతిపైన జరిగింది. జరుగుతున్నది. ఇదీ ఆయన నాయకత్వం విశ్లేషణ.

# కాలేయ సమస్యలు వేధిస్తున్నాయా..? ఈ ఐదు డ్రింక్స్ ఇవాళ్టి నుంచే తాగడండి..!



ప్రస్తుత కాలంలో ఆరోగ్య సమస్యలు పెరుగుతున్నాయి. కాలేయం సమస్యలకు కేవలం ఆల్కహాల్ మాత్రమే కాదు. అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్లతో పాటు పలు సమస్యలు సైతం కారణమే. కాలేయ సమస్యలతో బతకడం చాలాకష్టం. ఆరోగ్యంగా ఉండేందుకు ఎప్పటికప్పుడు దాన్ని సహజంగానే డీటాక్స్ చేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవడం కూడా ముఖ్యమే. అయితే, సాధారణంగా ఆల్కహాల్ మాత్రమే కాలేయం దెబ్బతినడానికి కారణంగా భావిస్తారు. కానీ, వాస్తవానికి బయట వేయించిన జంక్ ఫుడ్‌లను ఎక్కువగా తీసుకుంటే.. మీ కాలేయంలో వ్యర్థాలు సైతం పేరుకుపోతాయి. కాలేయం కొంతవరకు తనను తాను శుభ్రపరచుకునే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. చర్మం దురద, ముదురు మూత్రం, ఎప్పుడూ అలసిపోయినట్లుగా అనిపించడం, వికారం, వాంతులు, కడుపులో నొప్పి.. వాపు, చర్మం పసుపు రంగులోకి మారడం తదితర లక్షణాలు కనిపిస్తే మీరు కాలేయ సమస్యలతో బాధపడుతున్నారని అర్థం. వాటిని విస్మరించడం వల్ల మీరు ప్రాణాంతక వ్యాధుల బారినపడే ప్రమాదం ఉన్నది.

### పుదీనా టీ..

ప్రకారం.. పుదీనా టీ కాలేయానికి ప్రయోజనకరంగా ఉంటుంది. పుదీనా ఆకుల్లో మెంథాల్, మెంథోన్ వంటి ముఖ్యమైన నూనెలు పుష్కలంగా ఉంటాయి. జీర్ణక్రియకు కూడా సహాయపడతాయి. పుదీనా టీ తయారు చేయడానికి.. ఒక గిన్నెలో నీటిని మరిగించి, కొన్ని పుదీనా ఆకులు కలిపి కలపాలి. దాన్ని కొంతసేపు అలాగే ఉంచి.. రాత్రి పడుకునే అరగంట ముందు తాగాలి.

### పసుపు టీ

పసుపు అనేది ఆయుర్వేదంలో శతాబ్దాలుగా ఉపయోగించే శక్తివంతమైన మసాలా. అలాంటి పరిస్థితిలో ప్రతిరోజూ పసుపు టీ తీసుకోవడంతో శరీరం, కాలేయాన్ని శుభ్రం చేసేందుకు చాలా సహాయపడుతుంది. దీన్ని తయారు చేయడానికి.. ఒక గ్లాసు వేడినీటిలో చిటికెడు పసుపు వేసి తేనె కలిపి తీసుకోవాలి.

### అల్లం నిమ్మకాయ టీ

అల్లం, నిమ్మకాయ మిశ్రమం శక్తివంతమైన యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు ఉంటాయి. శరీరాన్ని డీటాక్సిక్ చేయడంతో పాటు బరువు తగ్గించే ప్రక్రియను వేగవంతం చేస్తుంది. ఈ మిశ్రమం వాపు నుంచి ఉపశమనం కలిగించడానికి.. జీవక్రియను పెంచడానికి, వ్యాధిని నివారించడానికి సహాయపడుతుంది. దాంతో తయారు చేయడానికి.. ఒక గ్లాస్ వేడినీటిలో సగం నిమ్మకాయ రసం, అల్లం ముక్కను జోడించి కలపాలి. అలాగే, 15 నిమిషాల్లో అలాగే ఉంచి.. వడగట్టి తాగాలి.

### మెంతి నీరు

మెంతి నీటిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల బరువు తగ్గడానికి సహాయపడుతుంది. జీర్ణవ్యవస్థను బలపరుస్తుంది. ఇది ఫైబర్, యాంటీఆక్సిడెంట్లతో సమృద్ధిగా ఉంటుంది. ఈ సులభంగా తయారు చేయగల డీటాక్స్ పానీయాన్ని తయారు చేయడానికి, ఒక గ్లాసు వేడినీటిలో ఒక టీస్పూన్ మెంతి పొడిని కలపాలి. దాన్ని 15 నిమిషాలు అలాగే ఉంచాలి. నీటిని ఒక కప్పులో వడకట్టి రోజుకు మూడుసార్లు తాగాలి.

### చమోమిలే టీ

చమోమిలే టీ ఒక శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్. ఒత్తిడిని తగ్గించడానికి, నిద్రను మెరుగుపరచడానికి సహాయపడే లక్షణాలు ఉంటాయి. ఇది నాడీ వ్యవస్థను నియంత్రించడంలో కూడా సహాయపడుతుంది. ఇది వాపు కణజాలాలను శాంతపరుస్తుంది. ఈ టీని తయారు చేసుకునేందుకు ఒక గ్లాసు వేడినీటిలో ఒక టేబుల్ స్పూన్ చమోమిలే పువ్వులను కలపాలి. ఒక 10 నిమిషాలు మూతపెట్టి, ఆపై తాగాలి.

Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (Dt) APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sai Nagar. Anantapur. ANANTAPUR (Dt).(A.P) Editior Neeruganti Shashikala Cell: 6303427710